ఆంధ్రజ్యోతి
16
www.andhrajyothy.com
నిజామాబాద్
ANDHRAJYOTHY
సోమవారం 21 ఆగస్టు 2017





● కందకుర్తి వద్ద ఉధృతంగా ప్రవహిస్తున్న గోదావరి

ముంచెత్తిన వర్షం

- ఉభయ జిల్లాల్లో భారీ వర్షం
- ఎస్సారెస్పీకి పెరిగిన వరద ఉధృతి
- మహారాష్ట్రలోని అందూర, బాలేగాం ప్రాజెక్టుల నుంచి నీటి విడుదల
- ప్రాజెక్టులో పెరగనున్న నీటి నిల్వ
- కందకుర్తి వద్ద పోటెత్తిన గోదావరి
- నీట మునిగిన పాత శివాలయం
- మంజీరాకు కొనసాగుతున్న వరద
- వర్షాలతో స్తంభించిన జనజీవనం
- పలుచోట్ల నీట మునిగిన పంటలు, కూలిన ఇళ్లు .....వివరాలు 9లో



SRSP





బోధన్ మండలం సాలూర వద్ద మంజీర నదికి భారీ ఎత్తున వస్తున్న వరద నీరు ▲

◄ కందకుర్తి వద్ద గోదావరిలో నీట మునిగిన శివాలయం



రెంజల్ శివారులో తాత్కాలికంగా ఏర్పాటు చేసిన మొండివాగు రోడ్డు తెగిపోయి ప్రవహిస్తున్న వర్షం నీరు ►

నిజామాబాద్, కామారెడ్డి జిల్లాలను వర్షం ముంచెత్తింది. ఉభయ జిల్లాల్లో శని, ఆదివారాల్లో కురిసిన భారీ వర్షానికి చిన్ననీటి ప్రాజెక్టులు, వాగులు, వంకలు పొంగి పొర్లుతున్నాయి. ఎస్సారెస్పీకి ఇన్‌ఫ్లో పెరిగింది. కందకుర్తి వద్ద గోదావరికి వరద పెరిగింది. వరద నీటిలో శివాలయం మునిగిపోయింది. మంజీరాకూ వరద పోటెత్తుతోంది. పోచారం ప్రాజెక్టు, కౌలాస్ నాలాకు వరద ఉధృతి పెరిగింది. కళ్యాణి ప్రాజెక్టు 3గేట్లను ఎత్తివేశారు. సింగీతం నుంచి వెయ్యి కూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేశారు. గడిచిన రెండు రోజుల్లో కురిసిన వర్షాల వల్ల జిల్లాలోని రైతులు ఊరట చెందారు. ఎండిపోయే దశకు చేరుకున్న వరి, సోయా, మొక్కజొన్న పంటలకు ఈ వర్షం జీవం పోసినట్టయిందని వారు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఇదిలా ఉండగా.. భారీ వర్షాల కారణంగా లోతట్టు ప్రాంతాలు జలమయమై ప్రజలు ఇబ్బందులు పడ్డారు. కొన్నిచోట్ల పంటలు సైతం నీటమునిగాయి.

మైనారిటీ గురుకులాలకు గులాబీ రంగు

- రాజకీయాలకు కేంద్రబిందువుగా మైనారిటీ గురుకులాలు
- ఒత్తిళ్లు భరించలేక ప్రిన్సిపాళ్ల రాజీనామాలు
- కోటగిరి రెసిడెన్షియల్‌లో నెలరోజుల్లో ఇద్దరు ఔట్



జిల్లాలో కొత్తగా ఏర్పాటు చేసిన మైనారిటీ రెసిడెన్షియళ్లు రాజకీయాలకు కేంద్రబిందువుగా మారుతున్నాయి. ఈ విద్యాలయాలు అధికార పార్టీ నేతల కనుసన్నల్లో నడవాల్సిన దుస్థితి ఏర్పడింది. అటెండర్‌లు మొదలుకుని టీచింగ్, నాన్‌టీచింగ్ స్టాఫ్ వరకు అందరినీ తమ వారినే నియమించాలని, అన్నింటిలో తమకు వాటాలు ఇవ్వాలని ప్రిన్సిపాళ్లపై ఆంక్షలు విధిస్తున్నారు. దీంతో నేతల ఒత్తిళ్లు భరించలేక ప్రిన్సిపాళ్లు తమ ఉద్యోగాలకు రాజీనామాలు చేస్తున్నారు. 2

నేడు పొలాల అమావాస్య

16



- కాడెద్దుల ముస్తాబుకు ఏర్పాట్లు
- గోవు ప్రతిమలకు ప్రత్యేక పూజలు
- పల్లెల్లో నెలకొన్న పండుగ వాతావరణం
- అన్నదాతకు, కాడెడ్లకు విడదీయని బంధం

తల్లి మరణాన్ని తట్టుకోలేక.. ఆగిన కూతురి గుండె

● చావులోనూ వీడని తల్లీకూతుళ్ల ప్రేమానుబంధం ● కామారెడ్డి జిల్లాలో విషాదం -6లో

జిల్లా నుంచి చాలా నేర్చుకున్నా..

● సమష్టి కృషితోనే విజయాలు సాధించాం

● ఆత్మీయ వీడ్కోలు కార్యక్రమంలో హైదరాబాద్ కలెక్టర్ యోగితారాణా

● హాజరైన ఇన్‌చార్జి కలెక్టర్, సీపీ, ఇతర ఉద్యోగులు



యోగితా రాణాను భారీ గజమాలతో సత్కరిస్తున్న జిల్లా ఉద్యోగులు

నిజామాబాద్ అర్బన్: జిల్లా నుంచి చాలా విషయాలు నేర్చుకున్నానని, అధికారుల అందరి సహకారంతో విజయాలు సాధించానని బదిలీ అయిన కలెక్టర్ యోగితారాణా అన్నారు. జిల్లా కేంద్రంలోని శ్రీరామగార్డెన్‌లో జిల్లా ఉద్యోగుల జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం ఆత్మీయ వీడ్కోలు కార్యక్రమాన్ని ఏర్పాటుచేశారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఇన్‌చార్జి కలెక్టర్ రవీందర్‌రెడ్డి దంపతులు, సీపీ కార్తికేయ, బోధన్ సబ్ కలెక్టర్ సిక్తా పట్నాయక్, ఇతర అధికారులు హాజరై యోగితారాణాకు ఘనంగా వీడ్కోలు పలికారు. ఈ జిల్లా కలెక్టర్‌గా తనను నియమించిన సీఎం కేసీఆర్‌కు యోగితారాణా ధన్యవాదాలు తెలిపారు. ఆయనకు రుణపడి ఉంటానని, సీఎం చొరవ, ఉద్యోగుల సహకారంతో జిల్లాను ముందంజలో ఉంచానన్నారు. ఉద్యోగులు మంచి పనులు చేస్తూ ప్రజాదరణ పొందినప్పుడే ఆ ఉద్యోగికి సార్థకత వస్తుందన్నారు. జిల్లాలోని అధికారులు, ప్రజాప్రతినిధుల సహకారంతోనే జిల్లాను ఢిల్లీ స్థాయిలో నిలబెట్టగలిగానన్నారు. జిల్లా ప్రజలు, అధికారులకు ఆమె ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. అధికారులు, ఉద్యోగులు ఎప్పుడూ ప్రజలకు జవాబుదారీ అని, వారు చెల్లించిన ట్యాక్స్‌లతోనే ప్రభుత్వ ఉద్యోగులకు జీతాలు వస్తున్నాయన్నారు. ఎంత సంపాదించామనేకంటే ఎంతమందికి సహాయం చేశామన్నదే ముఖ్యమన్నారు. 58 ఏళ్ల సర్వీసులో అవినీతికి ఆస్కారం లేకుండా పనిచేయాలని సూచించారు. ఈ సందర్భంగా కలెక్టర్ చెప్పిన మరణం కథ అందరిలో ఎంతో ఆసక్తిని కలిగించింది. జిల్లాలో పనిచేసిన కాలంలో ఎంతో నేర్చుకున్నానని, ఇక్కడి అధికారులు, ఉద్యోగుల సహకారం ఎప్పటికీ మరువలేనన్నారు. జిల్లా ఇన్‌చార్జి కలెక్టర్ రవీందర్‌రెడ్డి మాట్లాడుతూ, మేడమ్‌ను ఆదర్శంగా తీసుకుని అన్ని శాఖలు సమన్వయంతో ముందుకువెళ్లాయన్నారు. అధికారులు నీతి, నిజాయితీ, నిబద్ధతతో పని చేస్తే మంచి ఫలితాలు వస్తాయన్నారు. జిల్లాలో కొనసాగుతున్న అభివృద్ధి పనులను ఇకపై సైతం కొనసాగిస్తామన్నారు. పోలీస్ కమిషనర్ కార్తికేయ మాట్లాడుతూ, మంచి పరిపాలనా నైపుణ్యం మేడమ్ యోగితారాణా వద్ద నేర్చుకున్నానన్నారు. పోలీసుశాఖకు పూర్తి సహకారం అందించి, అన్ని విధాలా సహకరించారన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఉద్యోగులు యోగితారాణాను భారీ గజమాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బోధన్ సబ్ కలెక్టర్ సిక్తాపట్నాయక్, డిచ్‌పల్లి బెటాలియన్ కమాండెంట్ సాంబయ్య, డీఎఫ్‌వో ప్రసాద్, ఆర్డీవో వినోద్‌కుమార్, డీఈవో నాంపల్లి రాజేష్, డీఎంహెచ్‌వో వెంకట్, ఉద్యోగ సంఘాల నాయకులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

మైనారిటీ గురుకులాల్లో 'రాజకీయం'

● అధికార పార్టీ నేతల ఒత్తిళ్లు భరించలేక ప్రిన్సిపాళ్ల రాజీనామా ● కోటగిరి రెసిడెన్షియల్‌లో నెల రోజుల్లో ఇద్దరు ఔట్



వర్నిలో కొనసాగుతున్న కోటగిరి మైనారిటీ రెసిడెన్షియల్

బోధన్: తెలంగాణ ప్రభుత్వం ప్రతి పేద విద్యార్థికీ మెరుగైన విద్యనందించేందుకు కులాలవారీ రెసిడెన్షియళ్లను ఏర్పాటుచేయగా, ఈ రెసిడెన్షియళ్ల రాజకీయాలకు కేంద్రబిందువుగా మారుతున్నాయి. జిల్లాలోని మైనారిటీ రెసిడెన్షియళ్ల రాజకీయరంగును పులుముకుని అధికార పార్టీ నేతల కనుసన్నల్లో నడవాల్సిన దుస్థితి ఏర్పడింది. విద్యాలయాలకు సైతం గులాబీరంగును అంటేలా చేస్తున్నారు. మైనారిటీ రెసిడెన్షియళ్లలో అధికార పార్టీ నేతల ఒత్తిళ్లు భరించలేక ప్రిన్సిపాళ్లు తమ ఉద్యోగాలకు రాజీనామా చేస్తున్నారు. అధికార పార్టీ చోటా, మోటా నేతలు వాటాల కోసం ప్రిన్సిపాళ్లపై ఒత్తిడి పెంచుతున్నారు. అటెండర్ నుంచి టీచింగ్, నాన్‌టీచింగ్ స్టాఫ్ వరకు అందరినీ తమవారిని నియమించాలని, అన్నింటిలో తమకు వాటాలు ఇవ్వాలని ఆంక్షలు విధిస్తున్నారు. ఒత్తిళ్లు తట్టుకోలేక అధికార పార్టీ నేతల కబంధహస్తాల నుంచి బయట పడలేక ఏకంగా తమ ఉద్యోగాలను వదిలి బయటకు వచ్చేస్తున్నారు. మైనారిటీ గురుకులాలు రాజకీయ కేంద్రబిందువులుగా మారాయి. పిల్లలకు విద్యాబుద్ధులు నేర్పాల్సిన చోట రాజకీయాలు చేస్తూ అన్నింటిలో నేతలు తలదూరుస్తున్నారు. మెస్, క్యాటరింగ్, దోబీ, మంగళి, కీపర్, శానిటేషన్, ఇలా ఒక్కటేమిటి.. అన్నింటిలో అధికార పార్టీ నేతల హవా కొనసాగుతుంది. ఉన్నది లేన్నట్టు.. లేనిది ఉన్నట్టు కనికట్టు చేస్తూ ప్రిన్సిపాళ్లపై తీవ్ర ఒత్తిడి పెంచేస్తున్నారు. ఈ వ్యవహారంలో అధికార పార్టీకి సంబంధించిన కీలకమైన హోదాలో ఉన్న వ్యక్తుల ప్రభావం అధికంగా ఉండటంతోనే చోటా, మోటా నేతలు మైనారిటీ గురుకులాల్లోకి నేరుగా వెళ్లి ప్రిన్సిపాల్, సిబ్బందిపై ఒత్తిడి పెంచే పరిస్థితులు ఏర్పరుస్తున్నారు. మైనారిటీ రెసిడెన్షియళ్ల ప్రారంభమైనప్పటినుంచి ఇప్పటివరకు ఏ ఒక్క రెసిడెన్షియల్‌లోనూ ప్రిన్సిపాళ్లు పూర్తిస్థాయిలో విధులు నిర్వర్తించలేదు. రెండు, మూడు నెలలు పనిచేశారంటే ఈ ఉద్యోగం మాకొద్దు మహాప్రభో అంటూ దండం పెట్టి మరీ బయటకు వస్తున్నారు. ఇందుకు నిదర్శనం ఇటీవల కోటగిరి నుంచి వర్నికి మార్చిన మైనారిటీ రెసిడెన్షియల్ అనే చెప్పుకోవచ్చు. విద్యాసంవత్సరం ప్రారంభమై రెండు నెలలైనా గడవకముందే ఇద్దరు ప్రిన్సిపాళ్లు మారారు. గతంలో మైనారిటీ రెసిడెన్షియల్ ప్రిన్సిపాల్‌గా పనిచేసిన ఇమానియేల్ వివిధ కారణాలతో బాధ్యతల నుంచి తప్పుకున్నారు. ప్రిన్సిపాల్ బాధ్యతల నుంచి తప్పుకున్నానని ఆయన చెబుతుండగా, అవినీతి ఆరోపణల కారణంగా ఆయనను విధుల నుంచి తప్పించారన్న ప్రచారం మరోవైపు సాగుతోంది. అధికార పార్టీ నేతల ఒత్తిళ్లు, అవినీతికి సహకరించలేదన్న అక్కసుతోనే ఆయనను బాధ్యతల నుంచి తప్పించారని మరికొందరి వాదన. ఇమానియేలు ప్రిన్సిపాల్ బాధ్యతల నుంచి తప్పుకోగానే కోటగిరి మండల కేంద్రానికి చెందిన ప్రభాకర్‌రావు అనే రిటైర్డ్ ప్రధానోపాధ్యాయుడిని మైనారిటీ రెసిడెన్షియల్ ప్రిన్సిపాల్‌గా నియమించారు. ఆయన పట్టుమని పదిరోజులైనా పనిచేయలేదు. అక్కడున్న రాజకీయ పరిస్థితులు, ఒత్తిళ్లు ఆయనను విధుల నుంచి తప్పుకునేలా చేశాయి. పేరుకు గురుకుల పాఠశాల అయినా అక్కడ కిందినుంచి పైవరకు రాజకీయ గురుకులంగానే మారింది. అటెండర్‌ను నియమించాలన్నా, స్కావెంజర్, వంటమనిషి, చివరకు మంగళిని పనిలో పెట్టుకోవాలన్నా అధికార పార్టీ నేతల ప్రసన్నం కావాల్సిందే. ఇన్ని ఒత్తిళ్ల మధ్య అక్కడ విధులు నిర్వహించలేక ప్రిన్సిపాళ్లు తమకెందుకు ఈ ఒత్తిళ్లు అంటూ విధుల నుంచి తప్పుకుంటున్నారు. దాదాపు జిల్లాలోని అన్ని మైనారిటీ రెసిడెన్షియళ్లకు రిటైర్డ్ ఎంఈవోలు, రిటైర్డ్ పీజీ హెచ్‌ఎంలు ప్రిన్సిపాళ్లుగా పనిచేస్తున్నారు. దాదాపు అన్నిచోట్లా అందరిదీ ఇదే పరిస్థితి. బోధన్‌కు సంబంధించిన మైనారిటీ రెసిడెన్షియల్‌లో కూడా ఇలాంటి ఒత్తిళ్లు ఉన్నట్లు తెలుస్తుంది. ఇక్కడ పనిచేస్తున్న ప్రిన్సిపాల్ సైతం ఒత్తిళ్ల మధ్య విధులు నిర్వహిస్తున్నట్లు సమాచారం. గురుకులాల్లో ఇదెక్కడి రాజకీయాలని ముక్కున వేలేసుకునే పరిస్థితి వచ్చింది. ఇన్ని రాజకీయాల మధ్య విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పుతారా? రాజకీయ రంగులు నేర్పుతారా? అన్న సందేహం వ్యక్తమవుతోంది. రోజుకో ప్రిన్సిపాల్ మారుతుంటే రెడెన్షియళ్ల నిర్వహణ ఎలా ఉంటుందో చెప్పనక్కర్లేదు. మైనారిటీ రెసిడెన్షియళ్లలో ఇంత ఘోరం, దారుణమైన పరిస్థితులు నెలకొనేందుకు పార్టీ నాయకులు ఒక కారణమైతే, జిల్లాస్థాయి అధికారులు ఈ వ్యవహారాల పట్ల చూసీచూడనట్లుగా వ్యవహరించడం, రాజకీయాల్లో తామెందుకు తలదూర్చాలన్న బావనలో ఉండటంతో ఈ విషయం ముదిరి పాకన పడేలా చేస్తుంది. జిల్లాలోని అన్ని మైనారిటీ రెసిడెన్షియళ్లలోనూ ఇలాంటి పరిస్థితులే నెలకొన్నా జిల్లా ఉన్నతాధికారులు ఎందుకు చొరవ చూపలేకపోతున్నారన్న సందేహాలు వ్యక్తమవుతున్నాయి. ఇవే పరిస్థితులు ముమ్మందు కొనసాగితే మైనారిటీ రెసిడెన్షియళ్ల అటకెక్కే ప్రమాదముంది. ఏడాదికాలంపాటు అరకొర వసతుల మధ్య కోటగిరిలో కొనసాగిన మైనారిటీ రెసిడెన్షియల్ తీవ్ర విమర్శలు, రాజకీయ ఒత్తిళ్లతో రచ్చకెక్కడంతో వర్నికి మకాం మార్చారు. ప్లేసు మారినా రాజకీయాలు మాత్రం తగ్గలేదు. కోటగిరి నుంచి వెళ్లి మరీ అధికార పార్టీ చోటా, మోటా నేతలు మైనారిటీ రెసిడెన్షియళ్లలో పెత్తనం చెలాయిస్తున్నారు. ఇలాంటి పరిస్థితి అన్ని చోట్లా మైనారిటీ రెసిడెన్షియళ్లలో నెలకొన్నట్లు అక్కడ పనిచేస్తున్న సిబ్బందే పేర్కొంటున్నారు. మైనారిటీ రెసిడెన్షియళ్ల రాజకీయాలకు కేంద్రబిందువులైతే ఎలాగన్న ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. ఇలా అయితే ప్రభుత్వ లక్ష్యం పక్కదారి పట్టే ప్రమాదముంది. మైనారిటీ రెసిడెన్షియళ్లలో నెలకొన్న రాజకీయ ఒత్తిళ్లు, అవినీతి బాగోతాలపై విజిలెన్స్ కమిటీలు, జిల్లా అధికార యంత్రాంగానికి తెలిసినా అధికార పార్టీ నేతల అండదండలుండటంతో ప్రశ్నించే సాహసం ఎవరూ చేయడం లేదు.

వ్యవసాయ రంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చిన సీఎం

● కేసీఆర్ చిత్ర పటానికి క్షీరాభిషేకం



కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న టీఆర్ఎస్ నాయకులు

ఇందూరు: వ్యవసాయ రంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చి, రైతాంగాన్ని ఆభివృద్ధి పథంలో నడిపిస్తున్న సీఎం కేసీఆర్‌కు అవార్డు దక్కడం పట్ల టీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు ఈగ గంగారెడ్డి హర్షం వ్యక్తం చేశారు. టీఆర్ఎస్ జిల్లా కార్యాలయంలో అదివారం సీఎం కేసీఆర్ చిత్రపటానికి టీఆర్ఎస్ నాయకులు క్షీరాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ, రైతాంగాన్ని ఆదుకునేందుకు నిరంతర విద్యుత్, సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణానికి సీఎం చిత్తశుద్ధితో కృషి చేస్తుండడంతో కేంద్ర ప్రభుత్వం అగ్రికల్చరల్ పాలసీ లీడర్‌షిప్ అవార్డు ప్రకటించిందన్నారు. సీఎం కేసీఆర్ మూడేళ్ల పాలనలో వ్యవసాయ రంగంలో రైతుల అభ్యున్నతికి నిర్విరామ కార్యక్రమాలు చేపడుతున్నారన్నారు. లక్షలాది మంది జీవితాల్లో వెలుగులు నింపిన ఘనత సీఎంకు దక్కుతుందన్నారు. సమైక్య పాలనలో విద్యుత్ కోసం రైతులు ఎన్నో కష్టాలు పడ్డారన్నారు. సీఎంగా కేసీఆర్ పదవీ బాధ్యతలు చేపట్టిన తరువాత సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణం, రెండు పంటలకు ఎకరాకు ఎనిమిది వేలు ఉచితంగా అందజేయడం, గోదాంల నిర్మాణం, మధ్యాహ్నం పూట తొమ్మిది గంటల విద్యుత్ సరఫరా, కల్తీపై కఠిన చర్యలు తీసుకునేందుకు పీడీ యాక్ట్, కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా రెండుపంటలకు నీరందించడం వంటి పలు కార్యక్రమాలు చేపడుతున్నారన్నారు. రైతులు ఆర్థికాభివృద్ధి సాధించాలనే లక్ష్యంగా సీఎం అనేక సంస్కరణలు చేపడుతున్న విషయాన్ని గుర్తించి కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మక అవార్డును ప్రకటించడం పట్ల తెలంగాణ రైతులు హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తున్నారన్నారు. ముందుగా సీఎం చిత్రపటానికి టీఆర్ఎస్ నాయకులు క్షీరాభిషేకం నిర్వహించారు. కార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ పట్వారి గంగాధర్‌రావ్, న్యాయవాది సుదర్శన్‌రావ్, సుక్క గంగాధర్, రవీందర్‌రెడ్డి, డీసీఐసీ చైర్మన్ మాయావార్ రాజేశ్వర్, ముప్ప శ్రీనివాస్, రేసు హన్మాండ్లు తదితరులు పాల్గొన్నారు.

నేడు శ్రావణ మాస అమావాస్య



మట్టి ఎద్దులను కొనుగోలు చేస్తున్న దృశ్యం

నిజామాబాద్ కల్చరల్: జిల్లావ్యాప్తంగా సోమవారం శ్రావణ అమావాస్యను జరుపుకోనున్నారు. సంవత్సరం పొడవునా వచ్చే అమావాస్యల్లో ఇది ఎంతో విశిష్టమైనది. ఈ రోజున ప్రత్యేకంగా పితృదేవతలకు పూజలు నిర్వహిస్తారు. శని, దుర్గాదేవి, గణపతి, నవగ్రహ, నల్లహనుమాన్ దేవాలయాల్లో ప్రత్యేక పూజలు, అభిషేకాలు జరుగనున్నాయి. నల్ల హనుమంతుడికి, గణపతి, అమ్మవారు, నవగ్రహాలకు ఈరోజు పూజలు నిర్వహించిన భక్తులకు గ్రహదోషాలు తొలగిపోతాయని శాస్త్రవచనం. ముఖ్యంగా ఏలినాటి శని, అష్టమ, అద్దాష్టమ శని దోషాలున్నవారు ఈ రోజున అమ్మవారిని పూజిస్తే దోషాలు తొలగిపోతాయని పండితులు పేర్కొంటున్నారు. శ్రావణ మాస చివరి సోమవారం కావడంతో శివాలయాల్లో ప్రత్యేక అభిషేకాలు, బిల్వార్చనలు నిర్వహించనున్నారు. ప్రసిద్ధ శైవక్షేత్రంగా విరాజిల్లుతున్న నీలకంఠేశ్వరాలయం, శంభులింగేశ్వరాలయం, నగరేశ్వరాలయం, ఉమామహేశ్వరాలయం, మనోకామేశ్వరాలయం, భీమారాయాలయం, ఓంకారేశ్వరాలయం, గాజుల్‌పేట్ నల్లహనుమాన్ ఆలయం, శ్రద్ధానంద్‌గంజ్ హనుమాన్ తదితర ఆలయాల్లో ప్రత్యేక పూజలు, అన్నపూజ, అన్నదానం కార్యక్రమాలు జరుగనున్నాయి. ఎడ్ల పొలాల అమావాస్య కావడంతో పూజా సామాగ్రి కొనుగోళ్లతో మార్కెట్ సందడిగా మారింది. మట్టితో తయారుచేసిన ఎడ్లను పూజించేందుకు కావల్సిన వస్తువులను కొనుగోలు చేశారు. ఉదయం నుంచి వర్షం ఉండడంతో వ్యాపారం మందకొడిగా సాగింది. సాయంత్రం వర్షం తగ్గుముఖం పట్టడంతో కొనుగోళ్లతో మార్కెట్ సందడిగా మారింది.

తల్వేద-నాళేశ్వర్ బ్రిడ్జికి పొంచి ఉన్న ముప్పు

● వాగులో పెరిగిన నీటి ఉధృతి ● కోతకు గురవుతున్న రోడ్డు ● ఆందోళనలో పరిసర గ్రామాల ప్రజలు

జర దేఖో!!



తల్వేద శివారులో కోతకు గురైన రోడ్డు.. వాగులో వరదనీటి ఉధృతి

నందిపేట: మండలంలోని తల్వేద-నవీపేట మండలంలోని నాళేశ్వర్ గ్రామాల మధ్య ఉన్న వాగుపై బ్రిడ్జికి ప్రమాదం పొంచి ఉంది. ఇటీవల కురుస్తున్న వర్షాలకు వాగులో నీటి ఉధృతి ఉరకలేస్తోంది. దీంతో బ్రిడ్జికి తల్వేద గ్రామం వైపు ఉన్న రోడ్డు పూర్తిస్థాయిలో కోతకు గురవుతోంది. నీటి ఉధృతికి మట్టికోతకు గురై బ్రిడ్జి ఫిల్లర్లు కనిపిస్తున్నాయి. నీటి ఉధృతి మరింత పెరిగితే వంతెనకు, రోడ్డుకు మధ్య అవాంతరం ఏర్పడనుంది. ఇలాగే జరిగితే నందిపేట-నవీపేట మండలాల్లోని పలు గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయే ప్రమాదం ఉంది. 2016సెప్టెంబర్ 23న కురిసిన భారీ వర్షాలకు బ్రిడ్జికి ఒకవైపు మట్టి కూరుకుపోయింది. దీంతో అక్కడ పెద్ద గుంత ఏర్పడింది. స్పందించిన అధికారులు మరమ్మతులు చేయడానికి హామీ ఇచ్చారు. కానీ సంవత్సరం గడుస్తున్న పనులు చేపట్టకపోవడంతో అదికాస్త పెద్దదిగా ఏర్పడింది. ఇటీవల కురుస్తున్న వర్షాలకు మరింత కోతకు గురవుతోంది. తల్వేద గ్రామానికి చెందిన రైతులకు నాళేశ్వర్ శివారులో పంట భూములు ఉన్నాయి. ప్రతీరోజు సదరు రైతులు బ్రిడ్జిపై నుంచే వెళ్తారు. ఒకవేళ బ్రిడ్జికి ఏదైనా జరిగితే వారి పంటల సంగతి అంతే. ఇకనైనా అధికారులు స్పందించి మరమ్మతులు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

దేశంలో టెక్నాలజీకి ఆద్యుడు రాజీవ్‌గాంధీ

● ఎమ్మెల్సీ ఆకుల లలిత, డీసీసీ అధ్యక్షుడు తాహెర్ ● ఘనంగా మాజీ ప్రధాని జయంతి



రాజీవ్ విగ్రహం వద్ద నివాళులు అర్పిస్తున్న నాయకులు.. విద్యార్థులకు దుప్పట్లు అందజేస్తున్న దృశ్యం

నిజామాబాద్ అర్బన్: దేశం సాంకేతిక రంగాల్లో ఈరోజు ముందంజలో ఉందంటే దానికి ఆద్యుడు రాజీవ్‌గాంధీ అని ఎమ్మెల్సీ ఆకుల లలిత, డీసీసీ అధ్యక్షుడు తాహెర్ అన్నారు. ఆదివారం జిల్లా పార్టీ కార్యాలయంలో రాజీవ్‌గాంధీ 73వ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నేతలు రాజీవ్‌గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. దేశంలో రాజీవ్‌గాంధీ అనేక సంస్కరణలు చేపట్టారన్నారు. 18ఏళ్ళకే ఓటు హక్కు కల్పించిన ఘనత రాజీవ్‌గాంధీకే దక్కుతుందన్నారు. మహిళలకు స్థానిక సంస్థల్లో ప్రాధాన్యత కల్పించారన్నారు. ఆనాడు రాజీవ్‌గాంధీ టెక్నాలజీ రంగాలను అభివృద్ధి చేయడంతో దేశం ఈనాడు అన్ని రంగాల్లో ముందంజలో ఉందన్నారు. దేశం కోసం ప్రాణత్యాగం చేసిన గొప్పనేత రాజీవ్‌గాంధీ అని ఆయన చేసిన అభివృద్ధివల్లే దేశం ఈ స్థితిలో ఉందన్నారు. నగరంలోని వినాయక్‌నగర్‌లో రాజీవ్‌గాంధీ విగ్రహానికి నేతలు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

బాలసదన్‌లో దుప్పట్ల పంపిణీ..

రాజీవ్‌గాంధీ జయంతిని పురస్కరించుకుని నిజామాబాద్ పార్లమెంట్ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు బంటు రాము ఆధ్వర్యంలో సుభాష్‌నగర్‌లోని బాలసదన్ విద్యార్థులకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి గడుగు గంగాధర్, నాయకులు అరుణతార, రత్నాకర్, ముప్ప గంగారెడ్డి, అంతిరెడ్డి రాజీరెడ్డి, జావిద్ అక్రం, నగేశ్‌రెడ్డి, శేఖర్‌గౌడ్, గన్‌రాజ్, మీసాల సుధాకర్‌రావ్, నాగరాజు, నరేంధర్‌గౌడ్, సృజన, సుభాష్‌జాదవ్, స్వర్ణలత, చంద్రకళ, ఉష, జిల్లాలోని ఆయా మండలలాల పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఎస్సారెస్పీలోకి భారీగా వరద నీరు

మెండోర: ఉత్తర తెలంగాణ జిల్లాల వరప్రదాయిని శ్రీరాంసాగర్ ప్రాజెక్టులోకి వరద నీరు వచ్చి చేరుతోంది. ఎగువ ప్రాంతాల్లో కురస్తున్న వర్షాలకు ప్రాజెక్టులోకి ఆదివారం పదివేల రెండువందల క్యూసెక్కుల వరద నీరు వస్తుందని ఏఈఈ మహేందర్ తెలిపారు. ప్రాజెక్టు నుంచి కాకతీయ కాలువకు 50క్యూసెక్కుల నీటి విడుదల చేశామని, జూన్ 1నుంచి ప్రాజెక్టులోకి నీరు 1.656 టీఎంసీల నీరు వచ్చిందని ఏఈఈ మహేందర్ తెలిపారు. మహారాష్ట్రలో కురుస్తున్న వర్షాలకు అముదురా బ్యారేజి నుంచి 30వేల క్యూసెక్కుల నీరు వదిలినట్లు సమాచారం. దీంతో ప్రాజెక్టులోకి సోమవారం ఉదయం వరద నీరు చేరుకునే అవకాశం ఉంది. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటి మట్టం 1091అడుగుల (90టీఎంసీలు) కాగా ఆదివారం సాయంత్రానికి 1055.50 అడుగుల (9.656టీఎంసీలు) నీటినిల్వ ఉందని తెలిపారు. గత సంవత్సరం ఇదే రోజున 1075.20 అడుగుల (40.203 టీఎంసీల) నీటి నిల్వ ఉందని ఏఈఈ తెలిపారు.

ఎన్ఐవోఎస్‌ను పరిశీలించిన జిల్లా పరిశీలకుడు



కేంద్రాన్ని పరిశీలిస్తున్న దృశ్యం

నందిపేట: మండలంలోని వివిధ గ్రామాల్లో ఆదివారం ఎన్ఐవోఎస్ అక్షరాస్యత పరీక్ష నిర్వహించారు. ఉదయం 10గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు జరిగిన పరీక్షల్లో 190 మంది అభ్యాసకులు పాల్గొన్నారు. అందులో 164మంది మహిళలు ఉండగా 26మంది పురుషులు ఉన్నారు. మండలంలోని అయిలాపూర్, ఆంధ్రనగర్, చౌడమ్మ కొండూర్, వన్నెల్(కె), తల్వేద, కంఠంలో పరీక్షా కేంద్రాలను జిల్లా పరిశీలకులు వీరేశం పరిశీలించారు. పరీక్షలు రాసే అభ్యర్థులకు సూచనలు ఇచ్చారు. ప్రతీ ఒక్కరు చదువుకొని అక్షర పరిజ్ఞానం పెంచుకోవాలని కోరారు. రానున్న రోజుల్లో సాక్షర భారత్ ఆధ్వర్యంలో వృత్తి శిక్షణ కేంద్రాలు ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఇట్టి పరీక్షల్లో ఫెయిల్ అవ్వడం అంటూ ఉండదని, పరీక్షల్లో వచ్చిన మార్కులను బట్టి ఏ, బీ, సీ గ్రేడులుగా విభజిస్తామని, పరీక్షల్లో పాల్గొన్న అభ్యాసకులకు సర్టిఫికేట్లు ఇస్తామని, అవి గుర్తింపు ఇస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో పరిశీలకులు ఆనంద్, మండల కోఆర్డినేటర్ చుక్క రాజేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.


అనుమానాస్పదస్థితిలో వృద్ధురాలి మృతి



మృతురాలు లక్ష్మీ

మాక్లూర్: మాక్లూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని అమ్రాద్ గ్రామానికి చెందిన సింగాలి లక్ష్మి(65) అనే వృద్ధురాలు అనుమానస్పదస్థితిలో మృతి చెందినట్లు ఎస్సై రాము నాయుడు తెలిపారు. మృతురాలు లక్ష్మి శనివారం ఉదయం నుంచి పంటచేల్లో వర్షంలో తడుస్తూ పనులు చేసింది. రాత్రి పంటచేల్లో శవమై కనిపించింది. పనులు చేస్తూ నీరసించి మృతిచెంది ఉంటుందని ఎస్సై అనుమానం వ్యక్తం చేశారు. మృతురాలికి భర్త రాజన్నతో పాటు ఇద్దరు కుమారులు, ముగ్గురు కుమార్తెలు ఉన్నారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదమేరకు ఆదివారం కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

●●● ప్రాజెక్టుల సమాచారం ●●●



	గరిష్ట మట్టం (అడుగుల్లో)	ప్రస్తుత మట్టం (అడుగుల్లో)	గరిష్ట నిల్వ (టీఎంసీల్లో)	ప్రస్తుత నిల్వ (టీఎంసీల్లో)	నీటి చేరిక (క్యూసెక్కుల్లో)	విడుదల (క్యూసెక్కుల్లో)
శ్రీరాంసాగర్	1,091.90	1,055.50	90.31	9.656	10200	50
నిజాంసాగర్	1,405.00	1,381.82	17.5	2.679	2947	0

నేడు సంపూర్ణ సూర్యగ్రహణం

నిజామాబాద్ కల్చరల్: అమావాస్య సందర్భంగా నేడు (సోమవారం) ఏర్పడే సంపూర్ణ సూర్యగ్రహణం భారతదేశంలో కనిపించదని వేద పండితులు పేర్కొంటున్నారు. భారతదేశంలో కనిపించని సూర్యగ్రహానికి ఎలాంటి నియమాలు పాటించాల్సిన అవసరం లేదని వారు తెలిపారు. శ్రావణమాసపు అమావాస్య రోజు జరుపుకొనే ఎడ్లపొలాల అమావాస్యను గౌరీపూజలను యధాప్రకారం జరుపుకోవచ్చని పండితులు ప్రజలకు సూచిస్తున్నారు. ఆలయాలు యథాప్రకారం తెరిచే ఉంటాయని వారు అన్నారు. గర్భిణులు సూర్యగ్రహణం నియమాన్ని పాటించాల్సిన అవసరంలేదని పండితులు పేర్కొంటున్నారు. భక్తుల్లో అపోహాలు లేకుండా ఎడ్లపొలాల అమావాస్యను యథావిధిగా జరుపుకోవచ్చన్నారు. ప్రజలు, ఎటువంటి భయాందోళనకు అపోహాలకు గురికావద్దని వారు పేర్కొన్నారు



బంగారం ధరలు

బిస్కెట్ బంగారం	10 గ్రాములకు	రూ. 30,300
ఆర్నమెంట్ బంగారం	10 గ్రాములకు	రూ. 29,900
వెండి	10 గ్రాములకు	రూ. 425

సినిమా గైడ్ నిజామాబాద్



లలితమహల్ : జయ జానకి నాయక 11.15, 2.15, 6.15, 9.15
అశోక్ : లై - 11.15, 2.15, 6.15, 9.15
నటరాజ్ : నేనే రాజు నేనే మంత్రి - 11.15, 2.15, 6.15, 9.15
విజయ్ : ఫిదా - 11.15, 2.15, 6.15, 9.15
శ్రీదేవి : ఆనందోబ్రహ్మ - 11.15, 2.15, 6.15, 9.15
దేవి : గౌతమ్‌నంద - 11.15, 2.15, 6.15, 9.15
తిరుమల : టాయిలెట్ (హిందీ) - 11.15, 2.15, 6.15, 9.15

ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్
స్క్రీన్ 1 - ఆనందో బ్రహ్మ- 11.00, 7.30.
జయ జానకీ నాయక - 4.30
నేనే రాజు నేనే మంత్రి -1.30, 10.15.
స్క్రీన్ 2 - జయ జానకీ నాయక - 10.40, 07.20
ఆనందో బ్రహ్మ - 01.25.
ఫిదా - 04.20.
టాయిలెట్ (హిందీ) - 10.20
స్క్రీన్ 3 - నేనే రాజు-నేనేమంత్రి -10.40, 7.15.
లై - 1.30, 10.10
పార్టిటెన్ 1947 (హిందీ)- 4.20

- నిజామాబాద్ అర్బన్

జాగృతి మండల యూత్ కన్వీనర్‌గా మహ్మద్ మోహిన్

నందిపేట: మండలంలోని ఐలాపూర్ గ్రామానికి చెందిన మహ్మద్ మోహిన్ తెలంగాణ జగృతి మండల యూత్ కన్వీనర్‌గా నియమితులైనారు. ఆదివారం నిజామాబాద్ ఎంపీ కల్వకుంట్ల కవిత ఆదేశాల మేరకు ఆర్మూర్ నియోజక వర్గం జాగృతి కన్వీనర్ నూకల విజయ్‌కుమార్ మోహిన్‌ను నియామక పత్రం అందజేశారు. గ్రామ గ్రామాన యువకులను తెలంగాణ జాగృతిలో చేర్పించాలని కోరారు. జాగృతి స్కిల్ సెంటర్లను ప్రతీ గ్రామంలో ఏర్పాటు చేసేవిధంగా చొర తీసుకోవాలని సూచించారు.

ఇంటర్వ్యూ

క్రమబద్ధీకరణ, ఇంటి పర్మిషన్‌లతో రూ.30 లక్షల ఆదాయం



దేవానంద్, టీపీవో

ఆంధ్రజ్యోతి: మున్సిపల్‌లో క్రమబద్ధీకరణ ఎల్ఆర్ఎస్ ఇంటి పర్మిషన్‌లకు మార్చి వరకు ఎంత ఆదాయం వచ్చింది. ?

టీపీవో: మున్సిపల్‌కు ఇంటి పర్మిషన్‌లతో పాటు ఎల్ఆర్ఎస్‌కు ఇంటి పర్మిషన్‌కు సుమారు రూ.30లక్షల ఆదాయం వచ్చింది.

ఆంధ్రజ్యోతి: ఎల్ఆర్ఎస్‌కు ఎన్ని దరఖాస్తులు వచ్చాయి ?

టీపీవో: గతంలో 33 ప్రభుత్వం గడువు పొడగింపుతో మరో 85 దరఖాస్తులు వచ్చాయి. మొత్తం 118 దరఖాస్తులు వచ్చాయి.

ఆంధ్రజ్యోతి: 118 ఎల్ఆర్ఎస్‌కు దరఖాస్తులలో ఎన్ని పరిష్కరించారు. ?

టీపీవో: ప్రస్తుతం 407 సర్వే నంబర్ లోని 40 దరఖాస్తులు కోర్టు వివాదంలో ఉండటంతో పక్కన పెట్టాం.

ఆంధ్రజ్యోతి: ఇంటి అనుమతి కోసం ఇప్పటి వరకు ఎన్ని దరఖాస్తులు వచ్చాయి. ?

టీపీవో: ఇంటి అనుమతి కోసం ఈ ఏడాది 30 వరకు దరఖాస్తులు వచ్చాయి.

ఆంధ్రజ్యోతి: ఇంటి అనుమతి కోసం దరఖాస్తు చేసుకున్న వారికి ఎన్ని రోజులలో అనుమతి ఇస్తున్నారు.?

టీపీవో: ఆన్‌లైన్ సిస్టం ద్వారా ఇంటి అనుమతికి దరఖాస్తు చేసుకోవాలి. దరఖాస్తు చేసుకున్న నెలలోపు అనుమతి ఇస్తున్నాం. -ఆర్మూర్ అర్బన్

లెన్స్ స్టోరీ

వాటర్‌ట్యాంక్‌ను వినియోగంలోకి తెచ్చేదెప్పుడో?



వృథాగా మారిన వాటర్ ట్యాంక్

పట్టణంలోని 20వవార్డులోని బాలాజి ఫంక్షన్ హాల్ ఎదురుగా ఉన్న వీధిలో వాటర్ ట్యాంక్ వృథాగా ఉంది. ట్యాంక్‌ను వినియోగంలోకి తీసుకు వస్తే కాలనీలో నీటి సమస్యకు ఇబ్బందులు ఉండవని కాలనీవాసులు కోరుతున్నారు.

-ఆర్మూర్ అర్బన్


సమస్యల వలయంలో రాజారాంనగర్ కాలనీ

జర దేఖో!!

- కనీస సౌకర్యాలు కరువు
- పడకేసిన పారిశుధ్యం
- రోగాల బారిన పడుతున్న ప్రజలు
- పట్టించుకోని అధికారులు



రోడ్డుపై పారుతున్న మురుగు నీరు ఇలా..



అస్తవ్యస్తంగా మారిన డ్రైనేజీలు

ఆర్మూర్ అర్బన్: ఆర్మూర్ పట్టణంలోని రాజారాంనగర్ కాలనీ సమస్యలకు నిలయంగా మారింది. రాజారాంనగర్ ప్రధాన రోడ్డుగుండా మామిడిపల్లి గ్రామానికి వెళ్లే రహదారులు, మురికి కాలువలు అస్తవ్యస్తంగా మారాయి. దీంతో కాలనీ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రధాన రోడ్డు కంకర తేలి గుంతలమయంగా మారడంతో వాహనాదారులు ఇబ్బందులు పడుతున్నారు. మురుగు కాలువలు సక్రమంగా లేకపోవడంతో మురుగు నీరు నిలిచి దుర్గంధం వెదజల్లుతోంది. నిలిచిన మురుగు నీటిలో దోమలు వ్యాప్తి చెంది అనారోగ్యానికి గురవుతున్నామని కాలనీవాసులు వాపోతున్నారు. గత 35ఏళ్ల క్రితం ఏర్పడిన రాజారాంనగర్ కాలనీలో మౌలిక వసతులు కల్పించకపోవడంతో ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి కాలనీలో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని కాలనీవాసులు కోరుతున్నారు.

మురుగు కాలువలు నిర్మించాలి..



రాజారాంనగర్ కాలనీలో మురికి కాలువలు నిర్మించకపోవడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నాం. మురికి నీరు నిలిచి దుర్గంధం వెదజల్లి రోగాల బారిన పడుతున్నాం. అధికారులు స్పందించి కొత్త మురుగు కాలువలు నిర్మించాలి.

-ఫాతిమా బేగం, కాలనీవాసి

కొత్త రోడ్లు నిర్మించాలి..



అస్తవ్యస్తంగా మారిన మురుగు కాలువలు, గుంతలమయమైన రోడ్లతో ఇబ్బందులకు గురవుతున్నాం. మురుగు కాలువలు నిర్మించక పోవడంతో మురుగు నీరు నిలిచి దోమలు వ్యాప్తి చెందుతున్నాయి. పాలకులు, అధికారులు వెంటనే స్పందించి మురుగు కాలువలు, రోడ్లు నిర్మించాలి.

- గంగాధర్, కాలనీవాసి

చంద్రమౌళేశ్వర ఆలయంలో రుద్రయాగం



ఆలయంలో రుద్రయాగం చేస్తున్న బ్రాహ్మణులు

నందిపేట: మండలంలోని ఐలాపూర్ గ్రామంలో చంద్రమౌళేశ్వర ఆలయంలో ఆదివారం రుద్రయాగం, మహాలింగార్చన నిర్వహించారు. విశ్వశాంతి, లోక కల్యాణం, సర్వజన శ్రేయస్సు, సౌభాగ్యస్థితి కలగాలని కోరుకుంటూ వేద పండితులు విశ్వ ప్రసాద్ జోషి, నవీన్, కృష్ణ ఆధ్వర్యంలో బ్రాహ్మణుల మంత్రోచ్చరణల మధ్య రుద్రయాగం నిర్వహించారు. ముందుగా ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. అనంతరం అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యురాలు డాంగే స్వాతి, పీఏసీఎస్ చైర్మన్ లక్ష్మీనారాయణ, నాయకులు లింబాద్రి, సాయరెడ్డి, ప్రతాప్, నవీన్, రుమ్మ నాగేష్, గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులు, మహిళలు తదితరులు ఉన్నారు.

మాక్లూర్ ఠాణాలో శాంతి కమిటీ సమావేశం

మాక్లూర్ : గణేష్ ఉత్సవాలతో పాటు బక్రీద్ పండుగలను పురస్కరించుకుని ఆదివారం మండలకేంద్రంలోని మాక్లూర్ ఠాణాలో నిర్వహించిన శాంతి కమిటీ సమావేశానికి మండలంలోని సర్పంచ్‌లు, జడ్పీటీసీలు, గణేష్‌ఉత్సవ కమిటీ సభ్యులతో పాటు యువజన సంఘ సభ్యులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎస్సై రామునాయుడు మాట్లాడుతూ గణేష్ ఉత్సవాల సందర్భంగా విద్యుత్‌కోసం డీడీలు చెల్లించాలని, గణేష్ నిమజ్జన తేదీలతో పాటు వాహనాలకు సంబంధించిన వివరాలను స్టేషన్‌లో నమోదు చేయాలన్నారు. గణేష్, బక్రీద్ పండుగలను శాంతియుత వాతావరణంలో నిర్వహించి మతసామరస్యాన్ని కాపాడాలని ఆయన కోరారు.

కస్తూర్బా పాఠశాలలో 6,7,8 తరగతులలో ఖాళీలు

మాక్లూర్ : మండలకేంద్రంలో కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో 6,7,8 తరగతులలో ప్రవేశానికి సీట్లు ఖాళీగా ఉన్నాయని ఆసక్తిగల విద్యార్థులు చేరవచ్చుని పాఠశాల ప్రత్యేక అధికారి ప్రగతి తెలిపారు. విద్యాబోధనతో పాటు అన్ని వసతులతో కూడిన హాస్టల్ కలదన్నారు. ప్రతిరోజు ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం భోజనం నిర్వహిస్తామన్నారు. అంతేకాకుండా ప్రత్యేక తరగతులను ఏర్పాటు చేశామన్నారు. ఆసక్తిగల విద్యార్థులు టీసి, బోనాఫైడ్, ఆధార్‌కార్డులతో వచ్చి అడ్మిషన్ చేసుకోవాలని ఆయన కోరారు.

'24న రూపన్ వాలా నివేదికను నిరసిస్తూ కలెక్టరేట్ ఎదుట ధర్నా'



మాట్లాడుతున్న వి. ప్రభాకర్

ఆర్మూర్ అర్బన్: వేముల రోహిత్ మృతిపై రూపన్ వాలా నివేదికను నిరసిస్తూ ఈ నెల 24న కలెక్టరేట్ ఎదుట నిర్వహించనున్న ధర్నాను విజయవంతం చేయాలని అఖిల పక్ష కమిటీ సభ్యులు ఏకగ్రీవ తీర్మాణం చేశారు. ఆర్మూర్ పట్టణంలోని కుమార్ నారాయణ భవన్‌లో పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో ఆదివారం రూపన్ వాలా కమిటీ నివేదికను నిరసిస్తూ ఆదివారం అఖిల పక్ష కమిటీ నాయకులతో కలిసి నిర్వహించిన రౌండ్‌టేబుల్ సమావేశానికి హాజరైన న్యూడెమోక్రసి డివిజన్ కార్యదర్శి వి. ప్రభాకర్ మాట్లాడుతూ కులవివక్షకు వ్యతిరేకంగా పోరాడుతున్న వేముల రోహిత్ అతని అనుచరు లను సంఘ విద్రోహులుగా చిత్రికరించి మ తోన్మాదులకు మద్దతునిస్తూ వీరిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ విషయమై రూపన్ వాలా కమిటీ గుర్తించకుండా రోహిత్ దళి తులు కాదని ఒడ్డెర కులస్తుడు అంటూ నివేదిక రూపొందించారని ఆరోపించారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ ఎస్సీసెల్ జిల్లా అధ్యక్షుడు పీసీ భోజన్న, దళిత ఐక్యవేధిక చైర్మన్ సావెల్ గంగాధర్ మాట్లాడారు. పీడీఎస్‌యూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం. సుమన్, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రవికిరణ్, సీపీఎం డివిజన్ కార్యదర్శి పి. వెంకటేశ్, డీటీఎఫ్ జిల్లా కార్యదర్శి రాజన్న, రాజేశ్వర్, ఏఈపీ గంగారాం పాల్గొన్నారు.

కస్తూర్బాలో ఖాళీలకు దరఖాస్తుల ఆహ్వానం

కమ్మర్‌పల్లి: మండలకేంద్రంలోని కస్తూర్బాగాంధీ గిరిజన బాలికల పాఠశాలలో ఖాళీల భర్తీ కోసం విద్యార్థులు దరఖాస్తులు చేసుకోవాలని పాఠశాల ప్రత్యేక అధికారిని గంగామణి కోరారు. ఆసక్తిగల విద్యార్థులు దరఖాస్తులు చేసుకోవాలని ఆమె కోరారు.

'అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం.. విద్యార్థులకు ఉపయుక్తం'

ఆర్మూర్ అర్బన్ : విజ్ఞానంతో పాటు, ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకునేలా ఉపయుక్తంగా ఉండేలా అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం ఈ విద్యాసంవత్సరం నుంచి సెమిస్టర్ విధానాన్ని అమలు చేస్తోందని అంబేద్కర్ యూనివర్సిటీ అధ్యాయన కేంద్రం కో-ఆర్డినేటర్ ఇ. లక్ష్మీ నారాయణ అన్నారు. ఆర్మూర్ పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఆధివారం అధ్యాయన కేంద్రానికి చెందిన అకాడమిక్ కౌన్సిలర్‌లకు చాయిస్ బెస్ట్ క్రెడిట్ సిస్టమ్‌పై ఏర్పాటు చేసిన అవగాహన సదస్సుకు హాజరైన ఆయన మాట్లాడుతూ ప్రభత్వం అంబేద్కర్ విశ్వవిద్యాలయంలో సీబీఎస్ విధానానికి శ్రీకారం చుట్టిందన్నారు. ఈ విద్యా సంవత్సరం నుంచి డిగ్రీ కోర్సుల్లో చేరే విద్యార్థులకు సీబీఎస్ఈ సబ్జెక్ట్‌లను ఎంపిక చేసుకోవాలన్నారు. గతానికి బిన్నంగా డిగ్రీ మొదటి సంవత్సరంలో బీఏ, బీకాం, బీఎస్సీ, సబ్జెక్టులను ఎంచుకోవాలన్నారు. విద్యార్థులకు బోధన కలిగించేలా అకాడమిక్ కౌన్సిలర్‌లు కృషి చేయాలన్నారు. డిగ్రీ, పీజీ , కోర్సులలో అడ్మిషన్‌లు పొందుటకు ఈ నెల 24 వ తేదీ చివరి గడువన్నారు. అకాడమిక్ కైన్సిలర్‌లు పాల్గొన్నారు.

విజయ్ హైస్కూల్‌లో మాతృమూర్తుల సమ్మేళనం

ఆర్మూర్ రూరల్ : ఆర్మూర్ మండలం మామిడిపల్లిలోని విజయ్ హైస్కూల్‌లో ఆదివారం మాతృమూర్తుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పిల్లల చదువు, క్రమశిక్షణ, అభివృద్ధి వికాసం, నూతన పరీక్ష విధానంపై చర్చించారు. ఉపాధ్యాయులకు మాతృమూర్తులు పలు సలహాలు, సూచనలు ఇచ్చారు. సమావేశం అనంతరం మాతృమూర్తులకు లెమన్‌రెస్, త్రోబాల్, గ్రూప్ డ్యాన్స్, వాలీబాల్ పోటీలు నిర్వహించారు. గెలుపొందిన మాతృమూర్తులకు పాఠశాల వార్షికోత్సవం రోజున బహుమతులు అందజేస్తామని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కవితా దివాకర్ తెలిపారు. వైస్ ప్రిన్సిపాల్ విజయలక్ష్మీ, ఏవో కంచన్ పాల్గొన్నారు.

ఘనంగా రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు

నందిపేట: మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆదివారం మాజీ ప్రధాన మంత్రి స్వర్గీయ రాజీవ్‌గాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బండి నర్సాగౌడ్ పూలమాల వేసి నివాళి అర్పించారు. అనంతరం మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఉన్న రోగులకు పండ్లు పంపిణీ చేశారు. యూత్ కాంగ్రెస్ నియోజకవర్గం నాయకులు చిన్నదొడ్ల కిషోర్, మంద మహిపాల్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వినయ్, పట్టణ అధ్యక్షుడు లింగం, ఎన్ఎస్‌యూఐ నాయకులు ప్రశాంత్, నాయకులు సురేష్, రాజు, సతీష్, ప్రేమ్ ఉన్నారు.

బీజేపీలో పలువురు చేరిక

నందిపేట: మండలంలోని బజార్ కొత్తూర్ గ్రామానికి చెందిన సుమారు 40 మంది ఆదివారం భారతీయ జనతా పార్టీలో చేరారు. గ్రామ శాఖ అధ్యక్షుడు ప్రవీణ్ ఆధ్వర్యంలో రాష్ట్ర నాయకులు ఆలూర్ గంగారెడ్డి, అల్జాపూర్ శ్రీనివాస్‌లు వీరికి కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. మండల పార్టీ అధ్యక్షుడు రాజు, జిల్లా నాయకులు నాయకుడు చందు, గంగాధర్ గౌడ్, మనోహర్ రెడ్డి, ముత్యం, వీరేశం, బాగ్యమ్మ, విజయ్, ప్రధాన కార్యదర్శులు శ్రీనివాస్ గౌడ్, భూతం సాయరెడ్డి, నాయకులు భోజన్న ఉన్నారు.

వైభవంగా అయ్యప్ప పడిపూజ



అయ్యప్ప పూజ చేస్తున్న ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి

ఆర్మూర్ : ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్‌రెడ్డి ఇంట్లో ఆదివారం అయ్యప్ప పడిపూజ ఘనంగా నిర్వహించారు. గరుస్వామి నగేష్ శర్మ ఆధ్వర్యంలో పూజ కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి, రాజేశ్వర్ రెడ్డి పూజలు చేశారు. జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెందిన అయ్యప్పస్వాములు పడి పూజలకు హాజరయ్యారు. జడ్పీటీసీ సభ్యుడు సాందన్న, తదితరులు పాల్గొన్నారు.

ఏడు కేంద్రాలలో ఎన్ఐవోఎస్ పరీక్షలు

ఆర్మూర్ రూరల్: ఆర్మూర్ మండలంలోని ఏడు కేంద్రాలలో ఆదివారం సాక్షర భారత్ ఎన్ఐవోఎస్ పరీక్షలు నిర్వహించారు. 150 అభ్యాసకులు పరీక్షలకు హాజరు కావాల్సి ఉండగా 120 మంది పరీక్షలు రాశారు. 30 మంది అభ్యాసకులు పరీక్షలకు గైర్హాజర య్యారు. పరీక్ష కేంద్రాలను మండల సాక్షర భారత్ కో-ఆర్డినేటర్ దెవల గోపి పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల సాక్షర భారత్ కో-ఆర్డినేటర్లు, అభ్యాసకులు పాల్గొన్నారు.

ప్రత్యేక లిఫ్ట్ మంజూరుకై ఎమ్మెల్యేకు వినతి



ఎమ్మెల్యేకు వినతి పత్రం అందజేస్తున్న ఖుద్వాన్‌పూర్ గ్రామస్థులు

నందిపేట: మండలంలోని ఖుద్వాన్‌పూర్ గ్రామానికి ప్రత్యేక ఎత్తిపోతల పథకం మంజూరు చేయాలని ఆదివారం ఆర్మూర్‌లోని ఎమ్మెల్యే నివాసంలో గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులు ఆర్మూర్ ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. సాగు నీటి వసతి లేక పోవడంతో గ్రామంలోని పంట భూములు పడావుగా మారాయని ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లారు. గ్రామాభివృద్ధికి సీడీపీ నిధులు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ధర్మన్న, ఎల్లమ్మ ఆలయ కమిటీ చైర్మన్ నాగన్న, టీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి ప్రవీణ్ ఉన్నారు.

టీఆర్ఎస్‌లో చేరిక

ఐలాపూర్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం డైరెక్టర్ మాదిగి మేతరి సాయన్న ఆదివారం టీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆయనకు ఆర్మూర్ ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్‌రెడ్డి కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఐలాపూర్ సర్పంచ్ మీసాల సుదర్శన్, వెల్మల్ ఉప సర్పంచ్ వన్నెల్‌దాస్ శేఖర్, టీఆర్ఎస్ నాయకులు దారం సురేష్, కేజీ సురేష్, సంతోష్ తదితరులు ఉన్నారు.

'హామీలు అమలు చేయడంలో ప్రభుత్వం విఫలం'



మాట్లాడుతున్న సీపీఐ డివిజన్ కార్యదర్శి సాయిలు

ఆర్మూర్ అర్బన్: ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో టీఆర్ఎస్ ప్రభుత్వం విఫలమయిందని సీపీఐ డివిజన్ కార్యదర్శి ఆరెపల్లి సాయిలు అన్నారు. ఆర్మూర్‌లో ఆర్‌అండ్‌బీ అతిథి గృహంలో ఆదివారం నిర్వహించిన పార్టీమండల స్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నిరుద్యోగ సమస్య తీవ్రమవుతుంటే నోటిఫికేషన్ విడుదల కాకముందే ఉద్యోగాలు భర్తీ చేశామని నిరుద్యోగులను ప్రభుత్వం తప్పుద్రోవ పట్టిస్తోందని విమర్శించారు. దళితులకు మూడు ఎకరాల భూమి, డబల్‌బెడ్‌రూం, ఇంటికో ఉద్యోగం కల్పిస్తామని ప్రకటించి ప్రజలను మభ్యపెట్టి అధికారంలోకి వచ్చి ఏ ఒక్కహామీ అమలు చేయడం లేదని దుయ్యబట్టారు. వెంటనే రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన హామీలను నెరవేర్చేలా ఉద్యమిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో అరుణ్, వంశీ, మోలాన, వనాబ్ పాల్గొన్నారు.

ఐదో రోజుకు చేరిన తపాలా గ్రామీణ ఉద్యోగుల సమ్మె



ఆర్మూర్‌లో తపాలా కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న గ్రామీణ తపాల ఉద్యోగులు

ఆర్మూర్ అర్బన్: తమ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ తపాలా గ్రామీణ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో కొనసాగున్న సమ్మె ఆదివారం ఐదో రోజుకు చేరుకుంది. ఆర్మూర్ పట్టణంలోని ప్రధాన తపాల కార్యాలయం ఎదుట ఏర్పాటు చేసిన శిబిరంలో ఆందోళన చేపట్టారు. ఏఐజీడీఎస్ సూచించిన సవరణతో సహా జీడీఎస్ కమిటీ రిపోర్ట్ వెంటనే అమలు చేయాలని, 8గంటలు పని కల్పించి సివిల్ సర్వెంట్ హోదా కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్, రమేష్‌రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, భూమన్న, కాంతయ్య, డివిజన్‌లోని తపాలా కార్యాలయ ఉద్యోగులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడిగా గంగాధర్ గౌడ్



నియామక పత్రాన్ని అందజేస్తున్న పల్లె గంగారెడ్డి

నందిపేట: మండల కేంద్రానికి చెందిన పుల్లూరి గంగాధర్ గౌడ్ భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడిగా నియమితులైనారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ కె.లక్ష్మణ్ జారీ చేసిన ఉత్తర్వుల మేరకు ఆదివారం జిల్లా పార్టీ అధ్యక్షడు పల్లె గంగారెడ్డి గంగాధర్ గౌడ్‌కు నియామక పత్రాన్ని అందజేశారు. ఆయన నియామకం పట్ల బీజేపీ నాయకులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. నందిపేట మండల కేంద్రానికి చెందిన గంగాధర్‌గౌడ్ భారతీయ జనతా పార్టీలో అంచెలంచెలుగా ఎదుగుతున్నారు. 1993 నుంచి 99 వరకు మండల పార్టీ అధ్యక్షుడిగా పని చేశారు. 2003లో జిల్లా కార్యవర్గ సభ్యుడిగా, 2006 నుంచి 07 వరకు గీతా సెల్ జిల్లా కన్వీనర్‌గా, 2007 నుంచి 2016 వరకు జిల్లా కార్యవర్గ సభ్యుడిగా పని చే శారు. ప్రస్తుతం రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడిగా గంగాధర్ గౌడ్ నియామకం అయ్యారు.

దినఫలాలు

అదృష్టసంఖ్యలు : 2, 3

మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): విద్యా విషయాల్లో ఆటంకాలు ఎదురవుతాయి. ప్రేమ బెడిసి కొట్టే అవకాశం ఉంది. సృజనాత్మకంగా వ్యవహరించి లక్ష్యాలు సాధిస్తారు. పొదపు పథకాలు, పెట్టుబడుల విషయంలో ఆచితూచి ముందడుగు వేయండి.

వృషభరాశి: (ఏప్రిల్21-మే20): కుటుంబ వ్యవహారాలు మనస్తాపం కలిగిస్తాయి. బదిలీ ప్రయత్నాలు ఫలించకపోవచ్చు. కార్యాలయంలో కొంత అసౌకర్యానికి గురవుతారు. వాయిదా పడుతున్న పనులు పట్టుదలతో పూర్తి చేస్తారు.

మిథునరాశి: (మే21-జూన్21): విద్యార్థులు లక్ష్య సాధనకు పట్టుదలతో కృషి చేయాల్సి ఉంటుంది. వాహనాల కారణంగా అసౌకర్యానికి గురవుతాయి. రిప్రజెంటేటివ్‌లు, ఏజెంట్లకు శ్రమాధిక్యం. సమావేశాల్లో మాటపడాల్సి వస్తుంది.

కర్కాటకరాశి: (జూన్22-జూలై23): బ్యాంకులు, ఆర్థిక సంస్థలతో పనులకు అటంకాలు కలిగే అవకాశం ఉంది. డిపాజిట్లపై మంచి ప్రతిఫలం అందుకుంటారు. రుణప్రయత్నాలు ఫలించకపోవచ్చు. ఖర్చులు అదుపులో పెట్టుకోవాలి.

సింహరాశి: (జూలై24-ఆగస్ట్23): మనసును ఏదో వెలితి బాధిస్తుంది. చేపట్టిన పనులకు ఆటంకాలు ఎదురువుతాయి. కొత్తగా చేపట్టే పనుల ప్రారంభాన్ని వాయిదా వేయండి. అన్ని విషయాల్లో శ్రమాధిక్యం తప్పకపోవచ్చు.

కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): ఉన్నత విద్య, విదేశీ వ్యవహారాల్లో అవాంతరాలు ఎదురవుతాయి. దీర్ఘకాలంగా వాయిదా పడుతున్న పనులు పట్టుదలతో పూర్తి చేస్తారు. రహస్య సమాచారం అందుకుంటారు.

తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): మ్యూచువల్ ఫండ్స్, బ్యాంక్ డిపాజిట్లు, పొదుపు పథకాల వ్యవహారాలకు అనుకూల సమయం కాదు. సన్నిహితుల సహకారంతో ఆర్థికపరమైన లక్ష్యాలు సాధిస్తారు. స్నేహానుబంధాలు బలపడతాయి.

వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): ఉద్యోగ, వ్యాపారాల్లో అనుకోని చికాకులు ఎదురవుతాయి. పెద్దల ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపించాలి. గౌరవ, ప్రతిష్ఠలకు భంగం కలిగే అవకాశం ఉంది. సంకల్ప సాధనకు పట్టుదలతో కృషి చేస్తారు.

ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): ప్రణాళిక లోపించడం వల్ల లక్ష్యాలు సాధించలేకపోతారు. న్యాయపరమైన వివాదాలకు ఆస్కారం ఉంది. సమావేశాలు, చర్చలు, వ్యూహరచనలకు అనుకూలం. విద్యార్థులకు శుభప్రదం.

మకరరాశి(డిసెంబర్22-జనవరి21): ఆస్పత్రులు, బ్యాంకులు, చిట్‌ఫండ్‌లు, మ్యూచ్యువల్ ఫండ్ రంగాల వారికి ఆర్థికంగా నిరుత్సాహకరం. గ్రాట్యుటీ, బీమా, పింఛన్ వ్యవహారాలు కొలిక్కి వస్తాయి. బాధాకరమైన సమాచారం అందుకుంటారు.

కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): ఆర్థిక విషయాల్లో భాగస్వామి వైఖరి మనస్తాపం కలిగిస్తుంది. వేడుకల్లో ఖర్చులు అంచనాలు మించుతాయి. స్పెక్యులేషన్లు, పెట్టుబడుల్లో నష్టాలు తప్పకపోవచ్చు. సమావేశాల్లో కీలకపాత్ర పోషిస్తారు.

మీనరాశి:(ఫిబ్రవరి19మార్చి20): వ్యవసాయం, పరిశ్రమలు, హోటల్ రంగాల వారు లక్ష్య సాధనకు అధికంగా శ్రమించాలి. విందుల్లో పరిమితి పాటించాలి. ఇంటర్వ్యూలలో నిరాశ తప్పకపోవచ్చు. ఆస్పత్రులు సందర్శించాల్సి రావచ్చు.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

మరణంలోనూ వీడని ప్రేమానుబంధం

● తల్లి మరణాన్ని తట్టుకోలేక ఆగిన కూతురి గుండె



మృతి చెందిన తల్లి కూతుళ్లు

నాగిరెడ్డి పేట: తల్లీకూతుళ్ల ప్రేమానుబంధం నిజజీవితంలోనే కాకుండా మరణంలోనూ వీడలేదు. దీంతో తల్లి మరణాన్ని తట్టుకోలేక గుండె ఆగి కూతురు మృతి చెందిన సంఘటన ఆదివారం ఉదయం కామారెడ్డి జిల్లా నాగిరెడ్డిపేట మండలం గోలిలింగాల్ గ్రామంలో చోటు చేసుకుంది. గోలిలింగాల్ గ్రామానికి చెందిన కోడే రామమ్మ(55) అనారోగ్యంతో ఆదివారం ఉదయం మృతిచెందగా ఇంట్లోనే ఉంటున్న కూతురు కోడే మల్లవ్వ(30) తల్లి మరణాన్ని తట్టుకోలేక గుండె ఆగి మృతి చెందింది. తల్లీకూతుళ్ల మృతితో గోలిలింగాల్ గ్రామంలో ప్రజలు తల్లీకూతుళ్లల ప్రేమానుబంధాన్ని చూసి కంటతడి పెడుతున్నారు. ఈ సంఘటనకు సంబందించిన వివరాలు ఇలా ఉన్నాయి. గోలిలింగాల్ గ్రామానికి చెందిన కోడే రామమ్మ భర్త పెంటయ్య దంపతులకు కోడే మల్లవ్వ కూతురు ఉంది. గ్రామానికి చెందిన కూతురికి ఇల్లరికం తెచ్చుకోని వివాహం చేశారు. కొంతకాలం వీరి జీవితం సాఫీగా జరిగిన విఠల్ మల్లవ్వకు విడాకులు ఇచ్చారు. ఈ దంపతులకు పవిత్ర అనే 10సంవత్సరాల కూతురు ఉంది. మల్లవ్వ తన కూతురుతో పాటు తల్లి రామమ్మ ఇంటి వద్దనే కూలీ నాలీ చేసుకుంటూ జీవనం సాగిస్తుంది. తల్లి రామమ్మకు అనారోగ్యం కావడంతో వైద్యులకు ఎంత చూపించిన ప్రయోజనం లేక ఆదివారం ఉదయం కన్నుమూసింది. ఇంట్లోనే ఉన్న కూతురు మల్లవ్వ తన తల్లి మరణాన్ని తట్టుకోలేక గుండెనొప్పికి గురైంది. తల్లి మృతి చెందిన వార్త తట్టుకోలేని కూతురు గుండెఆగి అక్కడికక్కడే మృత్యువాత పడింది. దీంతో గ్రామంలో తల్లీకూతుళ్ల మృతి పట్ల గ్రామ ప్రజలు తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేస్తున్నారు. జీవించి ఉన్నంత కాలంలోనే కాకుండా మరణంలో సైతం తల్లికూతుర్లు ఇద్దరు ఒకేసారి మృతి చెందడం విషాదకరమని గ్రామస్థులు అంటున్నారు. మృతి చెందిన మల్లవ్వ కూతురు పవిత్ర స్థానిక ప్రభుత్వ పాఠశాలలో 6వ తరగతి చదువుతుంది. తల్లి, అమమ్మ మృతితో ఆ బాలిక అనాథ అయ్యింది. సర్పంచ్ శివకుమార్‌తో పాటు గ్రామస్తులందరు ఆదివారం సాయంత్రం తల్లికూతురుల అంత్యక్రియాల్లో పాల్గొని నిర్వహించారు.

జర దేఖో

హాస్టళ్లు శిథిలమైనా.. పట్టని సర్కారు

● దళితుల హాస్టళ్లలో అన్నీ సమస్యలే ● ఇబ్బందులు పడుతున్న విద్యార్థులు ● పట్టించుకోని అధికారులు



అంతా బహిరంగమే.. ఎల్లారెడ్డి ఎస్సీ హాస్టల్లో తలుపులు లేని మరుగుదొడ్లు



చినుకు పడితే.. పుస్తకాలు పట్టే చేతులు ఇలా..



దాచుకున్నా ఆరేసుకోక తప్పదు.. గదిలో వాన నీటికి తడిసిన దుప్పట్లను ఇలా..

(ఎల్లారెడ్డి టౌన్)

కొత్త రాష్ట్రం, కొత్త పార్టీ పాలనలో దళితుల సంక్షేమం పడకేసింది. బడుగు, బలహీన వర్గాల విద్యాభివృద్ధికి కోట్లు ఖర్చుపెడుతున్నామంటూ ప్రభుత్వం చేస్తున్న ప్రకటనలకు క్షేత్ర స్థాయిలో పరిస్థితికి పొంతన ఉండటం లేదు. ముఖ్యంగా దళిత విద్యార్థులకు ప్రభుత్వం ఇవ్వాల్సిన కాస్మెటిక్ చార్జీల బకాయిలు మూడు నెలలుగా నిలిచిపోయాయి. విద్యా సంవత్సరం ప్రారంభమై దాదాపూ మూడు నెలల గడిచినా ఇంత వరకూ హాస్టల్ విద్యార్థులకు బెడ్ షీట్లను ఇవ్వలేదు. మరోవైపు వందల కోట్ల రూపాయల వ్యయంతో ఆధునిక వసతులతో దళితులు, గిరిజనుల కోసం గురుకులాలు ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటను గుప్పిస్తున్న సర్కారు దళితుల హాస్టళ్లకు కనీసం మరమ్మతులు కూడా చేయించడం లేదు. జిల్లాలో మొత్తం 31 ఎస్సీ వసతి గృహాలు ఉన్నాయి. వీటిలో 26 పాఠశాల విద్యార్థుల కోసం, 5 కళాశాల విద్యార్థుల కోసం కేటాయించారు. ఈ వసతి గృహాలలో 2,400 మంది పాఠశాల స్థాయి విద్యార్థులు, 400 మంది కళాశాల్లో చదివే విద్యార్థులు ఉన్నారు. అయితే ఈ వసతి గృహాలు నిర్వహణ అధ్వానంగా ఉంది. వీటిలో ఐదు హాస్టళ్లు ఇప్పటికే శిథిలమైనట్లు అధికారులు కూడా గుర్తించారు. వాన కురిసిందంటే పైకప్పు నుంచి నీరు గదుల్లోకి కారుతుంది. దీంతో విద్యార్థులు తమ పుస్తకాలు, దుస్తులు వాట నీటికి తడవకుండా చూసుకోవడానికి నానా తిప్పలు పడుతు న్నారు. గదులల్లోకి వచ్చిన వాన నీటిని స్పాంజ్‌లతోను, పాత దుస్తులతో తుడిచి బక్కెట్ల ద్వారా బయట పారబోస్తారు. కిటీకిలకు తలుపులు ఉండవు. దీంతో చలికి తట్టుకోలేని విద్యార్థులు తరచూ జలు బు, చలి జ్వరాల బారిన పడుతు న్నారు. పైకప్పుల నుంచి కురుస్తున్న వర్షపు నీటికి దుప్పట్లు, పుస్తకాలు తడిసి పోతుండడంతో కంటి మీద కునుకులేకుండా గడుపు తున్నారు. శిథిలావస్థలో ఉన్న హాస్టల్ భవనం ఎప్పుడు కుప్పకూలి పోతుందో ననే భయంతో బిక్కు బిక్కుమంటూ ప్రాణాలు అర చేతిలో పెట్టకుని కాలం వెళ్లదీస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ప్రమాదం జరగ కముందే మొద్దు నిద్ర వీడి ప్రత్యామ్నాయ చర్యలు తీసుకోవాలని విద్యార్థులు, వారి తల్లిదండ్రులు కోరుతున్నారు.

మర్మతులు కూడా చేయించని పాలకులు

కామారెడ్డి జిల్లాలో మొత్తం 31 ఎస్సీ వసతి గృహాలు ఉన్నాయి. వీటిలో 2,400 పాఠశాల విద్యార్థులు, 400 మంది కళాశాల విద్యార్థులు ఆశ్ర యం పొందుతున్నారు. వీటిలో అనేకం 1970 సంవత్సరంలో అప్పటి ప్రభుత్వాలు నిర్మించినవే. 50 ఏళ్లుగా నిర్వహణా లోపం కారణంగా చాలా వరకూ శిథిలావస్థకు చేరుకున్నాయి. ఇందులో ఐదు హాస్టళ్లు పూర్తిగా శిథిలమయ్యాయని, నివాసయోగ్యానికి పనికి రావని కూడా అధికారులు గుర్తించారు. వీటిలో పిట్లం, జుక్కల్, ఎల్లారెడ్డి, బాన్సువాడ, దోమకొండలోని వసతి గృహాలు ఉన్నాయి. ఇప్పటికే పైకప్పు పెచ్చులూడి విద్యార్థులపై పడటంతో పలువురు గాయపడ్డ సంఘటనలు కూడా జరిగాయి. ఇక వర్షం కురిసిందంటే వరుణుడు గదుల్లో ఉన్నట్లే. పైకప్పు నుంచి నీరు ధారలుగా కారుతుంది. అసలే కిటికీలకు తలుపులు లేక చలికి వణికిపోతున్న విద్యార్థులు వాన కురిస్తే తడిసి ముద్దవుతున్నారు. ఈ హాస్టల్ భవనాలు ఎప్పుడైనా కుప్పకూలే ప్రమాదం ఉన్నందున వాటిని కూలగొట్టి ఆ స్థానంలో కొత్తగా భవ నాలు నిర్మించాలంటూ అనేక సార్లు ప్రతిపాదనలు పంపినా పాలకులు పట్టించుకోవడం లేదని సంబంధిత అధికారులు వాపోతున్నారు. దీంతో పాలకుల నిర్లక్ష్యం విద్యార్థులకు శాపంగా మారింది.

> జిల్లా వ్యాప్తంగా షెడ్యూల్డు కులాలకు చెందిన విద్యార్థుల కోసం 31 వసతి గృహాలుండగా.. వాటిలో అనేకం 50 ఏళ్ల క్రితం నిర్మించినవే. ఎస్సీల అభివృద్ధి కోసం కోట్ల రూపాయలు వెచ్చిస్తున్నట్లు పాలకులు చేస్తున్న ప్రకటనలు ఉత్తివేననడానికి పిట్లం, జుక్కల్, ఎల్లారెడ్డి, బాన్సువాడ, దోమకుండ హాస్టళ్లే నిదర్శనం. ఈ ఐదు హాస్టళ్లు నివాసయోగ్యం కావని, వాటిని కూలగొట్టి ఆ స్థానంలో కొత్తవి నిర్మించాలంటూ అధికారులే చెప్పినా, అనేకసార్లు ప్రతిపాదనలు పంపినా పాలకులు పట్టించుకున్న పాపాన పోలేదు. ఏదైనా జరగరాని ప్రమా దం జరిగితే బాధ్యత ఎవరిదో ప్రభు త్వమే సమాధానం చెప్పాలి.

అన్నింటా సమస్యలే..

ఈ ఐదు హాస్టళ్లే కాదు.. దాదాపు మిగతా వసతి గృహాల్లో కూడా పరిస్థితులు మెరుగ్గా లేవు. ఆ భవనాలు కూడా దీర్ఘ కాలంగా కనీసం మరమ్మతులకు కూడా నోచుకోవడం లేదు. స్వచ్ఛ భారత్ అంటే కేంద్ర, స్వచ్ఛ తెలంగాణ అంటూ రాష్ట్రం ఇస్తున్న ప్రకటనలు హాస్టళ్లకు వర్తించడం లేదు. కిటికీలకే కాదు మరుగుదొడ్ల సైతం తలుపులు ఉండవు. దీంతో అంతా బహిరంగంగానే జరుగుతున్నాయి. కనీసం నీటి వసతి కూడా విద్యార్థుల సంఖ్యకు సరిపడా లేదు. దీంతో విద్యార్థుల అవస్థలు వర్ణనాతీతంగా ఉంటున్నాయి.

అందని కాస్మోటిక్ చార్జీలు..
ఊసు లేని బెడ్ షీట్ల పంపిణీ

జిల్లా వ్యాప్తంగా ఎస్సీ వసతి గృహాలలో ఉండే విద్యార్థులకు ఈ విద్యా సంవత్సరం బెడ్‌షీట్లను పంపిణీ చేయకపోవడంతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. చలికి తట్టుకోలేని వారు తమ ఇళ్ల నుంచి దుప్పట్టు తెచ్చుకుని కాలం గడుపుతున్నారు. కొందరు పాత బెడ్ షీట్లతోనే కాలం వెల్లదీస్తున్నారు. కిటికీలకు తలుపులు లేకపోవడంతో దోమల బెడద తట్టుకోలేక పోతున్నామని వాపోతున్నారు. కాగా విద్యార్థులకు గత 3 నెలలుగా కాస్మొటిక్ చార్జీలను ప్రభుత్వం విడుదల చేయడం లేదు. ప్రభుత్వం చార్జీలను విడుదల చేసినా.. జిల్లా ట్రెజరీ కార్యాలయంలో సాంకేతిక సమస్యలు అడ్డుపడుతున్నాయి. ఈ విషయంలో ఉన్నతాధికారులు స్పందించాలని, ప్రజా ప్రతినిధులు చొరవ తీసుకుని తమ కడగండ్లను తీర్చాలని విద్యార్థులు కోరుతున్నారు.

అంగన్‌వాడీ కేంద్రాల్లో

చిన్నారుల కోసం అభివృద్ధి పుస్తకం

(కామారెడ్డి)

అంగన్‌వాడీ కేంద్రాల బలోపేతానికి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది. ఇందులో భాగంగా ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ఉండేలా మహిళ శిశు అభివృద్ధి సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో పిల్లల అభివృద్ధి పుస్తకం రూపొందించింది. ఈ నెల 11వ తేదీన ఈ పుస్తకాలు జిల్లాకు చేరుకున్నాయి. ఇందులో 3 నుంచి 4 ఏళ్ల వయస్సు ఉన్న వారికి, అలాగే 4 నుంచి 5 ఏళ్ల పిల్లలకు సంబంధించిన సమగ్ర సమాచారాన్ని నమోదు చేస్తారు. పిల్లల శారీరక, సామాజిక, వ్యక్తిగత, భావోద్వేగ, మేథోవికాసం, భాష, నేర్చుకునే రీతులు, అభివృద్ధితో పాటు వారు ఎన్ని రోజులు అంగన్‌వాడీ కేంద్రాలకు హాజరయ్యారు, వారి బరువు ఎంత, ఎత్తు ఎంత తదితర వివరాలను కూడా ఆ అభివృద్ధి పుస్తకాల్లో నమోదు చేస్తారు. దీంతో పాటు ప్రతీ నెల వారి తల్లిదండ్రులతో టీచర్లు సమావేశాలను నిర్వహిస్తారు. ఏటా జూలై, డిసెంబర్, ఏప్రిల్ నెలల్లో పూర్తి స్థాయి అభివృద్ధిని ఈ పుస్తకాల్లో స్టార్ రూపంలో చూపిస్తారు. పిల్లల అభివృద్ధిని బట్టి వారి తల్లిదండ్రులతో టీచర్లు వ్యక్తిగతంగా మాట్లాడి తగిన సలహాలు సూచనలు ఇస్తారు. అంగన్‌వాడి కేంద్రాల్లో ఎలాంటి జాగ్రత్తలు తీసుకుంటున్నారో ఇంటివద్ద కూడా అలాగే తీసుకోవాలని సూచిస్తారు. తల్లిదండ్రులు తమ పిల్లల గురించి సంపూర్ణంగా తెలుసుకునేందుకు రూపొందించిన ఈ పుస్తకాలు అంగన్‌వాడీ టీచర్ల వద్ద ఉంటాయి.



అంగన్‌వాడి కేంద్రంలో విద్య నేర్చుకుంటున్న చిన్నారులు

కొత్త ఆటవస్తువులు..

చిన్నారుల కోసం బ్యాటు-బాల్, వాలీబాల్, బాస్కెట్ బాల్, హోలా హుక్కు, బ్లాక్ బోర్డు, ఉయ్యాలలను అంగన్‌వాడీ కేంద్రాలకు అందజేయనున్నారు. కేంద్రాల సూచిక బోర్డులను ఇచ్చేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి.

చిన్నారుల ఆరోగ్యం కోసమే..

రాధమ్మ,

జిల్లా శిశు సంక్షేమ శాఖ అధికారి, కామారెడ్డి



ఆరోగ్యవంతమైన పిల్లలను సమాజానికి అందించేందుకు ఈ అభివృద్ధి పుస్తకం దోహద పడుతుంది. నిత్యం అంగన్‌వాడీ టీచర్ల పర్యవేక్షణలో పిల్లల్లో పెరుగుదల స్థాయిని మెరుగుపరచడంతో పాటు వారి శారీరక, మానసిక అభివృద్ధికి మేలుచేసిన వారమవుతాం. పిల్లల అవసరాలనుగుర్తించి వారికి కావాల్సిన పౌష్టికాహారం, ఇవ్వాల్సిన శిక్షణపై తల్లిదండ్రులు కూడా అవగాహన కలిగి ఉండేలా అనేక చర్యలు తీసుకుంటున్నాం.

జంబ్లింగ్ వర్డ్స్

1. WLKA ▸ ....
2. NGKI ▸ ....
3. DMBU ▸ ....
4. MEUT ▸ ....

జంతర్‌మంతర్

1. ద్భుఅతం ▸ ....
2. తణంక్ష ▸ ....
3. త్తిడిఒ ▸ ....
4. సంవికా ▸ ....

చెప్పగలరా?

పాలులో ఉన్నా కానీ వేలులో లేను
యతిలో ఉన్నా కానీ గతిలో లేను
సందులో ఉన్నా కానీ విందులో లేను
అయితే ఇంతకీ నేనెవర్నో చెప్పగలరా?

సూక్తి

మనం ఉన్నతంగా ఎదగడానికీ, నష్టపోవడానికీ కారణం మన ఆలోచనలే.

రోబోల రికార్డ్ బ్రేక్ డ్యాన్స్

రోబో స్టెప్పు వేస్తే.. అదిరి పోతుంది కదూ! మరి ఒకేసారి వెయ్యికి పైగా రోబోలు కదం తొక్కితే.. డ్యాన్సులు చేసి అదరగొడితే అద్భుతం కదా! ఒకే సైజులోని రోబోలన్నీ కాలంలో ఒకే రీతిలో డ్యాన్స్ చేసి 'గిన్నిస్ పుటల్లో' స్థానం పొందాయి.

సాంకేతిక పరిజ్ఞానంతో అభివృద్ధి పరిచిన 1069 రోబోలు విభిన్నంగా డ్యాన్స్ చేసి చూపరులను ఆకట్టుకున్నాయి. ప్రపంచ రికార్డును సాధించి గిన్నిస్ పుటలకెక్కాయి. డబ్ల్యు.ఎల్ ఇంటిలెజెంట్ టెక్నాలజీ కంపెనీ లిమిటెడ్ వీటిని రూపొందించింది. 'వన్ గ్రూప్ కంట్రోల్ సిస్టమ్' ప్రోగ్రామ్ ఆధారంగా ఇవి ఏకకాలంలో డ్యాన్స్ చేశాయి. చిందులతో కదం తొక్కిన ఆ రోబోల పేరు 'దోబి'. చైనాలో గతంలో జరిగిన బీర్ ఫెస్టివల్ సందర్భంగా నిర్వహించిన వేడుకల్లో 1007 రోబోలు బ్రేక్ డ్యాన్స్ చేసి గిన్నిస్ రికార్డు సృష్టించాయి. ఆ రికార్డును 'దోబి' రోబోలు ప్రస్తుతం బద్దలుకొట్టాయి. ఈ దోబి రోబోల ఎత్తు - 47.3 సెంటిమీటర్లు. ఇవి పాటలు పాడటంతో పాటు, ఫుట్‌బాల్ కూడా ఆడతాయి. కుంగ్‌ఫూ కూడా చేయడం విశేషం. వీటి డ్యాన్సింగ్ వీడియోను యూట్యూబ్‌లో గంట వ్యవధిలోనే లక్షల మంది చూశారు.



మీకు తెలుసా?

షాంఘై ఎక్స్‌పో పార్క్‌లో గత సంవత్సరం జరిగిన 'ఫ్రాన్స్ నేషనల్ పెవిలియన్ డే'లో సందర్శకులను అలరించేందుకు నిర్వాహకులు 20 రోబోలతో డ్యాన్స్ కార్యక్రమాన్ని నిర్వహించారు. అంతేకాదు వాటితో సాకర్ కూడా ఆడించారు.



'రోబో' స్టెప్పుల రికార్డు

ప్రభుదేవా డ్యాన్స్ మెరుపులు, చిరంజీవి స్టెప్పులు అందరికీ తెలుసు. మరి చిందులేసే రోబోలు తెలుసా? చైనా కొత్త సంవత్సర వేడుకల్లో భాగంగా 540 రోబోలు ఒకే వేదికపై డ్యాన్సులు చేసి అలరించాయి. అంతేకాదు ప్రపంచంలోనే అత్యధిక మంది వీక్షించిన టీవీ ప్రోగ్రామ్‌గా అది రికార్డులకెక్కింది. రోబోలు చిందేస్తుంటే 26 డ్రోన్లు ఆ నృత్యాన్ని వీడియో తీశాయి. చైనా సెంట్రల్ టెలివిజన్(సీసీటీవీ) ఈ కార్యక్రమాన్ని ప్రసారం చేయగా 70 కోట్ల మంది వీక్షించటం విశేషం. ప్రపంచంలోనే అత్యధిక ప్రజలు చూసిన కార్యక్రమంగా రోబో డ్యాన్స్ నిలిచింది. సాహిత్యాన్ని, సంగీతాన్ని అనుసరించి కొరియోగ్రాఫర్లు డ్యాన్స్ కంపోజ్ చేస్తారు. అదే విధంగా రోబోలు సంగీతానికనుగుణంగా నృత్యం చేసేలా వీటిని రూపొందించారు. ప్రతి రోబోలో 16 స్టీరింగ్ ఇంజిన్లు ఉన్నాయి. మానవుడి తల, కాళ్లు, చేతులు ఏ విధంగా అయితే కదుపుతారో అదే విధంగా రోబోలు కదలడానికి వీలుగా ఈ స్టీరింగ్ ఇంజిన్స్ ఉపయోగపడతాయి.

రోబోట్ డ్యాన్స్

రోబోలను ఇమిటేట్ చేస్తూ చేసే డ్యాన్సే 'రోబోట్ డ్యాన్స్'. మైఖేల్ జాక్సన్‌తో ఈ డ్యాన్స్ బాగా ప్రాచుర్యంలోకి వచ్చింది. 'డ్యాన్సింగ్ మెషిన్' పాటలో - మైఖేల్, తన సోదరులతో కలిసి 'రోబోట్ డ్యాన్స్' చేశారు. 'బిల్లి జీన్' అనే పాటలో కూడా 'రోబోట్ డ్యాన్స్' చేసి అలరించాడు.


మెల్‌బోర్న్ యూనివర్సిటీలో 'రోబోగాల్స్' అనే బృందం, 318 మంది 'రోబోట్ డ్యాన్స్' చేసి వరల్డ్ రికార్డ్స్‌లో స్థానం పొందారు.

ఔనా!



వాసన పసిగట్టే శక్తి శునకాల కన్నా, చీమలకే ఎక్కువ.

బొమ్మ గీయండి



దారి కనుక్కోండి



రంగులు వేయండి



నవ్వుల్ నవ్వుల్

అప్పారావు : ఏరా! వెళ్లినప్పుడు నాలుగు గంటల్లో విజయవాడ వెళ్లావు కదా! వచ్చేటప్పుడు ఎనిమిది గంటలు పట్టిందేం?

సుబ్బారావు : కారు తయారు చేసిన వెధవ ఎవడో గానీ, ముందుకు వెళ్లడానికి నాలుగు గేర్లు ఇచ్చాడు. వెనక్కి రావడానికి రెండు గేర్లు మాత్రమే ఇచ్చాడు రా!

అప్పారావు : !!!!!!!!!

టంగ్ ట్విస్టర్స్

1. Upper roller lower roller Upper roller lower roller. ..
2. Swan swam over the sea,
   Swim, swan, swim!
   Swan swam back again
   Well swum, swan!
3. I saw a saw that could out saw any other saw I ever saw.

చుక్కలు కలపండి



మీకు తెలుసా?



ప్రపంచంలో రెండు శాతం మందికి మాత్రమే ఆకుపచ్చ రంగు కళ్లు ఉంటాయి.

జవాబులు

జంబ్లింగ్ వర్డ్స్ : 1. WALK 2. KING 3. DUMB 4. MUTE
జంతర్‌మంతర్ : 1. అద్భుతం 2. తక్షణం 3. ఒత్తిడి 4. వికాసం
చెప్పగలరా? : పాయసం

వాన వాన వెల్లువాయె..



సంతాయిపేటలో పొంగిపొర్లుతున్న భీమేశ్వరవాగు



మద్నూర్‌లో జలమయమైన పెసర చేను



కోటగిరిలో పొంగిపొర్లుతున్న వాగు



పొంగిపొర్లుతున్న నల్లవాగు మత్తడి

నిజామాబాద్: నిజామాబాద్, కామారెడ్డి జిల్లాల్లో శని, ఆదివారాల్లో భారీ వర్షం కురిసింది. నిజామాబాద్ జిల్లా వ్యాప్తంగా రెండు రోజులుగా పడుతున్న వర్షాల వల్ల ఎస్సారెస్పీకి వరద ప్రవాహం పెరిగింది. జిల్లాలోని వాగులు, వంకలు పొంగి పొర్లుతున్నాయి. కందకుర్తి వద్ద గోదావరికి వరద పెరిగింది. వరద నీటిలో శివాలయం మునిగిపోయింది. మంజీరాకు వరద పోటెత్తుతోంది. పోచారం ప్రాజెక్టుకు వరద ఉధృతి పెరిగింది. కళ్యాణి ప్రాజెక్టు 3గేట్లను ఎత్తివేశారు. సింగీతం నుంచి వెయ్యి కూసెక్కుల నీటిని విడుదల చేశారు. కౌలాస్ నాలాకు సైతం వరద ఉధృతి పెరిగింది. జిల్లా అంతటా 96.3 మి.మీ. వర్షపాతం నమోదయింది. రాత్రి నుంచి ఎస్సారెస్పీకి వరద ఉధృతి మరింత పెరిగే అవకాశం ఉంది. జిల్లాలో ఎడతెరిపి లేకుండా వర్షం పడుతూనే ఉంది. శని, ఆదివారాల్లో పడిన వర్షాలతో జిల్లాలోని రైతులు ఊరట చెందారు. ఈ వర్షాలకు చిన్న చెరువులు నిండాయి. పెద్ద చెరువుల్లో నీటి మట్టం పెరిగింది. వాగులు, వంకలు పొంగిపోతున్నాయి. జిల్లాలో ఆదివారం అత్యధికంగా రెంజల్ మండలంలో 196 మి.మీ., నవీపేట్ మండలంలో 184 మి.మీ. వర్షం పడింది. కోటగిరిలో 168 మి.మీ. వర్షం పడగా, వర్ని మండలంలో 162 మి.మీ. వర్షం పడింది. రెండు రోజులు ఏకధాటిగా వర్షం పడుతుండడంతో భూగర్భ జలాలు సైతం పెరిగాయి. ఎస్సారెస్పీకి శనివారం రాత్రి నుంచే 5వేల క్యూసెక్కుల వరద నీరు వస్తోంది. మహారాష్ట్రలోని అందూర ప్రాజెక్టు నుంచి 30వేల క్యూసెక్కుల నీరు, బాలేగాం ప్రాజెక్టు నుంచి 2వేల క్యూసెక్కుల నీటిని ఆదివారం మధ్యాహ్నాం వదిలిపెట్టారు. ఈ వరద నీరు ఎస్సారెస్పీకి చేరితే నీటిమట్టం పెరుగుతుందని అధికారులు అంచనా వేస్తున్నారు. మంజీరాకు సైతం వరద ఉధృతి పెరిగింది. రెంజల్ మండలం కందకుర్తి త్రివేణి సంగం వద్ద గోదావరి పోటెత్తుతోంది. ఒడ్డున ఉన్న శివాలయం వరద నీటిలో మునిగిపోయింది. అధికారులు గోదావరి వద్దకు ఎవరినీ వెళ్లనివ్వడంలేదు. ఆర్ధరాత్రి వరకు కందకుర్తి వద్ద ప్రవాహం మరింత పెరిగే అవకాశం ఉంది. జిల్లా అంతటా వరదనీరు భారీగా పొంగుతోంది. ఇదిలా ఉండగా.. ఈ భారీ వర్షాల వల్ల జిల్లాలోని పలు మండలాల్లో పంట పొలాలు జలమయమయ్యాయి. రెండు రోజులపాటు భారీ వర్షం పడడంతో రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. భారీ వర్షాలు పడడం వల్ల ఎండిపోయిన వరి, సోయా, మొక్కజొన్న పంటలకు ఢోకా ఉండదని వారు హర్షం వ్యక్తం చేస్తున్నారు. కామారెడ్డి జిల్లాలో భారీ వర్షం పడడంతో పోచారం ప్రాజెక్టుకు 2వేల క్యూసెక్కుల వరద నీరు వచ్చి చేరుతోంది. ఎల్లారెడ్డి మండలం కళ్యాణి ప్రాజెక్టు మూడు గేట్లను ఎత్తి 3,500 క్యూసెక్కుల నీటిని మంజీరలోకి వదిలారు. వెయ్యి క్యూసెక్కుల నీటిని నిజాంసాగర్ ప్రధాన కాలువలోకి వదిలారు. బాన్సువాడ, వర్ని, బోధన్, కోటగిరి మండలాలలోని వరి పంటకు ఈ నీటిని అందించనున్నారు. చెరువులకు సైతం వదులుతారు. జుక్కల్ మండలంలో కౌలాస్‌నాలాలో ప్రాజెక్టుకు వరద ఉధృతి బాగా పెరిగింది. ఈ ప్రాజెక్టుకు 270 క్యూసెక్కుల వరద నీరు వచ్చి చేరుతోంది. మండలంలోని ఎడ్గీ గ్రామం శివారులోని వాగు వద్ద కల్వర్టు తెగిపోవడంతో రాకపోకలు నిలిచిపోయాయి. సింగీతంకు వరద పోటెత్తుతుండడంతో నిజాంసాగర్ ప్రాజెక్టులోకి నీటిని వదిలారు. తాడ్వాయి మండలం సంగాయిపేట్ వద్ద రోడ్డుపై వాగు పొంగిపొర్లుతోంది. వరద ఉధృతి ఎక్కువగా ఉండడంతో రాకపోకలు నిలిచిపోయాయి. గాంధారి మండలం గుజ్జల తండావద్ద లోకతండాకు చెందిన దేవీసింగ్ శనివారం రాత్రి బైక్‌తో సహా వాగులో కొట్టుకుపోయాడు. ఇప్పటి వరకు అతని ఆచూకీ దొరకలేదు. రిస్కీటీం సైతం ఆయనకోసం ఆదివారం సాయంత్రం వరకు గాలించింది. బైక్ దొరికినా దేవీసింగ్ ఆచూకీ దొరకలేదు. సోమవారం మరోసారి వెతికేందుకు అధికారులు సిద్ధమవుతున్నారు. భారీ వర్షాలతో కొన్నిచోట్ల ప్రజలకు సైతం ఇబ్బందులు ఎదురయ్యాయి. ఈ రెండు జిల్లాలో పడిన వర్షాలవల్ల రైతులకు మేలు జరుగుతుందని వ్యవ సాయ శాఖ అధికారులు తెలిపారు. కోట్ల రూపాయల పంటలను రైతులు నష్టపోకుండా ఉండేవిధంగా ఈ వర్షం కాపాడిందని వారు అభిప్రాయపడుతున్నారు.



జుక్కల్‌లో నీటమునిగిన సోయా పంట



ఎల్లారెడ్డి మండలం జిట్యా తండాలో కూలిన ఇల్లు



మద్నూర్ మార్కెట్ యార్డులో తడిసిన పెసర

విజయవంతమైన 2వ వారం



ASIAN LAKSHMIKALA CINEPRIDE - మూసాపేట్ 11.15,2.30,6.15,9.30
ASIAN GPR MULTIPLEX KUKATPALLY - కూకట్‌పల్లి 10.40,1.30,7.30,10.30
ASIAN అత్తాపూర్ 10.40,1.40,4.20,7.40,10.30
ASIAN RADHIKA కాప్రా 10.30,1.25,7.25,10.30
ASIAN SHIVA GANGA దిల్‌సుఖ్‌నగర్ 11.15,6.00,9.00
ASIAN CINE SQUARE UPPAL - ఉప్పల్ 10.30,1.30,4.40,7.20,10.20
ASIAN SHAH SHAHENSHAH ఎ/సి - చింతల్ 11.15,6.15
PRASADS 10.45,2.30,5.00,7.30,10.30
PVR INORBIT MALL 10.20,1.30,4.40,7.50,11.00
PVR RK COMPLEX బంజారాహిల్స్ - 10.30,7.30,11.00
PVR CENTRAL MALL ఎ/సి - 10.20,1.30,7.50,11.00
PVR FORUM MALL 10.20,11.15,1.30,4.40,7.50,10.20,11.00
INOX GVK 11.15,1.00,4.10,7.25,10.40
INOX MP MALL 10.50,12.55,4.00,7.05,10.10
BIG Cinemas AMEERPET 10.10,4.00,7.10,10.20
BIG Cinemas SHAMEERPET ఎ/సి - 10.50,4.30,7.10,10.30
Cinépolis KUKATPALLY 11.10,1.50,4.30,7.15,10.25
Cinépolis CCPL MALKAJGIRI 10.10,1.15,4.20,7.25,10.30
Cinépolis ATTAPUR 10.40,1.40,4.20,7.40,10.30
TIVOLI SECUNDERABAD ఎ/సి - 1.20,7.00,10.15
Cine Planet కొంపల్లి 10.30,1.30,4.30,7.30,10.20
MIRAJ CINEMAS 11.30,2.30,8.00,11.00
ఇసిఐఎల్ క్రాస్ రోడ్స్ 2.00,6.15,9.00
MULTIPLEX BVK L.B.NAGAR 11.00,4.30,7.30,10.00
ASIAN - హన్మకొండ 10.40,1.40,4.40,7.30,10.25
GEETHA ASIAN - నిజామాబాద్ 10.30,1.30,4.20,7.20,10.30
S2 CINEMAS - వరంగల్ 12.45,3.55,7.05,10.15
SVC ప్రతిమ - కరీంనగర్ 11.00,7.35

శాంతి 70 - నారాయణగూడ
11.15,2.15,6.00,9.00

అర్జున్ - కూకట్‌పల్లి 11.30,2.30,6.30,9.30
రాజధాని కాంప్లెక్స్ - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.00,6.00,9.00
ప్రశాంత్ - సికింద్రాబాద్ 11.00,2.00,6.00,9.00

SVC **మహాలక్ష్మి** కాంప్లెక్స్ - కొత్తపేట
11.15,2.15 PM
రాఘవేంద్ర కాంప్లెక్స్ - మల్కాజ్‌గిరి
11.15,2.15,6.15,9.15
సంపూర్ణ - వనస్థలిపురం
11.15,2.15,6.15,9.15
శ్రీదేవి - రామచంద్రాపురం
11.15,2.15,6.15,9.15
శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట
11.00,2.00,6.00,9.00
నాగేంద్ర - కర్మన్‌ఘాట్
12.00,3.00,7.00,10.00
రాజ్యలక్ష్మి ఎ/సి - ఉప్పల్
11.00,2.00,6.00,9.00
రంగ 70 ఎ/సి - జీడిమెట్ల
11.00,2.00,6.00,9.00
శారద 70 ఎ/సి - కాప్రా
11.00,2.00,6.00,9.00
స్వప్న 70 ఎ/సి - కాటేదాన్
11.15,6.00,9.00
అలంకార్ - లంగర్‌హౌజ్
11.00,2.00,6.00,9.00

సాయిరంగ - మియాపూర్
11.00,2.00,6.00,9.00
సెన్సేషన్ ఇస్నోమ్నియ - ఖైరతాబాద్
11.00,2.00,6.00,9.00
నర్తకి 70 ఎ/సి - అల్వాల్
11.30,2.30,6.30,9.30
ఆరాధన ఎ/సి - తార్నాక
11.00,2.00,6.00,9.00
BR హైటెక్ - మాదాపూర్
11.00,2.00,6.00,9.00
విజేత 70 ఎ/సి - బోరబండ
11.00,2.00,6.00,9.00
సూపర్ ఎ/సి - బాలాపూర్
11.00,2.00,6.00,9.00
రుక్మిణి ఎ/సి - పటాన్‌చెరు
11.00,2.00,6.00,9.00
సంతోష్ - ఇబ్రహీంపట్నం
11.00,2.00,6.00,9.00
శ్రీప్రేమ ఎ/సి - తుక్కుగూడ
11.00,2.00,6.00,9.00

ఈ నెల 25న బ్రహ్మాండమైన విడుదల



PRASADS మల్టీప్లెక్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్
PVR ఇన్ ఆర్బిట్‌మాల్ - మాదాపూర్
PVR ఆర్.కె. కాంప్లెక్స్ - బంజారాహిల్స్
PVR సెంట్రల్ మాల్ - పంజాగుట్ట
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి
INOX జి.వి.కె. మాల్ - బంజారాహిల్స్
INOX ఎం.పి మాల్ - కాచిగూడ
BIG Cinemas బిగ్‌సినిమాస్ - అమీర్‌పేట్
BIG Cinemas లియోనియో - శామీర్‌పేట్
Cinépolis మంజీరా మాల్ - కూకట్‌పల్లి
Cinépolis CCPL ఎ/సి - మల్కాజ్‌గిరి
Cinépolis మంత్రామాల్ - అత్తాపూర్
TIVOLI కాంప్లెక్స్ ఎ/సి - సికింద్రాబాద్
Cine Planet మల్టీప్లెక్స్ ఎ/సి - కొంపల్లి
MIRAJ మీరజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్
ASIAN సినీస్క్వేర్ ఎ/సి - ఉప్పల్
ASIAN లక్ష్మీకళ ఎ/సి - మూసాపేట్
ASIAN జిపిఆర్ ఎ/సి - కూకట్‌పల్లి
ASIAN ఎంక్యూబ్ ఎ/సి - అత్తాపూర్
ASIAN RADHIKA రాధిక ఎ/సి - కాప్రా
ASIAN శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
Cinetown సినీటౌన్ ఎ/సి - మియాపూర్
MULTIPLEX BVK విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
ASIAN షా షహెన్‌షా ఎ/సి చింతల్
ASIAN శ్రీదేవిమాల్ - హన్మకొండ
GEETHA ASIAN ఉషాప్రసాద్ - నిజామాబాద్
INDRA CINEMAS స్వప్నమాల్ ఎ/సి - బీదర్
మరియు మీ అభిమాన థియేటర్లలో

నేడే చూడండి



తెలుగు వెర్షన్

సప్తగిరి 70 ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్
11.00,2.00,6.00,9.00

శ్రీక్రిష్ణ - మహబూబ్‌నగర్ | తిరుమల - కరీంనగర్ | ఆదిత్య 70 ఎంఎం - ఖమ్మం

ఇంగ్లీష్ వెర్షన్

తారకరామ 70 ఎంఎం ఎ/సి - కాచిగూడ
11.00,2.00,6.00,9.00

ప్రసాద్ మల్టీప్లెక్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్ 10.45,1.00,3.15,5.30,11.00
పివిఆర్ ఫోరంమాల్ - కూకట్‌పల్లి 11.00,1.35,2.55,4.50,7.45,10.40
పివిఆర్ సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 11.10,1.40,5.00,10.20
పివిఆర్ ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్ 10.30,2.25,7.40,10.30
పివిఆర్ ఆర్.కె కాంప్లెక్స్ - బంజారాహిల్స్ 1.35 & 8.00PM
ఐనాక్స్ జివికె మాల్ - బంజారాహిల్స్ 10.35,2.10,5.30,7.45,11.00
ఐనాక్స్ ఎంపి మాల్ - కాచిగూడ 10.20,3.05,8.00,10.20
సినీపోలీస్ మంజీరామాల్ - కూకట్‌పల్లి 11.30,2.10,4.55,7.40,10.20
సినీపోలీస్ మంత్రమాల్ - అంత్తాపూర్ 11.40,2.00,4.55,7.25,9.45
సినీపోలీస్ సిసిపిఎల్ - మల్కాజ్‌గిరి 12.00,2.20,4.55,7.50,9.50
బిగ్‌సినిమాస్ - అమీర్‌పేట 11.30,5.00,10.50PM
బిగ్‌సినిమాస్ లియోనియో - శామీర్‌పేట్ 12.00,5.20,10.40PM
మీరజ్ శాలినీశివాని - దిల్‌సుఖ్‌నగర్ 5.10,7.50,10.30PM
సినీప్లానెట్ ఎ/సి - కొంపల్లి 11.00AM & 10.25PM
సినీటౌన్ ఎ/సి - మియాపూర్ 11.30AM & 6.30PM
టివోలి సినిమాస్ - సికింద్రాబాద్ 11.00AM & 4.30PM
ఏషియన్ ఎంక్యూబ్ - అత్తాపూర్ 11.00AM & 7.45PM
ఏషియన్ సినీస్క్వేర్ ఎ/సి - ఉప్పల్ 1.50 & 10.40PM
ఏషియన్ లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట 2.30 & 9.20PM
ఏషియన్ శ్రీదేవి మాల్ - హన్మకొండ
ఏషియన్ గీతా ఉషాప్రసాద్ - నిజామాబాద్
ఎస్2 సినిమాస్ మల్టీప్లెక్స్ - వరంగల్

హిందీ వెర్షన్:

సంతోష్ 70 ఎంఎం - అబిడ్స్ 11.30,2.30,6.15,9.15
శ్రీరామా ఎ/సి - బహదూర్‌పుర 11.30,2.30,6.00,9.00

ఇంద్ర స్వప్న మాల్ - బీదర్ | ముక్తా ఎ2 సినిమాస్ - గుల్బర్గా | శెట్టి మల్టీప్లెక్స్ - గుల్బర్గా | మీరా సినిమా - గుల్బర్గా

A WARNER BROS. PICTURES RELEASE

హలో..హలో..

కమ్మర్‌పల్లి మండల అధికారుల ఫోన్ నెంబర్లు

ఎంపీడీవో	9989050835	ఏపీఎం	8790990172	ఏఈ ట్రాన్స్‌కో	9440811640
తహసీల్దార్	9491036906	ఏపీవో	7095510115	ఏవో	7288894583
ఈవోపీఆర్డీ	8333852397	ఎంఈవో	7396245978	ఉ.తహసీల్దార్	9721824174
ఎస్సై	9440795458	ఏఈపీఆర్	9848423005	కస్తూర్బా స్కూల్ ప్రత్యేకాధికారి	9493548697
ఎఫ్ఆర్‌వో	7382633362	ఏఈ ఇరిగేషన్	9704917669		

ఇంటర్వ్యూ

రూ.24 కోట్ల 24 లక్షల రుణాలు ఇవ్వడమే లక్ష్యం



పద్మయ్య, ఐకేపీ, ఏపీఎం, భీమ్‌గల్

ఆంధ్రజ్యోతి: ఈ యేడాది రుణాలు ఇచ్చేందుకు నిర్ధేశించుకున్న లక్ష్యం ఎంత ?

ఏపీఎం: మొత్తం సంఘాలకు రూ.24 కోట్ల 25 లక్షల రుణాలు ఇవ్వడమే ఈ యేడాది లక్ష్యంగా పెట్టుకున్నాం. ఇప్పటి వరకు రూ.5 కోట్ల రుపాయల రుణాలు ఇచ్చాం. మహిళా సంఘాలు ఆదాయాభివృద్ధి చేసుకుని కుటుంబాలను అభివృద్ధి చేసుకునేందుకే ప్రభుత్వం కృషి చేస్తుంది. ఈ అవకాశాన్ని మహిళలు సద్వినియోగం పర్చుకోవాలి.

ఆంధ్రజ్యోతి: భీమ్‌గల్ మండలంలో ఎన్ని మహిళా సంఘాలు ఉన్నాయి. ?

ఏపీఎం: మండలంలోని 18 గ్రామ పంచాయతీ పరిధిలో 1395 మహిళా సంఘాలు ఉన్నాయి.

ఆంధ్రజ్యోతి: గ్రామ సంఘాలు ఎన్ని ఉన్నాయి, వీటిలో ఎన్ని మహిళా సంఘాలు సక్రమంగా నడుస్తున్నాయి?

ఏపీఎం: మండలంలో 45 గ్రామ సంఘాలు ఉన్నాయి. మండలంలోని అటవీ ప్రాంతాల్లో గల దేవక్కపేట, రహత్‌నగర్, కారెపల్లి, తాలపల్లిలకు చెందిన 150 మహిళా సంఘాలు సక్రమంగా నడవడం లేదు. మిగతా 1220 సంఘాలు కొనసాగుతున్నాయి.

ఆంధ్రజ్యోతి: ఇప్పటి వరకు ఎన్ని సంఘాలకు ఎన్ని రుణాలను ఇచ్చారు?

ఏపీఎం: 2016-17 సంవత్సరానికి రూ.14 కోట్ల 55 లక్షల రుణాలు ఇచ్చాం. రూ.5 కోట్ల 56 లక్షల స్త్రీనిధి రుణాలు ఇప్పించాం.

ఆంధ్రజ్యోతి: అన్ని సంఘాల వారు రుణాలు సక్రమంగా చెల్లిస్తున్నారా ?

ఏపీఎం: బ్యాంకు లింకేజీ ద్వారా తీసుకున్న రుణాలను సక్రమంగా చెల్లిస్తున్నారు. కేవలం దేవక్కపేట, రహత్‌నగర్, కారెపల్లి, తాళ్లపల్లి గ్రామాలకు చెందిన తీసుకున్న రుణాలను సకాలంలో చెల్లించడం లేదు.

-భీమ్‌గల్

లెన్స్ స్టోరీ

దుర్గంధంగా మారిన బస్టాండ్



మండల కేంద్రంలో గల కొత్త బస్టాండ్ చెత్తా చెదారం పేరుకుపోయి మురికి నీరు నిండి దుర్గంధం వెదజల్లుతోంది. చుట్టూ పక్కల గృహాల నుంచి, డ్రైనేజీ నుంచి వస్తున్న మురికి నీరు నేరుగా బస్టాండ్‌లోని రావడంతో బస్టాండ్ ప్రాంగణం మురికి నీటితో, చెత్తచెదారంతో అధ్వానంగా మారింది. అధికారులు వెంటనే స్పందించి డ్రైనేజీ మురికి నీటిని బస్టాండ్‌లోని రాకుండా చర్యలు తీసుకోవాలని ఆ ప్రాంత ప్రజలు కోరుతున్నారు. -భీమ్‌గల్

భీమ్‌గల్‌లో లక్ష్యాన్ని చేరిన హరితహారం

● ఏపుగా పెరిగిన మొక్కలు ● ఆదర్శంగా నిలుస్తున్న భీమ్‌గల్

ఆదర్శం..



.. ఎర్రచందనం చెట్లు



భీమ్‌గల్‌లో ఏపుగా పెరిగిన టేకు మొక్కలు

భీమ్‌గల్: రాష్ట్ర ప్రభత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న హరితహారం కార్యక్రమం భీమ్‌గల్‌లో విజయవంతం కావడంతో పాటు మూడేళ్లగా నాటిన మొక్కలు ఏపుగా పెరిగి ఆహ్లాదాన్ని కల్గిస్తున్నాయి. భీమ్‌గల్ మండల కేంద్రం పరిసరాల్లోని ఆయా కులసంఘాల భూములు వృథాగా ఉండడంతో వాటిలోనే అధికారులు మొక్కలు నాటాలని నిర్ణయించుకుని హరితహారం మొక్కలను నాటించారు. వీటిలో అధికశాతం టేకు, ఎర్రచందనం మొక్కలే నాటారు. సంరక్షణ కోసం ప్రభుత్వం మొక్కకు రూ.5ల చొప్పున నిధులు కూడా ఇచ్చింది. చెన్న చెరువు కింద 12 ఎకరాల్లో 10 వేల టేకు మొక్కల్ని రెండేళ్ల కితం నాటగా ప్రస్తుతం అవి ఏపుగా పెరిగాయి. ఈ ఏడాది వాటి సంరక్షణ బాధ్యతను ఆస్థల యజమానులకే అప్పగించారు. అదేవిధంగా భీమ్‌గల్ కస్తూర్బా పాఠశాల వెనుక అడ్డగుట్టను అనుకుని ఉన్న 8 ఎకరాల్లో గత ఏడాది నాటిన 4 వేల ఆరువందల ఎర్రచందనం మొక్కలు బాగా నాటుకుని అన్ని చెట్లు ఏపుగా పెరిగాయి. మోతె రాజేశ్వర స్వామి ఆలయం ఎదురుగా జెండాదుబ్బ వద్ద ఉన్న రైతులకు చెందిన భూమిలో 10 వేల టేకు మొక్కలు వివిధ స్థాయిలో ఉన్నాయి. ఇవే కాకుండా అడ్డ గుట్ట చేను 4 ఎకరాల్లో 2వేల మొక్కలు జూనియర్ కళాశాల ఆవరణలో 2వేల మొక్కలు, పోలాల గట్ల వెంట నాటిన టేకు మొక్కలు గతేడాది నాటగా ఇవన్నీ సంరక్షించబడ్డాయి. ప్రభుత్వం నిర్ధేశించిన మొక్కలతో పాటు అదనంగా వచ్చిన మామిడి మొక్కలు కూడా తోటల్లో నాటారు. భీమ్‌గల్‌కు పలుమార్లు అప్పటి కలెక్టర్ యోగితారాణా వచ్చినా ప్రతీసారి వీటిని పరిశీలించి ఆయా సంఘాల వారికి వాటి సంరక్షణపై సూచనలు చేసి వెళ్లేవారు. ఇక్కడి మొక్కల్ని, రాష్ట్ర పరిశీలన బృందంతో పాటు సెంట్రల్ టీం కూడా పరిశీలించారు. నాటడమే గాక సంరక్షించడంతో గతేడాది హరితహారం కార్యాలయంలో ఇక్కడి ఇన్‌చార్జి స ర్పంచ్ మల్లెల లక్ష్మణ్‌ను ఈజీఎస్ ఫీల్డ్ అసిస్టెంట్ బోదిరె నర్సయ్యకు ప్రశంసపత్రం , మెమెంటోతో కలెక్టర్ సన్మానించారు.

ఎప్పటికప్పుడు మొక్కలను సంరక్షించాం...



పట్టణ శివారులో హరితహారంలో భాగంగా నాటిన టేకు, ఎర్రచందనం మొక్కలు ఎప్పటికప్పుడు పరిశీలించి, నీటిని పోస్తూ సంరక్షించాం. అధికారులు ఇచ్చిన సూచనలు మేరకు ఏపుగా పెరిగినా చెట్ల బాధ్యతను ఆయా సంఘాల వారికి అప్పజెప్పాం. ఈజీఎస్ కూలీల సహకారం, ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు హరి తహారం విజయవంతం కోసం కృషి చేశాం. అప్పటి కలెక్టర్ యోగితారాణా మొక్కలని చాలాసార్లు పరిశీలించి ఉత్తమ అవార్డును అందజేశారు.

బొదిరె నర్సయ్య, ఫీల్డ్ అసిస్టెంట్

అంధకారంలో భీమ్‌గల్

భీమ్‌గల్ : మండల కేంద్రంలో శనివారం రాత్రి నుంచి విద్యుత్ సరఫరా అంతరాయం ఏర్పడి రాత్రంతా పట్టణం అంధకార మయంగా మారింది. ఆదివారం ఉదయం 11 గంటల వరకు విద్యుత్ సరఫరా కాకపోవడంతో గ్రామ కమిటీ ఆధ్వర్యంలో సబ్ స్టేషన్‌కు వెళ్లి కమిటీ సభ్యులు ఏఈని కలిసి సమస్య వివరించారు. వెంటనే విద్యుత్ సరఫరా ఇవ్వాలని విద్యుత్ లేకపోవడం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఏఈకి వివరించారు. దీంతో స్పందించిన ఏఈ శ్రీనివాస్ సబ్‌స్టేషన్‌లో సీటీ ట్రాన్స్‌ఫార్మర్ పేలిపోవడం వల్ల అంతరాయం ఏర్పడిందని వివరించారు. రాత్రంతా వర్షం కారణంగా మరమ్మతులు చేయలేకపోయా మని మధ్యాహ్నం వరకు మరమ్మతులు పూర్తవుతాయని పేర్కొన్నారు. విద్యుత్ అంతరాయం లేకుండా చర్యలు తీసుకుంటామని ఎఈ హామీ ఇచ్చారు. .



ట్రాన్స్‌కో ఏఈతో మాట్లాడుతున్న వీడీసీ సభ్యులు

'ఈ విద్యా సంవత్సరంలోనే సెమిస్టర్ విధానం అమలు'

భీమ్‌గల్ : విజ్ఞానంతో పాటు ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకునేలా తమ విద్యార్థులకు సౌకర్యంగా ఉండేలా అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం ఈ యేడాది నుంచి సెమిస్టర్ విధానాన్ని అమలు చేస్తుందని భీమ్‌గల్ ప్రభుత్వ జూనియర్ కళాశాల అధ్యాయన కేంద్రం కో-ఆర్డినేటర్ ఏ, చిరంజీవి తెలిపారు. నూతన విధానం విద్యార్థులకు ఎంతో సౌకర్యంగా ఉంటుందని తెలిపారు. ఆదివారం అధ్యాయన కేంద్రానికి చెందిన అకాడమిక్ కౌన్సిలర్‌లకు ఛాయిస్ బెస్టు క్రెడిట్ సిస్టమ్‌పై అవగాహన కల్పించారు. అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం సీబీసీఎస్ విధానానికి శ్రీకారం చుట్టిందని తెలిపారు. ఈ విధానం ద్వారా ఉపాధి అవకాశాల మెరుగుకు దోహద పడుతాయని తెలిపారు. విద్యార్థుల ప్రయోజనాలను కాపాడడం, సబ్జెక్టుల ఎంపికలో విద్యార్థికి సంపూర్ణ స్వేచ్ఛ, సెమిస్టర్ విధానం వల్ల సిలబస్ భారం తగ్గడం జరుగుతుందన్నారు. అలాగే ఏడాదికి బదులు ఆరు నెలలకోసారి పరీక్షకు హాజరయ్యే సిలబస్ లోతుగా అధ్యాయనం చేసే అవకాశం విద్యావిషయాలతో పాటు నైపుణ్యాల అభివృద్ధి జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో ఎకాడమిక్ కౌన్సిలర్‌లు వీరారెడ్డి, శ్రీనివాస్, శ్రీనివాస్‌గౌడ్, అరుణ, గంగస్వామి, శేఖర్, బద్రుద్దిన్ ఉన్నారు.



మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ చిరంజీవి

గణేష్ ఉత్సవాల సందర్భంగా జిల్లా సరిహద్దు వద్ద చెక్‌పోస్టు ఏర్పాటు



జిల్లా సరిహద్దు వద్ద వాహనాలు తనిఖీ చేస్తున్న ఎస్సై వెంకటేశ్వర్లు, సిబ్బంది

మెండోర: గణేష్, బక్రీద్ ఉత్సవాలను పురస్కరించుకొని నిజామాబాద్, నిర్మల్ సరిహద్దు వద్ద ఆదివారం చెక్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎస్సై వెంకటేశ్వర్లు మాట్లాడుతూ గణేష్, బక్రీద్ ఉత్సవాలు ప్రారంభమవుతున్నందునా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా జిల్లా సరిహద్దు వద్ద ప్రతి వాహనాన్ని క్షుణంగా తనిఖీ చేస్తున్నామన్నారు. వాహనానికి సంబంధించి పత్రాలు లేకుంటే జరిమానాలు విధిస్తున్నట్లు తెలిపారు. చెక్ పోస్ట్ వద్ద పోలీస్ సిబ్బంది కనకయ్య, రాజేశ్వర్, శేఖర్ గౌడ్, ఓప్రకాశ్ తదితరులు ఉన్నారు.

సెన్సార్ బోర్డు సభ్యుడిని అభినందించిన తెలుగు యువత నాయకులు



వేణుగోపాల్ యాదవ్‌ను అభినందిస్తున్న తెలుగు యువత నాయకులు

భీమ్‌గల్ : సినీ పరిశ్రమ సెన్సార్ బోర్డు సభ్యుడిగా ఎంపికయిన వేణుగోపాల్ యాదవ్‌ను జిల్లా యువత ఉపాధ్యక్షుడు కర్కగంగారెడ్డి అభినందించారు. జిల్లాలో తెలుగుదేశం పార్టీ అనుబంధ సంస్థ తెలుగు యువతను బలోపేతం చేసిన వేణుగోపాల్ యాదవ్ సెన్సార్ బోర్డు సభ్యుడి స్థాయికి ఎదగడం అభినంధనీయమన్నారు. ఆదివారం హైదరాబాద్‌లో ఆయనను కలిసిన కర్కగంగారెడ్డి అభినందించారు. భవిష్యత్తులో మరిన్ని పదవులు పొంది పార్టీ బలోపేతం కోస కృషి చేయాలని కోరారు.

హలో..హలో..

వేల్పూర్ మండల అధికారుల ఫోన్ నెంబర్లు

ఎంపీడీవో	7095510983	ఏపీఎం	8790990142	మం.పశువైద్యాధికారి	9603625163
తహసీల్దార్	9491036905	పీహెచ్‌సీ డాక్టర్	9440795469	ఈజీఎస్‌ఏపీవో	7095510130
ఈవోపీఆర్డీ	9347356708	ఎంఈవో	8341146834	ట్రాన్స్‌కో ఈవో	9440811636
ఎస్సై	9440795469	ఐకేపీ ఏపీఎం	8790990142	ఆర్‌డబ్ల్యూఎస్ ఈవో	8885553302
వ్యవసాయాధికారి	7288894585	ఇరిగేషన్ ఏవో	9701367502		

భక్తి శ్రద్ధలతో గ్రామ దేవతలకు జలాభిషేకం



మోర్తాడ్‌లో బోనాలతో ఊరేగింపుగా వెళ్తున్న మహిళలు

మోర్తాడ్: మండలంలోని పాలెం మోర్తాడ్ గ్రామాల్లో ఆదివారం వర్షాల కోసం మహిళలు బోనాలతో ఊరేగింపు నిర్వహించి గ్రామదేశతలకు జలాభిషేకం నిర్వహించారు. పాడి పంటలతో,ఆయురారోగ్యాలతో చల్లంగా ఉంచమ్మా అంటూ ప్రత్యేక పూజలు చేసి నైవేద్యం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు.

'జాగృతిని గ్రామ గ్రామాన విస్తరింపజేయాలి'



నియామక పత్రాన్ని అందజేస్తున్న జాగృతి జిల్లా అధ్యక్షుడు రెహన్ అహ్మద్

బాల్కొండ: తెలంగాణ జాగృతిని ప్రతి గ్రామ గ్రామాన విస్తరింపజేయాలని తెలంగాణ జాగృతి జిల్లా అధ్యక్షుడు రెహన్ అహ్మద్ అన్నారు. ఆదివారం బాల్కొండ మండల కేంద్రంలో మండల నూతన జాగృతి అధ్యక్షులకు ఆయన నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వం చేపడుతున్న పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి పథకాలు పూర్తి స్థాయిలో అమలయ్యే విధంగా చూడాలన్నారు. అదే విధంగా జాగృతి ఆధ్వర్యంలో చేపట్టే నిరుద్యోగుల స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్‌ను జాగృతి శ్రేణులు గ్రామాల్లోకి తీసుకువెళ్లి ప్రచారం చేయాలని తెలిపారు. ప్రభుత్వ పథకాల అమలు, జాగృతి బలోపేతం కోసం ఎంపీ కవిత ఆదేశాలతో మండల నూతన కమిటీలను ఏర్పాటు చేస్తున్నామన్నారు. బాల్కొండ పబ్బ రాజేష్, కమ్మర్‌పల్లి సతీష్, మోర్తాడ్ అజయ్, మెండోరా ఫాదక్, భీమ్‌గల్ సురేష్, వేల్పూర్ మహేష్ గుప్తా, ఏర్గట్ల శివ, బాల్కొండ నియోజకవర్గ కో-కన్వీనర్ జగదీష్, బాల్కొండ పట్టణ శాఖ అధ్యక్షుడు బషీర్ అన్సారీ, కో కన్వీనర్ నిసన్‌ను నియమించారు. ఈ కార్యక్రమంలో బాల్కొండ నియోజకవర్గ యూత్ కన్వీనర్ అరీఫ్, జిల్లా యూత్ కో కన్వీనర్ హరీష్, బోధన్ పట్టణ కన్వీనర్‌అఫ్రోజ్ తదితరులు పాల్గొన్నారు.

కమ్మర్‌పల్లిలో 6 సెంటిమీటర్ల వర్షం



వర్షపు నీటిలో కమ్మర్‌పల్లి బస్టాండ్

కమ్మర్‌పల్లి: మండలంలోని పలు గ్రామాలలో శనివారం ఉదయం నుంచి ఆదివారం ఉదయం వరకు 63.8 మిల్లీమీటర్ల(సెంటిమీటర్లు) వర్షం కురిసింది. ఉదయం నుంచి మబ్బులు కమ్ముకుని ముసురు పట్టుకుంది. ముసురుతో జనజీ వనానికి కాసింత ఇబ్బందులు ఎదురైనప్పటికీ వర్షంతో ఓ వైపు ప్రజలు, మరో వైపు రైతులు పులకించిపోయారు. ఆదివారం సైతం ఆకాశం మెఘామృతమై ఉండి చిరుజల్లులు కురిశాయి. ముసురు(భారీ)వర్షంతో కమ్మర్‌పల్లి మండలకేంద్రంలోని బస్టాండ్ ప్రాంగణం జలమయమమైంది. దీంతో ప్రయాణికులు బస్సులు ఎక్కేందుకు సర్కస్ ఫీట్లు తప్పలేదు.

మండలంలో ప్రశాంతంగా ఎన్‌ఐవోఎస్ పరీక్షలు



కోనాసముందర్ సెంటర్లో ఎన్‌ఐవోఎస్ పరీక్షలు రాస్తున్న అభ్యాసకులు



కొత్తపల్లిలో పరీక్ష రాస్తున్న వయోజనులు

కమ్మర్‌పల్లి: మండలంలో ఆదివారం ఎన్‌ఐవోఎస్ (జాతీయ సార్వత్రిక ప్రాథమిక అక్షరాస్యత పరీక్షలు) ప్రశాంతగా జరిగాయి. ఈ సందర్భంగా మండలంలోని కమ్మర్‌పల్లి, ఉప్లూర్, హసాకొత్తూర్ బషీరాబాద్, కోనాసముందర్ గ్రామాల్లో జరిగిన ఎన్‌ఐవోఎస్ పరీక్షలకు వందమంది అభ్యాసకులు పరీక్షలకు హాజరుకావాల్సి ఉండగా ఆదివారం నిర్వహించిన పరీక్షలకు 88 మంది మహిళలు, 8 మంది పురుషులు (మొత్తం 96 మంది)హాజరైనట్లు మండల సాక్షరాభారత్ మండల కో-ఆర్డినేటర్ ఎండి సాజీత్ తెలిపారు. కోనాసముందర్‌లో పరీక్షల నిర్వహనను సర్పంచ్ అంజమ్మ పర్యవేక్షించారు.

బాల్కొండలో..

బాల్కొండ: సాక్షర భారత్ ఆధ్వర్యంలో బాల్కొండ, ముప్కాల్, మెండోర మండలాల్లోని వివిధ గ్రామాల్లో ఆదివారం చేపట్టిన ఎన్‌ఐవోఎస్ పరీక్షలు విజయవంతమయ్యాయి. బాల్కొండ, కిసాన్‌నగర్, నల్లూర్, నాగంపేట్, కొత్తపల్లి, దూదిగాం, మెండోర గ్రామ పంచాయతీల్లో ఒక్కో గ్రామ పంచాయతీకి 20 చొప్పున వయోజనులు పరీక్షలు రాయాలని లక్ష్యం ఉండగా, 140 మంది వయోజనులు పరీక్షలకు హాజరయ్యారు. ఈసందర్భంగా పరీక్షల నిర్వహణను మండల కో-ఆర్డినేటర్ శ్రీనివాస్ పరిశీలించారు.

మోర్తాడ్‌లో..

మోర్తాడ్: మండలంలోని సాక్షారభారత్, నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఓపెన్ స్కూల్ ఆధ్వర్యంలో సెంటర్‌లలో ఆదివారం పరీక్షలు నిర్వహించారు. నూతన అక్షరాస్యులు బడి మధ్యలో మానివేసిన వారు వారికి పరీక్షలు నిర్వహించారు. మండల టార్గెట్ వంద మంది కాగా 92 మంది పరీక్షకు హాజరయ్యారు. ఇం దులో 86 మంది మహిళలు 6 గురు పురుషులు పరీక్షలకు హాజరయ్యారు. వీరికి 3 నెలల్లో సర్టిఫికెట్‌లు అందజేయనున్నట్లు మండల కో-ఆర్డినేటర్ ప్రసాద్ గౌడ్ తెలిపారు. మండలంలోని మోర్తాడ్ వడ్యాట్, గుమ్మిర్యాల్, తడపాకల్ కేంద్రాలను ఆయన పర్యవేక్షించారు.



మోర్తాడ్‌లో సాక్షార భారత్ సెంటర్‌లో పరీక్షలు రాస్తున్న మహిళలు

ఘనంగా రాజీవ్‌గాంధీ జయంతి వేడుకలు

కమ్మర్‌పల్లి: దివంగత ప్రధాని రాజీవ్‌గాంధీ జయంతి వేడుకలను కమ్మర్‌పల్లి మండల కాంగ్రెస్ నాయకులు ఆదివారం ఘనంగా నిర్వహించారు. కమ్మర్‌పల్లిలోని రాజీవ్‌గాంధీ విగ్రహానికి డీసీసీ ప్రధాన కార్యదర్శి సుంకెట రవి, కార్యదర్శి యెనుగందుల శైలేందర్, మండల పార్టీ అధ్యక్షుడు తిప్పిరెడ్డి శ్రీనివాస్, పట్టణ అధ్యక్షుడు నిమ్మరాజేంద్రప్రసాద్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు బద్దం రాజేశ్వర్, నూకల బుచ్చిమల్లయ్య, ఈర్నాల గంగాధర్, లంబాడి రాములు నాయక్, అబ్దుల్ ఖాదర్,కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

'రాజీవ్ ఆశయాలు యువతకు స్ఫూర్తిదాయకం'

మోర్తాడ్: దివంగత మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ ఆశయాలు యువతకు ఆదర్శప్రాయమని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎమ్‌ఏ అజీజ్ అన్నారు. ఆది వారం రాజీవ్ గాంధీ జయంతిని పురస్కరించుకొని మోర్తాడ్‌లో కేక్ కట్ చేశారు. అనంతరం ఆసుపత్రిలో, మదర్సా పాఠశాలలో కూడా విద్యార్థులకు పండ్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల మైనార్టీ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు జావిద్, కాంగ్రెస్ నాయకులు శివలింగు శ్రీనివాస్, నసీర్, మోత్కు భూమన్న, రాకేష్, నరేష్, వడ్ల నర్సయ్య, యువజన కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

కేజీబీవీ పాఠశాలలో ఉపాధ్యాయులకు దరఖాస్తుల ఆహ్వానం

ఏర్గట్ల: మండల కేంద్రంలోని కస్తూర్బా గురుకుల బాలికల పాఠశాలలో హిందీ, ఇంగ్లీష్, గణితం బోధించుటకు అర్హులైన వారు దరఖాస్తులు చేసుకోవాలని మండల విద్యాధికారి బక్కూరి రాజేశ్వర్ తెలిపారు. వీరిని తాత్కాలిక పద్ధతిన నియామకం జరుగుతుందని ఉపాధ్యాయుడికి రూ. 5 వేల వేతనం ఇవ్వబడుతుందని తెలిపారు. ఆసక్తి గల మహిళా అభ్యర్థినులు ఈ నెల 22న సాయంత్రం 5 గంటల వరకు మోర్తాడ్‌లోని ఎమ్మార్సీ నందు, ఏర్గట్లలోని కేజిబీవి పాఠశాలలో దరఖాస్తులు చేసుకోవాలని ఆయన కోరారు.

బాధిత కుటుంబానికి చేయూత



బాధిత కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం అందజేస్తున్న దశ్యం

కమ్మర్‌పల్లి: మండలంలోని కోనాసముందర్ గ్రామానికి చెందిన కస్తూరి రమేష్ మరణించడంతో ఆయన కుటుంబానికి గ్రామంలోని చేయూత స్వచ్ఛంద సంస్థ రూ.10 వేల ఆర్థిక అందజేశారు. రమేష్ ఇటివల అనారోగ్యంతో మరణించగా కుటుంబ పెద్దను కోల్పోయి ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న కటుంబానికి తమ వంతు ఆసరా కల్పించాడానికి ఈ సంస్థ పెద్ద మనసుతో ముందుకు వచ్చి తమవంతు చేయూత నందించారు. ఈ కార్యక్రమంలో చేయూత స్వచ్ఛంద సంస్థ సభ్యులు దాత్రిక శ్రీనివాస్, రాజు, ముకేష్, శ్రీనివాస్, గెపు రాజు, నరేష్, మోహన్, అనుదీప్ తధితరులు పాల్గొన్నారు.

అనాథ పిల్లలకు 10 వేల ఆర్థిక సహాయం అందజేత



అనాథ పిల్లలతో మాట్లాడుతున్న సునీల్‌రెడ్డి

కమ్మర్‌పల్లి: గతంలో తండ్రి హత్యకుగురై, ఇటీవలే తల్లి ఆత్మహత్య చేసుకోగా అనాథలైన ముగ్గురు పిల్లలకు టీఆర్‌ఎస్ నాయకుడు ముత్యాల సునీల్‌రెడ్డి ఆదివారం వారి పాలన, పోషన నిమిత్తం ప్రసుతం సంరక్షిస్తున్న పెద్దనాన్న రాములుకు రూ.10 వేలు ఆర్థిక సహాయం అందజేశారు. మండలకేంద్రంలో శివారులోని గాంధీనగర్ కాలనికి చెందిన విబూది అశోక్‌ను గతంలో కొందరు హత్యచేయగా ముగ్గురు పిల్లలు జ్యోతి, కృష్ణ, అశోక్‌లతో తల్లి శోభ కాలనీలో ఉంటుంది అయితే ఆర్థిక ఇబ్బందుల కారణంగా శోభ గత నెల 28న పాడుబడిన బావిలో దూకి బలవన్మరణానికి పూనుకుంది దీంతో ముగ్గురు పిల్లలు అనాథలయ్యారు. విషయం తెలుసుకున్న సునీల్‌రెడ్డి ఆదివారం ఆర్థిక సహాయం అందజేశారు. పిల్లలు ప్రస్తుతం నాగాపూర్ ప్రాథమిక పాఠశాలలో చదువుతుండగా క్రమం తప్పకుండా పాఠశాలకు పంపాలని పిల్లలను జాగ్రత్తగా చూసుకోవాలని సూచించారు. నాగాపూర్ మాజీ సర్పంచ్ నర్సయ్య, లక్ష్మణ్‌లున్నారు.

ఈనెల 24న
బ్రహ్మాండమైన విడుదల



సంధ్య
70 ఎంఎం ఎ/సి
ఆర్.టి.సి క్రాస్ రోడ్స్

PRASADS మల్టీప్లెక్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్	T ఎ/సి - ఇ.సి.ఐ.ఎల్ క్రాస్ రోడ్
PVR ఇన్ ఆర్బిట్‌మాల్ - మాదాపూర్	ASIAN సినీస్క్వేర్ ఎ/సి - ఉప్పల్
PVR ఆర్.కె. కాంప్లెక్స్ - బంజారాహిల్స్	లక్ష్మీకళ ఎ/సి - మూసాపేట్
PVR సెంట్రల్ మాల్ - పంజాగుట్ట	ASIAN జిపిఆర్ ఎ/సి - కూకట్‌పల్లి
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి	ASIAN ఎంక్యూబ్ ఎ/సి - అత్తాపూర్
INOX జి.వి.కె. మాల్ - బంజారాహిల్స్	ASIAN RADHIKA రాధిక ఎ/సి - కాప్రా
INOX ఎం.పి మాల్ - కాచిగూడ	ASIAN శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
BIG Cinemas బిగ్‌సినిమాస్ - అమీర్‌పేట్	Cinetown సినీటౌన్ ఎ/సి - మియాపూర్
BIG Cinemas లియోనియో - శామీర్‌పేట్	MULTIPLEX BVK విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
Cinépolis మంజీరా మాల్ - కూకట్‌పల్లి	ASIAN షా షహెన్‌షా ఎ/సి చింతల్
Cinépolis CCPL ఎ/సి - మల్కాజ్‌గిరి	ASIAN శ్రీదేవిమాల్ - హన్మకొండ
Cinépolis మంత్రామాల్ - అత్తాపూర్	GEETHA ASIAN ఉషాప్రసాద్ - నిజామాబాద్
TIVOLI కాంప్లెక్స్ ఎ/సి - సికింద్రాబాద్	SVC ప్రతిమ ఎ/సి - కరీంనగర్
Cine Planet మల్టీప్లెక్స్ ఎ/సి - కొంపల్లి	ఎస్2 సినిమాస్ - వరంగల్
MIRAJ మీరజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్	

మరియు మీ అభిమాన థియేటర్లలో

విజయవంతమైన 2వ వారం



సంధ్య
35 ఎంఎం -ఆర్.టి.సి క్రాస్ రోడ్స్
11.00,2.00,6.00,9.00
Enjoy 4k Digital Projection & Dolby Atmos Sound System

మల్లిఖార్జున 70 - కూకట్‌పల్లి 11.15,2.30,6.15,9.30

SVC మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట 6.00,9.00
SVC ఈశ్వర్ - అత్తాపూర్ 11.00,2.00,6.00,9.00
SVC సంగీత - ఆర్.సి.పురం 11.30,2.30,6.30,9.30
కోణార్క్ - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.00,6.00,9.00

PRASADS 11.00,2.00,7.45,10.45
PVR INORBIT MALL మాదాపూర్ - 1.40,10.40
PVR RK COMPLEX బంజారాహిల్స్ - 10.50,4.10
PVR CENTRAL MALL పంజాగుట్ట ఎ/సి - 1.45,10.30
PVR FROUM MALL 11.05,4.20,7.30,10.45
INOX GVK ఎ/సి - 1.35,4.25,10.15
INOX కాచిగూడ ఎ/సి - 4.30,10.30
BIG Cinemas AMEERPET అమీర్‌పేట్ - 4.20,10.20
BIG Cinemas SHAMEERPET శామీర్‌పేట్ - 10.20PM
Cinépolis KUKATPALLY ఎ/సి - కూకట్‌పల్లి 2.15,7.40
Cinépolis CCPL - MALKAJGIRI ఎ/సి - మల్కాజ్‌గిరి 1.35,7.40
Cinépolis ATTAPUR అత్తాపూర్ 10.20,4.20,7.15
ASIAN GPR MULTIPLEX KUKATPALLY ఎ/సి - 10.50,4.30,10.20
ASIAN ATTAPUR 10.50,4.30,7.30
ASIAN RADHIKA కాప్రా - 10.50,4.25,10.20
ASIAN CINE SQUARE UPPAL 10.40,1.40,7.40,10.30
Cine Planet 10.35,4.25,7.10
MIRAJ ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్ 10.30,7.40
T ఇ.సి.ఐ.ఎల్ క్రాస్ రోడ్ 11.00,6.00
MULTIPLEX BVK L.B.NAGAR 11.00,2.00,10.20
ASIAN హన్మకొండ - 10.40,4.30,10.25
GEETHA ASIAN నిజామాబాద్ - 1.40,4.30,7.40
SVC ఎ/సి - కరీంనగర్ 4.30,10.25
- వరంగల్ 12.10,3.15,6.25,9.40

శ్రీరాములు - మూసాపేట 11.30,2.30,6.30,9.30
సినీటౌన్ - మియాపూర్ 11.15,6.15 PM
శివ - దిల్‌సుఖ్‌నగర్ 11.15,6.15 PM
షా - హెచ్‌ఎంటి చింతల్ 2.15,9.15 PM
రాఘవేంద్ర కాంప్లెక్స్ - మల్కాజ్‌గిరి 11.15,2.15,6.15,9.15
మంజు - సికింద్రాబాద్ 11.00,2.00,6.00,9.00
SVR శివశక్తి - కాప్రా 11.00,2.00,6.00,9.00
భుజంగ ఎ/సి - జీడిమెట్ల 11.00,2.00,6.00,9.00
ఇంద్ర ఎ/సి - కర్మన్‌ఘాట్ 12.00,3.00,7.00,10.00
శ్రీకృష్ణ ఎ/సి - ఉప్పల్ 11.00,2.00,6.00,9.00
విష్ణు ఎ/సి - వనస్థలిపురం 11.15,2.15,6.15,9.15

గెలాక్సి ఎ/సి - టోలిచౌకి 11.00,2.00,6.00,9.00
SVసినీస్క్వేర్ - పటాన్‌చెరు 11.00,2.00,6.00,9.00
స్వప్న 70 - కాటేదాన్ 11.15,6.00,9.00
వెంకటేశ్వర - మేడ్చల్ 11.00,2.00,6.00,9.00
సత్యం ఎ/సి - అమీర్‌పేట్ 11.45,2.45,6.45,9.45
శివరంజిని డీలక్స్ - ఇస్నాపూర్ 11.00,2.00,6.00,9.00
కళ్యాణి - బోయిన్‌పల్లి 11.00,2.00,6.00,9.00
వైజయంతి - నాచారం 11.00,2.00,6.00,9.00
లక్ష్మి ఎ/సి - శంషాబాద్ 11.30,2.15,6.30,9.15
వెంకటసాయి - కీసర 11.00,2.00,6.00,9.00

విజయవంతమైన 2వ వారం



సంధ్య 70 ఎంఎం ఎ/సి- ఆర్.టి.సి క్రాస్ రోడ్స్ 11.00,2.00,6.00,9.00

భ్రమరాంబ - కూకట్‌పల్లి 11.15,2.30,6.15,9.30

రాజధాని కాంప్లెక్స్ - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15

[PRASADS] ఎన్.టి.ఆర్ గార్డెన్స్ - 1.45,8.15
[PVR] మాదాపూర్ - 11.05,2.10,7.45
[PVR] బంజారాహిల్స్ - 10.25,4.25
[PVR] పంజాగుట్ట - 12.00,4.10
[PVR] 10.35,1.15,7.25,10.15
[INOX] బంజారాహిల్స్ - 4.25,10.25
[INOX] కాచిగూడ - 4.30,10.30
[BIG Cinemas AMEERPET] అమీర్‌పేట్ - 10.20,5.00
[BIG Cinemas SHAMEERPET] శామీర్‌పేట్ - 2.20,7.50
[Cinépolis KUKATPALLY] కూకట్‌పల్లి ఎ/సి - 1.55,7.30
[Cinépolis] మల్కాజ్‌గిరి - 11.10,5.00,10.55
[Cinépolis ATTAPUR] అత్తాపూర్ ఎ/సి - 1.55,7.30
[ASIAN MULTIPLEX] కూకట్‌పల్లి - 1.40,7.40
[ASIAN] అత్తాపూర్ ఎ/సి - 1.40,7.20
[ASIAN RADHIKA] కాప్రా ఎ/సి - 4.40,10.40
[ASIAN CINE] ఉప్పల్ - 10.50,4.30,10.30
[Cine Planet] కోంపల్లి - 1.25,4.15,10.15
- దిల్‌సుఖ్‌నగర్ 10.45,5.15
ఇ.సి.ఐ.ఎల్ క్రాస్ రోడ్ 11.15,6.15
[MULTIPLEX BVK L.B.NAGAR] ఎ/సి - 2.00,4.40,7.30
[ASIAN] హన్మకొండ - 1.40,7.40
[GEETHA ASIAN] నిజామాబాద్ - 1.30,10.20
[SVC] కరీంనగర్ - 6.15,9.15
వరంగల్ - 12.40,3.45,9.20

లక్ష్మీకళ ఎ/సి - మూసాపేట 11.15,2.45,6.15,9.45
టివోలి ఎక్స్‌ట్రీమ్ - సికింద్రాబాద్ 2.00,4.50,7.40
సినీటౌన్ మల్టీప్లెక్స్ ఎ/సి - మియాపూర్ 2.15,9.45
గంగ మల్టీప్లెక్స్ ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్ 2.15PM
షెహెన్ షా 70 ఎ/సి - హెచ్‌ఎంటి చింతల్ 2.30,9.30
రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 11.152.15,6.15,9.15
శ్రీలత - రామచంద్రాపురం 11.15,2.15,6.15,9.15
శ్రీనివాస 70 ఎ/సి - ఉప్పల్ 11.00,2.00,6.00,9.00
స్వప్న 35 ఎంఎం ఎ/సి - కాటేదాన్ 11.15,2.15,6.00
జగదాంబ ఎ/సి - ఘట్‌కేసర్ 11.00,2.00,6.00,9.00
కృష్ణ సినిమా - అలియాబాద్ 11.00,2.00,6.00,9.00
సెలక్ట్ ఎ/సి - మచ్చబొల్లారం 12.00,3.00,7.00,10.00
జ్యోతి ఎ/సి - ఐడిఎ బొల్లారం 11.00,2.00,6.00,9.00
శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట్ 11.00,2.00,6.00,9.00
విమల్ ఎ/సి - బాలానగర్ 11.00,2.00,6.00,9.00
శ్రీదేవి ఎ/సి - చిలకలగూడ 11.15,2.15,6.15,9.15
లక్ష్మీ కళామందిర్ ఎ/సి - అల్వాల్ 11.30,2.30,6.30,9.30
కృష్ణ సినిమా - నాగారం 11.00,2.00,6.00,9.00
ముకుంద్ ఎ/సి - మేడ్చల్ 11.00,2.00,6.00,9.00

తెలుగు ప్రేక్షకుల్ని ఫిదా చేస్తున్న BLOCKBUSTER



5వ వారం

సుదర్శన్ 35 - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.15,2.15,6.15,9.15

Enjoy 4k Digital Projection & Dolby Atmos Sound System

[PRASADS] 11.30,5.00,8.15
[PVR] - మాదాపూర్ 1.00,7.25
[PVR] - బంజారాహిల్స్ 4.00PM
[PVR] - పంజాగుట్ట 11.00AM, 7.15PM
[PVR] - కూకట్‌పల్లి 11.00,7.45,10.30
[AMEERPET] ఎ/సి - అమీర్‌పేట్ 7.30PM
[Cinépolis] ఎ/సి - కూకట్‌పల్లి 4.50PM
[Cinépolis] - మల్కాజ్‌గిరి 4.40PM
[Cinépolis ATTAPUR] - అత్తాపూర్ 7.35PM
[TIVOLI] 11.00,10.00PM
[Cine Planet] - కొంపల్లి 1.50,7.40PM
మీరజ్ - దిల్‌సుఖ్‌నగర్ 4.40PM
[ASIAN] - ఉప్పల్ 1.45,7.45
ఇసిఐఎల్ - 2.15,9.15
[INOX] - బంజారాహిల్స్ 2.25,7.25
[INOX] ఎంపి - కాచిగూడ 4.20PM
[ASIAN MULTIPLEX] - కూకట్‌పల్లి 7.30PM
[ASIAN] - అత్తాపూర్ 1.30PM
[ASIAN RADHIKA] - కాప్రా 1.40,7.30
[ASIAN] - దిల్‌సుఖ్‌నగర్ 2.00,6.00
[MULTIPLEX BVK] - ఎల్‌బినగర్ 2.00,7.30
[Cinetown] - మియాపూర్ 2.30PM
[ASIAN] - హన్మకొండ - 4.50PM
[GEETHA ASIAN] నిజామాబాద్ - 4.40PM
ఎస్2 సినిమాస్ - 2.05,7.35

లక్ష్మీకళా సినీప్రైడ్ - మూసాపేట్ 11.30,2.30,6.15
విశ్వనాథ్ - కూకట్‌పల్లి 11.45,2.45,6.45,9.45
మెగా - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15
శ్రీలక్ష్మి - కర్మన్‌ఘాట్ 12.00,3.00,7.00,10.00
జ్యోతి - ఆర్.సి.పురం 11.15,2.15,6.15,9.15
శ్రీసాయిరాం - మల్కాజ్‌గిరి 11.00,2.00,6.00,9.00
సుష్మ - వనస్థలిపురం 11.15,2.15,6.15,9.15
మహేశ్వరి - మహేశ్వరం 11.00,2.00,6.00,9.00

[SVC] ప్రతిమ - కరీంనగర్ | [SVC] దేవి - జనగాం | [SVC] రామకృష్ణ - షాద్‌నగర్

వరంగల్
రామ్ ఎ/సి - వరంగల్
అమృత - హన్మకొండ
జయశ్రీ ఎ/సి - నర్సంపేట్

ఖమ్మం
వినోద ఎ/సి - ఖమ్మం
దుర్గా ఎ/సి - కొత్తగూడెం
ఉదయ్‌భాస్కర్ - భద్రాచలం
బాలాజీ ఎ/సి - సత్తుపల్లి
సీతారామా - మణుగూరు

కరీంనగర్
తిరందాజ్ - కరీంనగర్
న్యూఅశోక - గోదావరిఖని
బాలాజీ ఎ/సి - జగిత్యాల

నిజామాబాద్
విజయ ఎ/సి - నిజామాబాద్
ప్రియా ఎ/సి - కామారెడ్డి
మహేశ్వరి - బాన్సువాడ
వెంకటేశ్వర - ఆర్మూర్
వెంకటేశ్వర - బోధన్

మహబూబ్‌నగర్
తిరుమల కాంప్లెక్స్ - మహబూబ్‌నగర్
శ్రీనివాస ఎ/సి - వనపర్తి
వెంకటేశ్వర - గద్వాల్
బాబా - నారాయణ్‌పేట్
శ్రీనివాస ఎ/సి - జడ్చర్ల
పరమేశ్వరి - కొత్తకోట

నల్గొండ
తిరుమల ఎ/సి- నల్గొండ
శ్రీనివాస - మిర్యాలగూడ
తిరుమల - సూర్యాపేట్
వసుంధర - భువనగిరి
రంగ ఎ/సి - కోదాడ

ఆదిలాబాద్
మహేశ్వరి - ఆదిలాబాద్
శ్రీనివాస - మంచిర్యాల
నారాయణ ఎ/సి - నిర్మల్

మెదక్
సీతారామ ఎ/సి- సిద్దిపేట
రుక్మిణి ఎ/సి - సంగారెడ్డి
మోహన్ -జహీరాబాద్

రంగారెడ్డి
లక్ష్మి ఎ/సి - తాండూర్
భవాని ఎ/సి - పరిగి

అంకాపూర్‌ను సందర్శించిన కరీంనగర్ జిల్లా సొసైటీ సభ్యులు


నీటి స్టోరేజీ ట్యాంకును పరిశీలిస్తున్న దృశ్యం

ఆర్మూర్ రూరల్: మండలంలోని అంకాపూర్ గ్రామాన్ని ఆదివారం కరీంనగర్ జిల్లా మానకొండూర్ మండలం దేవంపల్లి ప్రాథమిక వ్యవసాయ సంఘ పాలకవర్గ సభ్యులు సందర్శించారు. సొసైటీ ఉపాధ్యక్షుడు కనకం అశోక్, డైరెక్టర్లు మర్రి శ్రీనివాస్, రేణిగుంట పోశమ్మ, పూసల శంకర్, అమలనేని పాత స్వరూప తదితరులు గ్రామంలో రైతులు సాగుచేస్తున్న మొక్కజొన్న, పసుపు, సోయా, కూరగాయ పంటలు, ఫాలిహౌజ్, నీటి స్టోరేజీ ట్యాంకులను పరిశీలించారు. పంటల సాగులో ఇక్కడి రైతులు అవలంభిస్తున్న పద్ధతులను అడిగి తెలుసుకున్నారు. సోయాబీన్ సాగు సస్యరక్షణ చర్యలు, మొక్కజొన్న, పచ్చిబుట్ట, సాగు దిగుబడులు, డ్రిప్ పద్ధతిలో పసుపు సాగు, పచ్చిబుట్ట విక్రయాలు, గిట్టుబాటు ధర తదిత ర వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆర్మూర్ ప్రాంత రైతులు పంటల సాగులో అవలంభిస్తున్న పద్ధతులు, భూసారం పెంపునకు తీసుకుంటున్న చర్యలు, ఉల్లినారు వేసే విధానాలను పరిశీలించారు. పంట మార్పిడి విధానం, డ్రిప్ సాగు తదితర విషయాలను గురడిరెడ్డి సంఘం కార్యదర్శి కేకే.భాజన్న వారికి వివరించారు. ఈ కార్యక్రమంలో సాగర సంఘం సిబ్బంది కాల్వ తిరుపతి, బీ.అనిల్‌రెడ్డి ఉన్నారు.

మొక్కు ఫలించినందుకు దంపతుల పాదయాత్ర

● మహారాష్ట్ర నుంచి తిరుపతి వరకు కాలినడకన వెళ్తున్న వైనం


పాదయాత్రగా వెళ్తున్న దంపతులు

ఎడపల్లి: తమ పెద్దన్నకు సంతానం కలిగితే తిరుపతి వెంకన్నస్వామి సన్నిధికి కాలినడక వస్తానని మొక్కుకున్న ఆ మరాఠా దంపతులు పదకొండు రోజుల కిందట తిరుపతికి పాదయాత్రను ప్రారంభించారు. వీరిని మండలంలోని జానకంపేట వద్ద ఆంధ్రజ్యోతి పలకరించింది. మహారాష్ట్ర వాసిన్‌జిల్లా కలంబేశ్వర్ గ్రామానికి చెందిన సుభాష్‌బాబూరావుపూరే, నర్మదా దంపతులు పదకొండు రోజుల కిందట కాషాయం జెండా పట్టుకుని తిరుపతికి బయల్దేరారు. తన పెద్దన్నకు పిల్లలు పుట్టాలని మొక్కుకోగా, ఫలించడంతో ఈ పాదయాత్ర చేపట్టామన్నారు. వీరికి ముగ్గురు సంతానం కాగా, ఒకరికి పెళ్లి కావడంతో ఇద్దరు వారి బంధువుల వద్ద చదువుకుంటున్నారని తెలిపారు. ఇలా పాదయాత్ర చేపట్టడం ఇదే తొలిసారని వారు చెప్పారు. పాదయాత్ర సందర్భంగా ఎన్ని కష్ట నష్టాలు ఎదురైనా ఆత్మస్థయిర్యంతో తిరుమల వెంకటేశ్వరస్వామిని దర్శించుకునేందుకు తరలివెళ్తున్నామన్నారు.

బీసీల అభివృద్ధికి పాటుపడుతున్న సీఎం కేసీఆర్

● రాజకీయంగా మున్నూరు కాపులు గొప్ప స్థానాల్లో నిలవాలి ● ఆత్మీయ సమ్మేళనంలో రాజ్యసభ సభ్యుడు డీఎస్


రాజ్యసభ సభ్యుడు డీ.శ్రీనివాస్, ఎమ్మెల్సీ ఆకుల లలితను సన్మానిస్తున్న ప్రతినిధులు

ఇందూరు: తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన అనంతరం సీఎం కేసీఆర్ బీసీ కులాల అభివృద్ధికి చిత్తశుద్ధితో పాటుపడుతున్నారని రాజ్యసభ సభ్యుడు ధర్మపురి శ్రీనివాస్ అన్నారు. పట్టణంలోని ప్రగతినగర్ మున్నూరు కాపు కల్యాణ మండపంలో మున్నూరు కాపు ప్రజా ప్రతినిధులు రాజ్యసభ సభ్యుడు డీ.శ్రీనివాస్, ఎమ్మెల్సీ ఆకుల లలిత, నగర మేయర్ ఆకుల సుజాత, జడ్పీటీసీ పుప్పాల శోభ, అర్బన్ మాజీ ఎమ్మెల్యే యెండల లక్ష్మీనారాయణ, నగర మాజీ మేయర్ ధర్మపురి సంజయ్, బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు వెంకులుతోపాటు పలువురు కార్పొరేటర్లను జిల్లా మున్నూరుకాపు సంఘం ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా సన్మానించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన డీ.శ్రీనివాస్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ద్వారా సీఎం కేసీఆర్ బీసీల ఆర్థికాభివృద్ధికి అనేక పథకాలు ప్రవేశపెట్టి అమలుచేస్తున్నారన్నారు. వెనుకబడిన కులాల చేతివృత్తులను ప్రోత్సహించేందుకు కృషిచేస్తున్నారని కొనియాడారు. జనాభాలో 50శాతం ఉన్న బీసీలను గుర్తించిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. రాష్ట్రంలో అత్యున్నత పదవులైన శాసనమండలి చైర్మన్, శాసనసభ స్పీకర్ పదవుల్లో బీసీలుండడం గర్వకారణమన్నారు. ఈ రెండు పదవుల్లోనూ బీసీలే ఉండడం తన రాజకీయ చరిత్రలో చూడలేదన్నారు. సీఎం కేసీఆర్ బీసీల వెన్నంటే ఉన్నారని, మున్నూరు కాపుల కోసం ఎలాంటి సహకారం అందించేందుకైనా ఆయన సిద్ధమని డీఎస్ పేర్కొన్నారు. రాష్ట్రంలో కార్పొరేషన్లు ఏర్పడిన తర్వాత మూడు నగరపాలక సంస్థలకు మున్నూరుకాపు కులస్తులు మేయర్లుగా నియమితులయ్యారని వివరించారు. బీసీలను మంత్రులు, ఎమ్మెల్యేలుగా గౌరవప్రదమైన స్థానంలో ఉంచిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. బీసీలకు సముచిత స్థానం కల్పిస్తున్న సీఎం కేసీఆర్‌కు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలుపుతున్నారన్నారు. మున్నూరుకాపు కులస్తులందరికీ తాను కూడా అండగానుంటానని డీఎస్ అన్నారు. అన్ని కులాలతోపాటు మున్నూరుకాపులు సైతం తన వెన్నంటే ఉండడంతోనే తాను ఈ స్థాయికి వచ్చానని ఆయన పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో వేరెక్కడాలేని మున్నూరుకాపు కల్యాణ మండపం నిజామాబాద్ జిల్లా కేంద్రంలోనే ఉందని, తాను వెళ్లిన ప్రతిచోట చర్చిస్తున్నారన్నారు. మున్నూరుకాపులు సన్మానాలు చేసుకోవడంతోపాటు ఐక్యతను చాటేందుకు, భావితరాలకు ప్రోత్సాహమందించేందుకు ఏకతాటిపైకి రావాలని కోరారు. విద్యార్థులకు ప్రతిభ పురస్కారాలు అందజేయడం, క్రీడాకారులకు చేయూతనందించడం చేయాలని సూచించారు. ఐక్యతను, స్ఫూర్తిని చాటేందుకు నగరంలోనున్న అన్ని మున్నూరుకాపు సంఘాలు ముందుకురావాలని పిలుపునిచ్చారు. మరో అతిథి, ఎమ్మెల్సీ ఆకుల లలిత మాట్లాడుతూ, సంఘం ఆధ్వర్యంలో మున్నూరుకాపు కులంలోనున్న నిరుపేదలను ఆదుకోవాలని కోరారు. రాజకీయంగా ఎదుగుతున్నవారికి తమ సంపూర్ణ సహకారం ఉంటుందన్నారు. మున్నూరు కాపు మహిళా విభాగం జిల్లా కమిటీని ఏర్పాటుచేయాలని కోరారు. నగర మేయర్ ఆకుల సుజాత మాట్లాడుతూ, అన్ని వర్గాల సహకారంతోపాటు మున్నూరుకాపు కులస్తుల అండదండలతో నగర మేయర్‌గా ముందుకు వెళ్తున్నానన్నారు. మున్నూరు కాపులకు ఎల్లవేళలా సహాయ సహకారాలందిస్తానని తెలిపారు. అనంతరం మున్నూరుకాపు కార్పొరేటర్లు సిర్ప సువర్ణ, పుప్పాల లావణ్య, సుదం లక్ష్మీ, పంచరెడ్డి సురేష్, పంచరెడ్డి నర్సుబాయి, ఉంద్ర చంద్రభూషణ్, న్యాలం సునీత తదితరులను ఘనంగా సన్మానించారు. డీఎస్ చేతుల మీదుగా విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు అందజేశారు. ఈ కార్యక్రమాల్లో మున్నూరు కాపు సంఘం ప్రతినిధులు దారం సాయిలు, యెండల శంకర్, బంటు రాజయ్య, పుప్పాల శరత్, బంటు రాము, వెంకులు, చింతకాయల మల్లయ్య, ఆదె ప్రవీణ్, రామర్తి గంగాధర్, యెండల ప్రసాద్, 14 తర్పల అధ్యక్ష, కార్యదర్శులు పాల్గొన్నారు.

నేడు పొలాల అమావాస్య

● సందడిగా మారిన మార్కెట్ ● గ్రామీణ ప్రాంతాల్లో పండుగ వాతావరణం

నిజామాబాద్ కల్చరల్: శ్రావణ కృష్ణ అమావాస్యయైన పొలాల అమావాస్య పండుగను సోమవారం జిల్లావ్యాప్తంగా జరుపుకోనున్నారు. వ్యవసాయదారులు, గోవులను పాలించువారు తమ ఆవులు, ఎద్దులకు ఈరోజున విశేష పూజలు నిర్వహించడం ఆనవాయితీ. గ్రామాల్లో ఆవులు, ఎద్దులకు కడుపునిండా తిండి, నీరు తాగించి, ఎలాంటి పనులు చేయించకుండా బాగా మేపే అమావాస్యగా పెద్దలు చెబుతారు. భారతీయ సంస్కృతిలో ఆవులు, ఎద్దులను పూజించడం సాంప్రదాయంగా వస్తుంది. అలాంటి సాంప్రదాయాలను నేటికీ గ్రామాల్లో పొలాల అమావాస్య పండుగగా జరుపుకుంటారు. పార్వతీదేవి విషయమై నంది తనకు చేసిన సాహసాన్ని మెచ్చి శివుడు శ్రావణ బహుళ అమావాస్య రోజున వృషభాన్ని పూజిస్తే సకల శుభాలు కలుగుతాయని అనుగ్రహించినట్లు పురాణాలు చెబుతున్నాయి. ఏరువాక పున్నమి (జ్యేష్ఠ పున్నమి) మొదలు శ్రావణమాసం వరకు వ్యవసాయ పనులతో ఎద్దులకు తీరికలేకుండా పని ఉంటుంది. శ్రావణమాసానికి విశ్రాంతి దొరుకుతుంది. ఈరోజు వ్యవసాయానికి సంబంధించిన ఏ పనీ చేయకుండా పూజ మాత్రమే జరపడం సాంప్రదాయంగా వస్తుంది.

గోవు ప్రతిమలకు ప్రత్యేక పూజలు

అన్నదాతలకు తోడుగా ఉండే గోవులను కొలిచే పండుగైన పొలాల అమావాస్య రోజున ఇళ్లలో గోవు ప్రతిమలకు ప్రత్యేక పూజలు నిర్వహించడం అనవాయితీగా వస్తుంది. మట్టితో గోవు ప్రతిమలు తయారుచేసి, పూజలు జరుపుతారు. గ్రామీణ ప్రాంతాల్లో అత్యంత ఘనంగా నిర్వహించే పండుగ పొలాల అమావాస్య. పంటలను పండించడంలో గోవుల సేవలకు రైతన్నలు ఋణం తీర్చుకునేలా పండుగను జరుపుతారు. పండుగ రోజున ఉదయం గోవులకు స్నానమాచరింపచేస్తారు. అనంతరం వివిధ రంగులు, పూలు, గజ్జెలు, పూలదండలు, వీపు భాగంలో అందమైన జోళ్లతో అలంకరిస్తారు. గోవులను సాయంత్రం వేళ ఆలయం వద్దకువెళ్లి ప్రదక్షిణలు చేయిస్తారు. ఇళ్ల వద్దకు తీసుకువచ్చి పూజలు నిర్వహిస్తారు.

ప్రత్యేక నైవేద్యాలు

గోమాతకు ఆరోగ్యాన్నిచ్చే పదార్థాలను నైవేద్యంగా సమర్పిస్తారు. పశువుల ఆరోగ్యం కోసం కోడిగుడ్డు, జీలకర్ర, వెల్లుల్లి మిశ్రమాలను తయారుచేసి, రసాన్ని తాగిస్తారు. గోవు ప్రతిమలకు పప్పు, బెల్లం, నెయ్యితో తయారుచేసిన పిండి వంటలను నైవేద్యంగా పెడతారు. పూజలు నిర్వహించిన గోప్రతిమలను వినాయక చవితి వరకు ఉంచి ప్రతీరోజు పూజలు జరుపుతారు. గోవుకు పూజలు నిర్వహించిన మరుచటి రోజున ముత్తయిదువులకు వాయినాలను ఇచ్చిపుచ్చుకుంటారు.

సందడిగా మారిన మార్కెట్

పొలాల అమావాస్య వేడుకలు జిల్లావ్యాప్తంగా కోలాహలంగా జరుగనునండంతో అవసరమయ్యే వస్తువులను కొనుగోలు చేసేందుకు వచ్చిన రైతులతో మార్కెట్లు సందడిగా మారాయి. ఎడ్లను అందంగా తయారుచేసేందుకు అవసరమయ్యే రంగులు, జోళ్ల దుకాణాలు రైతన్నలతో బిజీబిజీగా అయ్యాయి. వీటికితోడు బసవన్న సర్వాంగసుందరంగా ముస్తాబుచేసేందుకు అవసరమయ్యే ముక్కుతాడు, గజ్జెలు, కాగితం, ప్లాస్టిక్ పువ్వులు, మెడలకు వేసే జోళ్లు, వస్త్రాలతో తయారుచేసే కవచాలు కొనుగోలు చేస్తున్నారు.


అలంకరించిన కాడెడ్లతో రైతు

నేటి ఆధునిక యుగంలో పొలాల అమావాస్యకు సైతం రైతన్నలు ఆధునికతను జోడిస్తూ ఘనంగా నిర్వహించేందుకు సన్నద్ధమవుతున్నారు. నిజామాబాద్‌తోపాటు చుట్టుపక్కల గ్రామాల రైతులు పండుగకు అవసరమయ్యే వస్తువుల కొనుగోళ్లతో మార్కెట్‌లో పండుగ వాతావరణం నెలకొంది.

గ్రామీణ ప్రాంతంలో సంప్రదాయబద్ధంగా పండుగ

పొలాల అమావాస్య ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో సంప్రదాయంగా నిర్వహిస్తారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయం ప్రతిబింబించే విధంగా రైతన్నలు పండుగకు సిద్ధమవుతున్నారు. ప్రస్తుత వర్షాకాల సీజన్‌లో ఆశించిన మేర వర్షాలు కురుస్తుండడంతో రైతన్నలు అమావాస్య పూజకు ఉత్సాహాన్ని చూపుతున్నారు. వృషభ పూజలతో రానున్న కాలంలో మంచి వర్షాలు కురుస్తాయని రైతులు ఆశాభావంతో పూజలకు తయారవుతున్నారు. గ్రామీణ ప్రాంతంలో బుధవారం నుంచే అమావాస్య కోలాహలం ప్రారంభమైంది. ఈరోజు నుంచి వినాయక చవితి వరకు ఎడ్లతో ఎలాంటి పనులు చేయించకుండా చూసుకుంటున్నారు. బాన్సువాడ, మద్నూర్, జుక్కల్, బాల్కొండ, ఆర్మూర్ తదితర ప్రాంతాల వ్యవసాయ ఆధారిత కుటుంబాలు అమావాస్య పూజను ఘనంగా నిర్వహించనున్నారు.

విహారయాత్రకు వెళ్లిన వర్ని మార్కెట్ కమిటీ బృందం

వర్ని: స్థానిక మార్కెట్ కమిటీ బృందం విహారయాత్రకు వెళ్లింది. ఏఎంసీ చైర్మన్ నారోజి గంగారాం ఆధ్వర్యంలో బృందం సభ్యులు హర్యానా, ఢిల్లీ, అజాద్‌పుర, పానీపట్ ప్రాంతాల్లోని మార్కెట్ కమిటీలను సందర్శించారు. ఆయా మార్కెట్ కమిటీల్లో గోధుమలు, కూరగాయలు, వరిధాన్యం నిల్వలు, క్రయ, విక్రయాలు, ధరలపై పర్యవేక్షించారు. అక్కడి రైతుల వ్యవసాయ విధానంపై ఇక్కడి రైతాంగానికి అవగాహన కల్పిస్తామన్నారు. విహారయాత్రకు వెళ్లినవారిలో మేక వీర్రాజు, సంజీవ్, గఫర్, పిట్ల శ్రీరాం, భజ్యానాయక్, మార్కెట్ కమిటీ కార్యదర్శి రాజ్‌కుమార్ తదితరులున్నారు.

వైభవంగా శివపార్వతుల మాస కల్యాణం

నిజామాబాద్ కల్చరల్: నగరంలో కొలువై ఉన్న శంభులింగేశ్వరుడి ఆలయంలో శివపార్వతుల మాస కళ్యాణం కన్నుల పండువగా ఆదివారం రాత్రి వైభవంగా నిర్వహించారు.

నగరేశ్వరుడికి వేదోక్తంగా ధన పాశుపత అభిషేకం


శివలింగ ఆకారంలో కళశాలు


అభిషేకం నిర్వహిస్తున్న దృశ్యం



మంత్రాలు చదువుతున్న పండితులు

నిజామాబాద్ కల్చరల్: పండితుల వేద మంత్రోచ్ఛరణలమధ్య నగరేశ్వరుడికి ధనపాశుపత అభి షేకాన్ని ఆదివారం నిర్వహించారు. స్థానిక ఠాణాగల్లిలోని నగరేశ్వర దేవాలయంలో నగరేశ్వరుడికి శ్రావణ మాసం పురస్కరించుకుని మహాన్యసపూర్వక ధన పాశుపత అభిషేకాన్ని జరిపారు. వేద పండితులు రుద్ర నమకం చమకం, శ్రీసూప్తం, పురుషసుప్తం పటిస్తూ ఉండగా భక్తులు శివ లింగానికి పాలు, తేనే, నెయ్యి, చక్కెర, వివిధ రకాల పండ్ల రసాలతో అభిషేకా న్ని చేశారు. శ్రావణమాసంలోని మాస అమావాస్యను పురస్కరించుకుని లోక కల్యాణార్థం ఈ అభిషేకాన్ని నిర్వహించినట్లు ఆలయ అర్చకులు తెలిపారు. ధన పాశుపత అభిషేకానికి ముందుగా వేదోక్తంగా జ్యోతి ప్రజ్వలన, గణపతి గౌరీపూజ రుత్విక్ వర్ణాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వేద పండితులు శ్రీనివాస్ శర్మ, సాగర్‌శర్మ, శశికాంత్‌శర్మ, ఆకాశ్‌శర్మ, రాము శర్మ, పాలక మండలి ప్రతినిధులు, పెద్ది సాయిబాబా గుప్త, లక్ష్మిపతిగుప్త, శ్రీనివాస్‌గుప్త పాల్గొన్నారు.

నగరంలో గుంతలకు మేమే రక్ష

నిజామాబాద్ అర్బన్: నగరంలో కురుస్తున్న వర్షానికి రోడ్లన్నీ గుంతలు పడి ఎక్కడ గుంతలు ఉన్నాయో తెలియక వాహన దారులు ఇబ్బందులు పడుతున్నారు. అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ గుంతలు పెద్దవిగా ఉండి వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారు. నగరంలోని సుభాష్‌నగర్ ప్రధాన రోడ్డులో పెద్ద పెద్ద గుంతలు పడి వాహనదారులు ఇబ్బందులు పడుతుంటే స్థానికులు ఆ గుంతలపై బెంచి, కూలర్‌లను ఏర్పాటు చేసి ప్రమాదాలు జరగకుండా చేశారు. ఇలా నగరంలోని రోడ్లకు బెంచిలు, కూలర్లు పెట్టారని వాహన దారులు ఆసక్తిగా వాటిని గమనించారు.


రోడ్లపై ఉన్న గుంతలవద్ద ఉంచిన బెంచి, కూలర్

మధుర గాయకుడు.. రామకృష్ణ


జయంతి ఉత్సవాలు నిర్వహిస్తున్న దృశ్యం

నిజామాబాద్ కల్చరల్: మధుర సినీ గాయకుడు రామకృష్ణ ప్రముఖ గాయకుడు నాగరాజారావ్ అన్నారు. స్వర్గీయ రామకృష్ణ 70వ జయంతిని ఆదివారం సంస్థ కార్యాలయంలో రాగమాలిక సంస్థ ఘనంగా నిర్వహించింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సరస్వతిమాత దివ్యవరంతో రామకృష్ణకు స్వరం లభించిందన్నారు. రాగమాలిక సంస్థ అధ్యక్షులు డాక్టర్ నీలి రాంచందర్ మాట్లాడుతూ మహాకవి క్షేత్రయ్యలోని అష్టవిదానాయక గీతాన్ని ఎంతో అద్భుతంగా పాడారన్నారు. ఆత్మీయ అతిథిగా విచ్చేసిన అడ్వకేట్ చెన్నారెడ్డి ఘంటసాలకు రామకృష్ణ రమ్యరస స్వర వారసుడని అన్నారు. నెహ్రూ యువకేంద్రం సంచాలకులు రామచందర్‌రావు రామకృష్ణ పద్యాలను వినిపించగా ప్రముఖ గాయకుడు వేముల శేఖర్ రామకృష్ణ పాడిన పాటలను పాడారు. వన్నెల్‌దాస్ లింబాద్రి దానవీర శూరకర్ణలోని పద్యాలను చదవగా నీలి రాంచందర్, శ్రీపాద కుమారశర్మ, రామకృష్ణ గీతాలను ఆలపించారు. ఈ కార్యక్రమానికి ప్రముఖ కవి చందన్‌రావు వ్యాఖ్యానం చేశారు.

ధర్నాలకు అనుమతి తప్పనిసరి: కమిషనర్ కార్తికేయ

ఖిల్లా: పోలీసు కమిషనరేట్ పరిధిలో అనుమతులు లేకుండా ఎటువంటి ధర్నాలు నిర్వహించరాదని పోలీసు కమిషనర్ కార్తికేయ హెచ్చరించారు. వివరాలను పోలీసు కమీషనర్ కార్తికేయ వివరాలను ప్రకటన ద్వారా వెల్లడించారు. ధర్నాలు నిర్వహించే వారు డివిజన్ స్థాయి అధికారి అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాలని ఆయన సూచించారు. పోలీసు కమిషనరేట్ పరిధిలోని వివిధ రాజకీయ పార్టీలు, విద్యార్థి సంఘాలు, వివిధ స్వచ్ఛంద సంస్థలు, ఇతర సంఘాలకు చెందిన నాయకులు, ఏ ఇతర అనుబంద సంస్థల నిర్వాహకులు ఎక్కడ ధర్నాలు, ర్యాలీలు, రాస్తారోకోలు, బహిరంగ సభలు, సమావేశాలు, రోడ్డు షోలు నిర్వహించరాదని ఆయన సూచించారు. అనుమతులు తప్పకుండా తీసుకోవాలని ఆయన ఆదేశించారు.

కళాబ్రహ్మ బ్రహ్మయ్యకు ఘనంగా నివాళ్లు


నివాళులు అర్పిస్తున్న దృశ్యం

నిజామాబాద్ కల్చరల్: మేకప్ ఆర్టిస్టుగా, రూపశిల్పిగా, కళాబ్రహ్మ బ్రహ్మయ్యకు కళాకారులు, అభిమానులు ఘనంగా నివాళ్ళు అర్పించింది. ఆదివారం నగరంలోని ఇందూరు భారతి ఆధ్వర్యంలో సంస్థ కార్యాలయంలో బ్రహ్మయ్య సంతాప సభను నిర్వహించారు. బ్రహ్మయ్య చిత్ర పటానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ కార్యక్రమానికి ప్రముఖ కవి ఆచార్య సూర్యప్రకాశ్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్రహ్మయ్య జిల్లా కళారంగానికి, కళాకారులకు చేసిన సేవా మరువలేనిదని కొనియాడారు. ముఖ్య అతిథిగా హాజరైన విద్యుత్‌శాఖ చీఫ్ ఇంజనీర్ పంచాశ్రీత్‌రెడ్డి మాట్లాడుతూ బ్రహ్మయ్యతో పరిచయం మరువ లేనిదన్నారు. ఆత్మీయ అతిథి నేతాజీ మాట్లాడుతూ ఇందూరు కళాకారులను సినిమా స్థాయికి వెళ్ళడంలో బ్రహ్మయ్య చేసిన కృషి ఎనలేదన్నారు. యువతను ఎంతో తీర్చిదిద్దిన కళాబ్రహ్మకు నివాళ్ళుగా కవితను యువ కవి మేక సుధీర్ చదివి వినిపించారు. ప్రముఖ కవి వీపీ చందన్‌రావు వ్యాఖ్యాతగా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో కళాకారులు, అభిమానులు పాల్గొన్నారు.

అయ్యప్ప మహా పాదయాత్ర పోస్టర్ ఆవిష్కరణ

నిజామాబాద్ కల్చరల్: లోక కల్యాణార్థం అయ్యప్ప సేవా సమితి నిర్వహించ తలపెట్టిన అయ్యప్ప మందిర మహాపాదయాత్ర పోస్టర్‌ను ఆదివారం ఆవిష్కరించారు. ఆయ్యప్ప దేవాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో గురుస్వామి అయ్యప్ప సేవా సమితి అధ్యక్షుడు ధాత్రిక రతన్ పోస్టర్‌ను సమితి ప్రతినిధులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అయ్యప్ప భక్తులకు మహత్తరమైన అవకాశం మహాపాదయాత్ర అని అన్నారు. నిజామాబాద్ జిల్లాకేంద్రం నుంచి అక్టోబర్ 6న పెద్ద ఎత్తున అయ్యప్పమహాపాద యాత్ర ప్రారంభమవు తుందన్నారు. ఈ కార్యక్రమంలో గంగాధర్‌స్వామి, బండిగణేష్, ధనుంజయ్‌గుప్త తదితరులు పాల్గొన్నారు.

ఫొటోగ్రాఫర్‌లను సన్మానించిన తెలుగు వెలుగు సమాఖ్య

నిజామాబాద్ కల్చరల్: ప్రపంచ ఫొటోగ్రఫీ డేను పురస్కరించుకుని తెలుగు వెలుగు సమాఖ్య యువ ఫొటోగ్రాఫర్‌లను ఘనంగా సన్మానించింది. ఆదివారం సీతారాంనగర్‌లోని సంస్థ కార్యాలయంలో తెలుగు వెలుగు సాంస్కృతిక సమాఖ్య కార్యదర్శి చంద్రశేఖర్ ఫొటోగ్రాఫర్‌లకు పూలమాలలు, మెమోంటోతో సన్మా నించారు. ఫొటోగ్రాఫర్‌లు శివాజీ, సత్యపాల్, మోహన్, రాజేందర్, హసన్, సత్య నారాయణలకు పూలమాల వేసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సంస్థ అధ్యక్షుడు రమేశ్, రఘు, ప్రకాశ్, రాజు, భగవత్ తదితరులు పాల్గొన్నారు.


ఫొటోగ్రాఫర్లను సన్మానిస్తున్న దృశ్యం

దినఫలాలు

అదృష్టసంఖ్యలు : 2, 3

మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): విద్యా విషయాల్లో ఆటంకాలు ఎదురవుతాయి. ప్రేమ బెడిసి కొట్టే అవకాశం ఉంది. సృజనాత్మకంగా వ్యవహరించి లక్ష్యాలు సాధిస్తారు. పొదుపు పథకాలు, పెట్టుబడుల విషయంలో ఆచితూచి ముందడుగు వేయండి.

వృషభరాశి: (ఏప్రిల్21-మే20): కుటుంబ వ్యవహారాలు మనస్తాపం కలిగిస్తాయి. బదిలీ ప్రయత్నాలు ఫలించకపోవచ్చు. కార్యాలయంలో కొంత అసౌకర్యానికి గురవుతారు. వాయిదా పడుతున్న పనులు పట్టుదలతో పూర్తి చేస్తారు.

మిథునరాశి: (మే21-జూన్21): విద్యార్థులు లక్ష్య సాధనకు పట్టుదలతో కృషి చేయాల్సి ఉంటుంది. వాహనాల కారణంగా అసౌకర్యానికి గురవుతాయి. రిప్రజెంటేటివ్‌లు, ఏజెంట్లకు శ్రమాధిక్యం. సమావేశాల్లో మాటపడాల్సి వస్తుంది.

కర్కాటకరాశి: (జూన్22-జూలై23): బ్యాంకులు, ఆర్థిక సంస్థలతో పనులకు అటంకాలు కలిగే అవకాశం ఉంది. డిపాజిట్లపై మంచి ప్రతిఫలం అందుకుంటారు. రుణప్రయత్నాలు ఫలించకపోవచ్చు. ఖర్చులు అదుపులో పెట్టుకోవాలి.

సింహరాశి: (జూలై24-ఆగస్ట్23): మనసును ఏదో వెలితి బాధిస్తుంది. చేపట్టిన పనులకు ఆటంకాలు ఎదురవుతాయి. కొత్తగా చేపట్టే పనుల ప్రారంభాన్ని వాయిదా వేయండి. అన్ని విషయాల్లో శ్రమాధిక్యం తప్పకపోవచ్చు.

కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): ఉన్నత విద్య, విదేశీ వ్యవహారాల్లో అవాంతరాలు ఎదురవుతాయి. దీర్ఘకాలంగా వాయిదా పడుతున్న పనులు పట్టుదలతో పూర్తి చేస్తారు. రహస్య సమాచారం అందుకుంటారు.

తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): మ్యూచువల్ ఫండ్స్, బ్యాంక్ డిపాజిట్లు, పొదుపు పథకాల వ్యవహారాలకు అనుకూల సమయం కాదు. సన్నిహితుల సహకారంతో ఆర్థికపరమైన లక్ష్యాలు సాధిస్తారు. స్నేహానుబంధాలు బలపడతాయి.

వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): ఉద్యోగ, వ్యాపారాల్లో అనుకోని చికాకులు ఎదురవుతాయి. పెద్దల ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపించాలి. గౌరవ, ప్రతిష్ఠలకు భంగం కలిగే అవకాశం ఉంది. సంకల్ప సాధనకు పట్టుదలతో కృషి చేస్తారు.

ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): ప్రణాళిక లోపించడం వల్ల లక్ష్యాలు సాధించలేకపోతారు. న్యాయపరమైన వివాదాలకు ఆస్కారం ఉంది. సమావేశాలు, చర్చలు, వ్యూహరచనలకు అనుకూలం. విద్యార్థులకు శుభప్రదం.

మకరరాశి(డిసెంబర్22-జనవరి21): ఆస్పత్రులు, బ్యాంకులు, చిట్‌ఫండ్‌లు, మ్యూచ్యువల్ ఫండ్ రంగాల వారికి ఆర్థికంగా నిరుత్సాహకరం. గ్రాట్యుటీ, బీమా, పింఛన్ వ్యవహారాలు కొలిక్కి వస్తాయి. బాధాకరమైన సమాచారం అందుకుంటారు.

కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): ఆర్థిక విషయాల్లో భాగస్వామి వైఖరి మనస్తాపం కలిగిస్తుంది. వేడుకల్లో ఖర్చులు అంచనాలు మించుతాయి. స్పెక్యులేషన్లు, పెట్టుబడుల్లో నష్టాలు తప్పకపోవచ్చు. సమావేశాల్లో కీలకపాత్ర పోషిస్తారు.

మీనరాశి:(ఫిబ్రవరి19మార్చి20): వ్యవసాయం, పరిశ్రమలు, హోటల్ రంగాల వారు లక్ష్య సాధనకు అధికంగా శ్రమించాలి. విందుల్లో పరిమితి పాటించాలి. ఇంటర్వ్యూలలో నిరాశ తప్పకపోవచ్చు. ఆస్పత్రులు సందర్శించాల్సి రావచ్చు.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

నేడు ఎడ్ల పొలాల అమావాస్య

నిజామాబాద్ రూరల్: ఎడ్ల పొలాల అమావాస్యను ఘనంగా నిర్వహించేందుకు రూరల్ మండలంలోని రైతులు సన్నద్ధమవుతున్నారు. సోమవారం మండలంలోని పలు గ్రామాల్లో రైతులు తమ పశుసంపదను భక్తిశ్రద్ధలతో కొలువనున్నారు. పశువులకు వ్యాధులు సోకకుండా ఉండాలని గ్రామీణ దేవతలను కొలిచే పండుగనే ఎడ్ల అమావాస్య. తమ ఎడ్లను స్నానం చేయించి, వస్త్రములను ధరింపజేసి, కాళ్లకు గజ్జలను, ముక్కుకు మువ్వలతో అలంకరించనున్నారు. అనంతరం వాటికి ఇష్టమైన దాణను సమర్పించనున్నారు. ఎడ్లు లేని వ్యవసాయధారులు మట్టితో ఎడ్లను తయారు చేసి వాటిని భక్తితో పూజించనున్నారు. నాలుగు రోజుల పాటు వీటికి పూజలు నిర్వహించనున్నారు.



పిల్లలకు చెక్కును అందజేస్తున్న సర్పంచ్

పిల్లలకు ఆర్థికసాయం చేసిన ఎన్ఆర్ఐలు

సిరికొండ : కొండపూర్ గ్రామంలో తల్లి లేని పిల్లలకు బహ్రేయిన్‌లో ఉండే కొండాపూర్ యువకులు పంపిని ఆర్థిక సహాయం బాండును ఆదివారం సర్పంచ్ పొడేండ్ల రమేష్ అందజేశారు. వివరాలు ఇలా ఉన్నాయి. ప్రాథమిక పాఠశాలలో ఆయాగా పనిచేస్తూ వాజిద మరణించడంతో ఇద్దరు పిల్లలు తండ్రి హఫీస్ పోషిస్తున్నారు. హఫీస్ కుటుంబం పేదరికంలో ఉన్నందున బహ్రేయిన్ దేశంలో ఉంటున్న కొండాపూర్ గ్రామానికి చెందిన యువకులు పదివేల రూపాయలు జమా చేసి వాజిద కూతురు పేరున ఫిక్స్‌డ్ బాండ్ చేయించి సర్పంచ్ రమేష్ ద్వారా హఫీష్ పిల్లలకు ఇప్పించారు. బహ్రేయిన్‌లో ఉండే యువకులు జగన్, రమేష్, సంతోష్, నర్సయ్య తదితరులు గ్రామంలో ఆర్థికంగా కడు బీదరికంలో ఉండి ఇబ్బందులు పడుతున్నారో వారికి తమ వంతుగా ఆర్థిక సహాయం చేయాలని నిర్ణయించుకున్నారని సర్పంచ్ రమేష్ చెప్పారు. గతంలో సత్తెవ్వ అనే ఒంటరి మహిళకు రూ.ఇరువై వేలు ఆర్థిక సహాయం చేశారని సర్పంచ్ చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యులు రాంసింగ్, కో ఆప్షన్ సభ్యులు అబ్బాస్, చంద్రాగౌడ్, ఖుర్షీద్ పాల్గొన్నారు.

రూరల్ చెరువులకు జలకళ

నిజామాబాద్ రూరల్: మండలంలోని చెరువులకు జలకళ వచ్చింది. గత రెండు, మూడు రోజులుగా ఎడతెరపి లేకుండా కురుస్తున్న వర్షాలతో మండలంలోని అన్ని చెరువులకు జలకళ సంతరించుకుంది. వర్షాకాలం ప్రారంభమైనప్పటి నుంచి ఇదే పెద్ద వర్షం కావడంతో అడుగంటిపోయిన జలాశయాలకు వూపిరిపోసినట్లయింది. ఖరీఫ్ ప్రారంభమైనప్పటి నుంచి ఇప్పటి వరకు రైతులు ఆశించన మేరలో వర్షాలు కురవకపోవడంతో బెంగ పెట్టుకున్న అన్నదాతలు ఈ వర్షాలు వరంగా మారాయి.

సబ్‌స్టేషన్‌లో పనిచేసే ఆపరేటర్‌లకు తప్పని కష్టాలు

డిచ్‌పల్లి: ప్రాణాలను ఫణంగా పెట్టి విద్యుత్ సబ్ స్టేషన్‌లో పనిచేస్తున్న ఆపరేటర్‌లకు విద్యుత్ శాఖ అధికారులుగాని, ప్రభుత్వంగాని రక్షణ పరి కరాలు అందించకపోవడంతో ఆపరేటర్‌లు భయం భయంతో జీవనం సాగిస్తున్నారు. రక్షణ పరికరాల కోసం ఎన్నోసార్లు అధికారులకు విజ్ఞప్తులు చేసినా పట్టించుకోవడంలేదని ఆపరేటర్‌లు 'ఆంధ్రజ్యోతి'తో ఆవేదన వ్యక్తం చేశారు. సబ్‌స్టేషన్‌లో పనిచేసే ఆప రేటర్‌లకు గ్లౌజ్‌లు, హెల్మెట్, హెడ్‌లైట్, షూ, ఎర్తరాడ్, జర్కిన్ వంటి పరికరాలను అందించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఇప్పటికైనా విద్యుత్‌శాఖ అధికారులు ఆపరేటర్‌లకు రక్షణ పరికరాలు అందించి ఆదుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

ప్రమాదకరంగా మారిన గ్రామీణ రోడ్లు

◆ వర్షంతో చిత్తడైన వైనం

జర దేఖో..

మోపాల్: గ్రామీణ ప్రాంతా ల్లో యేటా కోట్లాది రూపాయలతో వేస్తున్న రోడ్లు వర్షానికి ప్రమాదకరంగా మారడంతో గ్రామీణ ప్రజలు రోడ్లపై నడవాలంటే భయాందోళన చెందుతున్నారు. మండలంలోని న్యాల్‌కల్, సిర్పూర్, ముదక్‌పల్లి గ్రామాల రోడ్లు అధ్వాంగా తయారయ్యాయి. కోట్లాది రూపాయలతో వేస్తున్న రోడ్లు సంవత్సరం తిరగక ముందే ప్రమాకరంగా తయారవుతున్నాయి. వేసిన రోడ్లపై కేజ్ వీల్స్, ఎడ్ల బండ్లు తిరగడంతో రోడ్లు ప్రమాదకరంగా మారుతున్నాయి. ఇక వర్షానికి రోడ్లు భయంకరంగా తయారయ్యాయి. ఇప్పటికైనా ఉన్నతాధికారులు, ప్రజా ప్రతినిధులు స్పందించి గ్రామీణ రోడ్లు బాగు చేసేందుకు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.



ప్రమాదకరంగా మారిన గ్రామీణ రోడ్డు

బాధిత కుటుంబానికి ఆర్థికసాయం

డిచ్‌పల్లి: మోపాల్ మండలం కులాస్‌పూర్ గ్రామానికి చెందిన సాయి బాబా బతుకుతెరవు కోసం మలేషియా, కువైట్ దేశాలు వెళ్ళాడు. కువైట్‌లో సాయిబాబాకు రెండు కిడ్నీలు చెడిపోవడంతో గత కొద్దిరోజులుగా డిచ్‌పల్లి మండలకేంద్రంలో భార్య పిల్లలతో నివాసం ఉంటున్నాడు. సాయిబాబా కిడ్నీలు చేడిపోయి ఆపన్నహస్తంకోసం ఎదురు చూస్తున్న విషయాన్ని తెలుసుకున్న గోనేరెడ్డి సంఘం అధ్యక్షుడు శేఖర్‌రెడ్డి రూ.5వేలు అందించగ గోనేరెడ్డి ఐక్యత యూత్ జిల్లా అధ్యక్షుడు అంతరెడ్డి విజయపాల్‌రెడ్డి రూ. 5 వేలు అందించి తన ఉదారతను చాటుకున్నారు. గడిచిన 9 నెలలుగా డిచ్‌పల్లిలో ఉంటున్న సాయిబాబాకు మానవత దృక్పథంతో ఉన్న మరికొందరు ఆపన్నహస్తం అందించి ఆదుకోవాలని కుటుంబ సభ్యులు కోరుతున్నారు. నిరుపేద కుటుంబానికి చెందిన సాయి బాబాకు భార్య రజిత, కొడుకు, కూతురు ఉన్నారు. బాధిత కుటుంబాన్ని తమవంతు సహకారంతో ఆదుకునేందుకు కూడా కృషిచేస్తామని సంపత్‌రెడ్డి, అంతిరెడ్డి సుదర్శన్, శేఖర్‌రెడ్డి, ప్రసాద్‌రెడ్డి ఉన్నారు. అలాగే మోపాల్‌రెడ్డి సంఘం అధ్యక్షుడు ఈగ రమేశ్ ఆదుకునేందుకు ముందుకువస్తామన్నారు.



బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం అందజేస్తున్న దృశ్యం

కలెక్టర్‌ను సన్మానించిన కమాండెంట్

డిచ్‌పల్లి: నిజామాబాద్ జిల్లా కలెక్టర్‌గా పనిచేసి హైదరాబాద్ కలెక్టర్‌గా బదిలీపై వెళ్లిన కలెక్టర్ యోగితా రాణాను ఆదివారం తెలంగాణ ఏడో పోలీస్ బెటాలి యన్ కమాండెంట్ సాంబయ్య ఘనంగా సన్మానించారు. నిజామాబాద్ జిల్లా అభివృద్ధికోసం కలెక్టర్ యోగితారాణా చేసిన కృషి అభినందనీయమని కమాండెంట్ అన్నారు. ఈ సందర్భంగా కమాండెంట్ కలెక్టర్‌ను శాలువ, పూలమాలలతో ఘనంగా సన్మానించారు.



కలెక్టర్‌ను సన్మానిస్తున్న దృశ్యం

పండుగలను ప్రశాంతంగా జరుపుకోవాలి

◆ ఎస్సై సతీష్

మోపాల్: రానున్న బక్రీద్, వినాయకచవితి పండుగలను ప్రశాంతంగా జరుపుకోవాలని మోపాల్ ఎస్సై సతీష్ ప్రజా ప్రతినిధులకు, గ్రామ పెద్దలకు, యువకులకు, మైనార్టీ సో దరులకు సూచించారు. ఆదివారం మోపాల్ పోలీస్ స్టేషన్ ఆవరణలో ఎస్సై సతీష్ పీస్ కమిటి సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కులమతాలకతీతంగా పండుగలను జరుపుకోవాలన్నారు. బక్రీద్, వినాయకచవితి పండుగలను శాంతియుతంగా జరుపుకోవాలన్నారు. గ్రామాల్లో ఎటువంటి అల్లర్లు జరుగకుండా చూడాల్సిన బాధ్యత ప్రజా ప్రతినిధులు, గ్రామస్థులపై ఉందన్నారు. సమావేశంలో టీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు శ్యామ ముత్యంరెడ్డి, సర్పంచ్‌లు అల్లూరి సాయిరెడ్డి, ఉమాపతి, లక్ష్మీ, సంజీవ్, బర్మల్, సాయిలు, లలిత, సత్యనారాయణ, జమీలభేగం, ఎంపీటీసీలు రాములు, ముప్ప శ్రీనివాస్‌రెడ్డి, మల్లయ్య, మాజీ ఎంపీటీసీ శంకర్‌గౌడ్, రాజశేఖర్ రెడ్డి, సదా, టీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎస్సై సతీష్

'కుల, మతాలకతీతంగా పండుగలు జరుపుకోవాలి'

సిరికొండ: కుల, మతాల కతీతంగా ప్రజలు పండుగలు జరుపుకోవాలని సిరికొండ ఎస్సై ఉపేందర్‌రావు కోరారు. రామడుగు,కొండపూర్ గ్రామాల్లో జరిగిన శాంతి కమిటీ సమావేశాలు సర్పంచ్‌లు నక్కా రాజేశ్వర్, పొడేండ్ల రమేష్ అధ్యక్షతన జరిగాయి. ఎస్సై సభ్యులను ఉద్దేశించి మాట్లాడుతూ రానున్న వినాయక చవితి, బక్రీద్ పండుగలను మతాలకు అతీతంగా జరుపుకోవాలని కోరారు. వినాయక మండపాల వద్ద విద్యుత్ వాడుకోవడానికి ట్రాన్స్‌కో అధికారుల అనుమతిని తీసుకోవాలని అలాగే మైక్ పర్మిషన్ కోసం ఏసీపీ వద్ద అనుమతిని తీసుకోవాలని ఎస్సై గణేష్ మండపాల వారికి సూచించారు. ఈ సమావేశాల్లో మండల పరిషత్ కో ఆప్షన్ సభ్యులు అబ్బాస్, గ్రామ పెద్దలు, అన్ని మతాల పెద్దలు పాల్గొన్నారు.

'విద్యుత్ వినియోగం కోసం చార్జీలు చెల్లించాలి'

సిరికొండ: గ్రామాల్లో ఏర్పాటు చేసుకునే వినాయక మండళ్ల వారు విద్యుత్ వినియోగం కోసం చార్జీలు చెల్లించాలని సిరికొండ ఏఈ నరేందర్‌గౌడ్ విజ్ఞప్తి చేశారు.



క్షీరాభిషేకం చేస్తున్న జాగృతి యూత్ సభ్యులు

కేసీఆర్ చిత్రపటానికి డిచ్‌పల్లిలో క్షీరాభిషేకం

డిచ్‌పల్లి: సీఎం కేసీఆర్‌కు కేంద్ర ప్రభుత్వం కర్షకరత్న అవార్డును ప్రకటించడం అభినందనీయం అని నిత్యం పేదల కోసం ఆలోచించే కేసీఆర్ మరెన్నో ఉన్నత పదవులు అధిరోహించాలని తెలంగాణ జాగృతి రూరల్ కన్వీనర్ సాయిచరణ్ ఆధ్వర్యంలో ఆదివారం క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా సాయి చరణ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాభివృద్ధికోసం గడిచిన మూడేళ్లలో 60 ఏళ్లలో సాధించని ప్రగతి సాధించారన్నారు. ఈ కార్యక్రమంలో జాగృతి కన్వీనర్ దేశ్‌పతి శ్రీనివాస్, యూత్ అధ్యక్షుడు సంతోష్, సభ్యులు రామరాజు, పవన్, నరేశ్, రాజేశ్, సురేశ్, జీవన్ పాల్గొన్నారు.

వయ్యారి భామ నిర్మూలన వారోత్సవాలు

జక్రాన్‌పల్లి: మండలంలోని పడకల్ గ్రామంలో ప్రొఫెసర్ జయశంకర్ జగిత్యాల వ్యవసాయ కళాశాల విద్యార్థుల ఆధ్వర్యంలో ఆదివారం వయ్యారి భామ నిర్మూలన వార్సోవాలను నిర్వహిం చారు. ఈ వయ్యారిభామ చెట్లతో పంటలకు, ప్రజలకు వచ్చే నష్టాల గురించి రైతులకు వివరించారు. ప్రతీ గ్రామంలో వయ్యారి భామ మొక్కలు కనిపిస్తే తొలగించాలని ప్రజలకు విద్యార్థులు అవగాహన కలిగించారు. ఈ నెల 22వరకు వయ్యారిభామ నిర్మూలన వార్సోవాలను దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్నారని కళాశాల విద్యార్థులు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సునీత, ఎంపీటీసీ సుజాత, కో-ఆర్డినేటర్ నవీన్, వ్యవసాయ కళాశాల విద్యార్థులు, రైతులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

ధర్పల్లిలో గ్రామ దేవతలకు ప్రత్యేక పూజలు

ధర్పల్లి: మండలకేంద్రంలోని ధర్పల్లిలో ఆదివారం గ్రామాభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో గ్రామ దేవతలకు ప్రత్యేక పూజలు చేశారు. రక్తమహాంకాళి దేవతకు ఈ సందర్భంగా గ్రామస్థులు పోతరాజుల విన్యాసాలతో ఊరేగింపుగా వెళ్లి పూజలు నిర్వహించారు. చీడ పీడల నుంచి పంటలను కాపాడాలని గ్రామంలో అంటువ్యాధులు ప్రబలకుండా చూడాలని కోరుతూ పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పోతరాజుల విన్యాసాలు ఆకట్టుకున్నాయి. గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

జిల్లాలో తెలంగాణ జాగృతిని విస్తృతపరుస్తాం

◆ రెహాన్ అహ్మద్

డిచ్‌పల్లి: నిజామాబాద్ ఎంపీ, జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు కవిత ఆదేశాలమేరకు నిజామాబాద్ జిల్లాలోని అన్ని మండలాల్లో తెలంగాణ జాగృతిని మరింత పటిష్టవంతం చేస్తామని యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు రెహాన్ అహ్మద్ పేర్కొన్నారు. డిచ్‌పల్లి మండల జాగృతి యూత్ అధ్యక్షుడిగా సంతోష్, ఇందల్వాయి మండల జాగృతి యూత్ అధ్యక్షుడిగా మహిపాల్‌లకు నియామక పత్రాలు అందించిన ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఇప్పటికే తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో అభివృద్ధి కార్యక్రమాలను నిర్వహించడం జరిగిందని పేర్కొన్నారు. నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో ఇప్పటికే అవగాహన సదస్సులను నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కూడా జాబ్‌మేళా నిర్వహించి కల్పించామన్నారు. మండల స్థాయిలో యూవజన విభాగం అధ్యక్షుడు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకునేవిధంగా ప్రజల్లో అవగాహన కార్యక్రమాలను నిర్వహించారన్నారు. ఆయన వెంట జాగృతి ప్రతినిధులు సాయిచరణ్, సంతోష్, తదితరులు ఉన్నారు.

జక్రాన్‌పల్లి మండలంలో 39.4 మిల్లిమీటర్ల వర్షం

జక్రాన్‌పల్లి: మండలంలో శనివారం 39.4 మిల్లిమీటర్‌ల వర్షం కురిసి నట్లు తహసీల్దార్ గంగారం తెలిపారు. పంటలకు వర్షం కురవడం వల్ల మేలు జరిగిందని రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

ఆంధ్రజ్యోతి
13
బోధన్
నిజామాబాద్ । సోమవారం 21 ఆగస్టు 2017
బోధన్ । ఎడపల్లి । రెంజల్ । నవీపేట । కోటగిరి । వర్ని । రుద్రూరు

సాత్‌పుల్‌ను పరిశీలించిన మున్సిపల్ కమిషనర్

బోధన్ టౌన్: బోధన్ పట్టణంలోని సాత్‌పుల్‌ను ఆదివారం మున్సిపల్ కమిషనర్ స్వామినాయక్ పరిశీలించారు. హనుమాన్ టెకిడి, వెంకటేశ్వర కాలనీల్లో నీరు సక్రమంగా వెళ్లకపోవడంతో ఆయన సిబ్బందితో కలిసి పరిశీలన జరిపారు. నీరు సక్రమంగా పారేందుకు చర్యలు చేపడుతున్నామన్నారు. అనంతరం లోతట్టు ప్రాంతాలను ఆయన సిబ్బందితో కలిసి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

వర్షంతో రైతన్నల హర్షం

● డివిజన్‌లో భారీ వర్షపాతం నమోదు ● పొంగి పొర్లుతున్న వాగులు, వంకలు


కోటగిరి మండలం యాద్గార్‌పూర్‌లో పొంగి పొర్లుతున్న అలుగు


భారీ వర్షాలతో వర్ని శివారు చెరువులోకి చేరిన వరద నీరు

బోధన్/రూరల్/రెంజల్/వర్ని/నవీపేట/ఎడపల్లి/రుద్రూరు/కోటగిరి: అల్పపీడన ద్రోణి కారణంగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో రైతన్నల నుంచి హర్షం వ్యక్తమవుతోంది. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షం చెరువులకు జలకళ తెచ్చిపెట్టింది. శనివారం రోజంతా కురిసిన వర్షంతో వాగులు, వంకలు పొంగిపొర్లుతుండడంతోపాటు చెరువులకు వరదనీరు పోటెత్తింది. వర్షాకాలం ప్రారంభంలో భారీ వర్షాలు కురిసిన తర్వాత మళ్లీ భారీ వర్షాలు లేకపోవడంతో రైతులు దిగాలు చెందుతూ వచ్చారు. పంటలు ఎండుతున్న తరుణంలో అల్పపీడన ద్రోణి కారణంగా శనివారం రోజంతా కురిసిన వర్షం రైతు కుటుంబాల్లో ఆనందాన్ని నింపింది. బోధన్ డివిజన్ పరిధిలోని రెంజల్, ఎడపల్లి, బోధన్, నవీపేట, రుద్రూరు, కోటగిరి, వర్ని అన్ని మండలాల్లోనూ భారీ వర్షపాతం నమోదైంది. రెంజల్ మండలం సమీపంలోని మొండివాగుపైన లోలెవల్ వంతెన నిర్మాణం జరుగుతున్న తరుణంలో ప్రత్యామ్నాయంగా ఏర్పాటుచేసిన రోడ్డు పూర్తిగా కొట్టుకుపోయింది. కోటగిరి మండలంలోని ఎత్తొండవాగు పొంగిపొర్లడంతో కోటగిరి-ఎత్తొండ మధ్య రాకపోకలు నిలిచిపోయాయి. బోధన్ పట్టణ శివారులోని గుండ్లవాగు వరద నీటితో పోటెత్తింది. వర్ని మండలంలోని జాకోర, జలాల్‌పూర్ అటవీ ప్రాంతం నుంచి వరదనీరు ఉధృతంగా రావడంతో గుండ్లవాగులో వరద ఉధృతి పెరిగింది. బోధన్ పట్టణంలోని వెంకటేశ్వరకాలనీ, హనుమాన్ టెకిడిలోని లోతట్టు ప్రాంతాలు వర్షపు నీటితో జలమయమయ్యాయి. రెంజల్ మండలం కందకుర్తి వద్ద గోదావరి వరద నీటితో పోటెత్తింది. ఎగువ ప్రాంతాల నుంచి వస్తున్న నీటితో గోదావరి జలకళను సంతరించుకుంది. గోదావరిలో మరో నాలుగైదు అడుగులు నీరు వస్తే వంతెనకు తాకే వరకు నీరు చేరుకుంటుంది. కందకుర్తిలోని పాత శివాలయం మునిగే వరకు నీరు వచ్చింది. బోధన్ మండలం సాలూర, కోటగిరి మండలం పొతంగల్ వద్ద మంజీరలో వరదనీరు పోటెత్తింది. బోధన్ పట్టణానికి తాగునీరందించే బెల్లాల్ చెరువు వర్షపు నీటితో పూర్తిస్థాయిలో నిండిపోవడంతో నీరు ఎగసి మండలంలోని అమ్దాపూర్ శివారులో పంట పొలాలు మునిగిపోయాయి. ఇదే పరిస్థితులు మరో రెండు, మూడురోజులపాటు కొనసాగితే నీట మునిగిన వరిపంట దెబ్బతినే ప్రమాదముందని రైతులు వాపోతున్నారు. డివిజన్ పరిధిలో వర్షపాతం వివరాలిలా ఉన్నాయి.. రెంజల్ మండలంలో అత్యధికంగా 19 సెంటిమీటర్ల వర్షపాతం నమోదైంది. నవీపేట మండలంలో 18.5 సెంటిమీటర్లు, వర్ని, రుద్రూరు, ఎడపల్లి మండలాల్లో 16 సెంటిమీటర్లు, కోటగిరి మండలంలో 17 సెంటిమీటర్లు, బోధన్ మండలంలో 14 సెంటిమీటర్ల వర్షపాతం నమోదైంది. ఎడతెరిపి లేకుండా రోజంతా కురిసిన వర్షంతో రోడ్లన్నీ నిర్మానుష్యమయ్యాయి. జనజీవనం స్తంభించిపోయింది. ముసురు పట్టి రోజంతా వర్షం కురుస్తుండటంతో డివిజన్‌లోని వివిధ గ్రామాల్లో పాత ఇళ్లు నేలమట్టమయ్యాయి. కోటగిరి మండలంలో 33 ఇళ్లు, రెంజల్, వర్ని, ఎడపల్లి, రుద్రూరు, నవీపేట మండలాల్లో పదేసి చొప్పున ఇళ్లు వర్షాలకు దెబ్బతిన్నాయి.

ఇంటర్వ్యూ

విద్యుత్ బకాయిలు సకాలంలో చెల్లించాలి


జాకీర్ అలీ, ట్రాన్స్‌కో ఏఈ, కోటగిరి

ఆంధ్రజ్యోతి: వ్యవసాయ రంగానికి విద్యుత్ సరఫరాలో వేళలు పాటిస్తున్నారా?

ఏఈ: మండలంలోని ఆరు సబ్‌స్టేషన్ల పరిధిలో వ్యవసాయ రంగానికి తొమ్మిది గంటలు, మూడు గంటల చొప్పున మొత్తం పన్నెండు గంటల విద్యుత్‌ను సరఫరా చేస్తున్నాం.

ఆంధ్రజ్యోతి: ప్రస్తుతం వర్షాకాల సీజన్‌లో వైర్లు తెగిపడే ప్రమాదాలు ఉన్నాయి? వాటి నివారణకు ఎలాంటి చర్యలు చేపడుతున్నారు?

ఏఈ: గాలులకు వైర్లు తెగిపడకుండా వదులుగా ఉన్న వాటిని ఈ మధ్యనే సరిచేశాం. వైర్లకు అడ్డంగా ఉన్న చెట్ల కొమ్మలను నరికివేయించడం జరిగింది.

ఆంధ్రజ్యోతి: మండలంలో విద్యుత్ బకాయిల వసూలుకు ఎలాంటి చర్యలు చేపడుతున్నారు?

ఏఈ: మండలంలో విద్యుత్ బకాయిలను ఇంటింటికీ తిరిగి వసూలు చేస్తున్నాం. ప్రతీ గ్రామంలో తేదీల వారీగా వసూళ్లు నిర్వహిస్తున్నాం. ప్రతీఒక్కరు విద్యుత్ బకాయిలు చెల్లించి సహకరించాలి.

\- కోటగిరి

జాగృతి నియోజకవర్గ నూతన కమిటీ ఎన్నిక

బోధన్ టౌన్: బోధన్ నియోజకవర్గ తెలంగాణ జాగృతి యువజన విభాగం నూతన కమిటీని ఆదివారం ఎన్నుకున్నారు. తెలంగాణ జాగృతి యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు రెహన్‌అహ్మద్ ఆధ్వర్యంలో నూతన కమిటీని ప్రకటించారు. బోధన్ పట్టణ కన్వీనర్‌గా అఫ్రోజ్, నవీపేట మండల కన్వీనర్‌గా శ్రీకాంత్‌నాయక్, రెంజల్ మండల కన్వీనర్‌గా జాదవ్‌రాజ్‌ను నియమిస్తూ పత్రాలను అందజేశారు. జాగృతి నియోజకవర్గ కన్వీనర్ కొట్టూరు నర్సింలు, నాయకులు హరీష్, తరుణ్, హరిశంకర్, ఆనంద్, భార్గవ్, నితిన్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం

కోటగిరి: స్థానిక మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో ఆదివారం ముఖ్యమంత్రి కేసీఆర్ చిత్రపటానికి టీఆర్ఎస్ నాయకులు క్షీరాభిషేకం నిర్వహించారు. వ్యవసాయ రంగంలో కేసీఆర్‌కు నాయకత్వ పురస్కారం లభించడం పట్ల ఆ పార్టీ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి కేసీఆర్ రైతుల సంక్షేమానికి అహర్నిశలు కృషి చేస్తున్నారని నాయకులు కొనియాడారు. రైతులకు రుణమాఫీ, పన్నెండు గంటల విద్యుత్, సాగునీటి వసతులు కల్పించడంలో సీఎం ఎంతగానో కృషి చేస్తున్నారని కొనియాడారు. వచ్చే ఏడాది నుంచి రైతులకు ఎకరానికి నాలుగు వేల రూపాయలు అందించేందుకు ముఖ్యమంత్రి కృషి చేస్తున్నారని కొనియాడారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ శంకర్‌పటేల్, జడ్పీటీసీ శంకర్, ఎంపీపీ సులోచన, వైస్ ఎంపీపీ శ్రీనివాస్‌రావు, సర్పంచ్ స్వరూప, మండల టీఆర్ఎస్ అధ్యక్షుడు ఎజాజ్‌ఖాన్, గంగాధర్‌రావు దేశ్‌ముఖ్, శంకర్‌గౌడ్, గురునాథ్, డాక్టర్ సాయిలు తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల్లో పోలాల అమావాస్య

కోటగిరి: మండలంలో ఆదివారం పోలాల అమావాస్యను ఘనంగా నిర్వహించారు. ఉదయాన్నే ఇళ్లను శుభ్రంగా కడిగి అందంగా అలంకరించారు. గ్రామాల్లోని ఆలయాల్లో ఎద్దులతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కోటగిరితోపాటు ఆయా గ్రామాల్లో పండుగను ఘనంగా జరుపుకున్నారు.

'ఉద్యమకారుల పోరాటాలు చిరస్మరణీయం'

బోధన్ టౌన్: ఉద్యమకారుల పోరాటాలు చరిత్రలో చిరస్మరణీయంగా నిలిచిపోతాయని తెలంగాణ ఉద్యమ సమితి రాష్ట్ర అధ్యక్షుడు ఆకుల శ్రీనివాస్‌రెడ్డి, జిల్లా అధ్యక్షుడు కరిపిరాజు అన్నారు. జిల్లా కేంద్రంలోని రాజీవ్‌గాంధీ ఆడిటోరియంలో ఆదివారం ఉద్యమకారుల సన్మాన సభను ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా బోధన్‌కు చెందిన టీజేవీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి పంపరి నవీన్‌కుమార్, బీజేపీ ధార్మిక విభాగం జిల్లా నాయకుడు చామకూర రమేష్‌రెడ్డి, బీజేపీ నాయకులు మల్లారం దత్తు, ఖాజా, బాలాజీని పూలమాలలు, శాలువలతో ఘనంగా సన్మానించారు. ఉద్యమకారుల పోరాటాల కారణంగానే తెలంగాణ వచ్చిందని, అయితే ఉద్యమకారులను ప్రభుత్వం పట్టించుకోకపోవడం బాధాకరమన్నారు. ఎంతోమంది ఉద్యమకారులు ఉపాధి లేక దయనీయ స్థితిలో ఉన్నారన్నారు.

లెన్స్‌స్టోరీ

ప్రధాన రహదారిపై ఏర్పడిన గుంతను పూడ్చరూ..


ప్రధాన రహదారిపై ఏర్పడిన గుంత

బోధన్ పట్టణంలోని కొత్త బస్టాండ్ ప్రాంతంలో రహదారిపై గుంతలు ఏర్పడటంతో వాహనదారులు, ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. నిత్యం రద్దీగా ఉండే ఈ ప్రాంతంలో రహదారిపై గుంతలు ఏర్పడటంతో వాహనాల రాకపోకలకు ఇబ్బందికరంగా మారుతోంది. సంబంధిత అధికారులు స్పందించి, వెంటనే రోడ్డుపై గుంతను పూడ్చాలని వాహనదారులు, ప్రయాణికులు కోరుతున్నారు.

\- బోధన్ టౌన్

ఘనంగా రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు


వర్నిలో రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేస్తున్న కాంగ్రెస్ నాయకులు

బోధన్ రూరల్/వర్ని/రుద్రూరు/ఎడపల్లి: దివంగత ప్రధాని రాజీవ్‌గాంధీ జయంతి వేడుకలు ఆయా మండలాల్లోని వివిధ గ్రామాల్లో ఆదివారం ఘనంగా నిర్వహించారు. బోధన్ పట్టణంలోని శక్కర్‌నగర్ ఎస్సీ బాలుర వసతిగృహంలో యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో భాగంగా రాజీవ్‌గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి, ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఎంపీపీ గంగాశంకర్, శ్రీధర్‌రెడ్డి, నరేందర్‌రెడ్డి, పాషామొహియొద్దీన్ తదితరులు పాల్గొన్నారు. వర్నిలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పాండు ఆధ్వర్యంలో రాజీవ్‌గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మైనారిటీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి మహ్మద్‌భారీ, మండల మైనారిటీ నాయకులు ముజీబ్, నాయకులు ప్రశాంత్, బోర్‌వెల్ ప్రసాద్, తొంట శంకర్, మొబైల్ శ్రీను, పుల్లారావు, సలీం తదితరులు పాల్గొన్నారు. రుద్రూరులో కాంగ్రెస్ పార్టీ నాయకులు స్థానిక కస్తూర్బాగాంధీ పాఠశాలలో విద్యార్థినులకు పండ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ, రాజీవ్‌గాంధీ అడుగుజాడల్లో ప్రతీ ఒక్కరు నడవాలని సూచించారు. స్థానిక సర్పంచ్ ఇందూరి చంద్రశేఖర్, బాన్సువాడ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు కొండల్‌వాడి శంకర్, నాయకులు తోట అరుణ్, అమ్ము, ప్రవీణ్, నవీన్, గంగాధర్ పాల్గొన్నారు. ఎడపల్లి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా రాజీవ్ జయంతి వేడుకలు నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. స్థానిక ఎస్సీ వసతి గృహంలో విద్యార్థులకు పండ్లు పంపిణీ చేశారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నర్సింగ్, ఎంపీటీసీలు ఆకుల సురేష్, సమీనాహసీన్, నాయకులు మచ్చురి గంగాధర్, శ్యామ్, పాషాఖాన్, శివయ్య, మాసపురం సాయిలు, సంతోష్‌గౌడ్, సంతోష్‌రెడ్డి, స్వామి, బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

ఎద్దులు, లేగదూడల అపహరణ

ఎడపల్లి: మండలంలోని ఠాణాకలాన్‌లో పోతయ్య అనే వ్యక్తికి చెందిన రెండు ఎద్దులు, రెండు లేగదూడలను శనివారం అర్ధరాత్రి గుర్తు తెలియని దుండగులు అపహరించారు. బాధితుడు ఆదివారం ఎడపల్లి పోలీసులకు ఫిర్యాదు చేయడంతో ఎడపల్లి ఎస్‌ఐ ఆసిఫ్ గ్రామంలోని పశువుల పాకను సందర్శించి వివరాలు సేకరించారు. దుండగులు మినీవ్యాన్‌లో వాటిని తరలించినట్లు ఆనవాళ్లుండటంతో సీసీ ఫుటేజీను పరిశీలిస్తున్నామని ఎస్‌ఐ తెలిపారు.

విద్యుదాఘాతంతో గేదె మృతి

నవీపేట: మండలంలోని కోస్లీ పంచాయతీ పరిధి మిట్టాపూర్‌లో ఆదివారం విద్యుదాఘాతంతో గేదె మృతిచెందినట్లు స్థానికులు తెలిపారు. బసప్ప అనే రైతుకు చెందిన గేదెలను ఉదయం మేతకు తీసుకువెళ్తుండగా, గ్రామశివారులో రోడ్డుపక్కనున్న సింగిల్‌ఫేజ్ ట్రాన్స్‌ఫార్మర్ స్తంభానికి తగిలి గేదె అక్కడికక్కడే మృతిచెందింది. మరో మూడు గేదెలకు స్వల్పంగా విద్యుదాఘాతం జరిగి ప్రమాదం నుంచి బయటపడ్డాయని స్థానికులు వివరించారు.

27న ఆర్యవైశ్య వధూవరుల పరిచయ వేదిక

ఇందూరు: సుమంగళీ ఆర్యవైశ్య సేవా సమితి ఆధ్వర్యంలో ఈ నెల 27న ఆర్యవైశ్య వధూవరుల పరిచయవేదిక కార్యక్రమం నిర్వహించనున్నామని సంస్థ వ్యవస్థాపకుడు పార్శి ఆత్మరాం గుప్త ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా కేంద్రంలోని రాజీవ్‌గాంధీ ఆడిటోరియంలో జరిగే 8వ వధూవరుల పరిచయ వేదిక కార్యక్రమానికి పెళ్ళీడుకు వచ్చిన యువతీ, యువకులు విచ్చేసి తమకు నచ్చిన జీవిత భాగస్వామిని ఎంపిక చేసుకునే అవకాశం కలుగుతుందన్నారు. ఆర్యవైశ్య యువతీ, యువకులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. వివరాలకు ఆత్మ ఇనిస్టిట్యూట్ కోటగల్లి సెల్ నెంబర్ 92469 13222ను సంప్రదించాలని కోరారు.



లేజర్ పద్ధతి ద్వారా సర్జరీ చేస్తున్న వైద్యులు

ఆర్ఐఆర్ఎస్ లేజర్ పద్ధతి ద్వారా సర్జరీ

పెద్దబజార్: నగరంలోని హోప్ ఆసుపత్రిలో ఆదివారం లేజర్ (ఆర్ఐఆర్ ఎస్) పద్ధతి ద్వారా ఆపరేషన్ లేకుండా సర్జరీ చేయడం జరిగిందని ప్రముఖ లేజర్ సర్జన్ డాక్టర్ వెంకట్ కృష్ణ తెలిపారు. ఒంగోలు జిల్లాలో చీరాలకి చెందిన ప్రియదర్శిని(23) పుట్టుకతోనే ఎడమ కిడ్నీ ఒకటే ఉంది. ఆ ఒక్క కిడ్నీలో 23 ఎంఎం రాయి ఆర్ఐఆర్ఎస్ పద్దతిలో హోప్ హాస్పిటల్‌లో సర్జరీ లేకుండా తీసివేయడం జరిగిందన్నారు. ఈ పాపకి కుడి భాగంలో పుట్టుకతోనే కిడ్నీలేక పోవడం విశేషం. ఈ లేజర్ పద్ధతిలో ఉత్తర తెలంగాణ జిల్లాలోనే మొదటిసారి చేశామన్నారు. ఈ లేజర్ ఆపరేషన్ చేయడానికి సు మారు 1.30 గంటల నుంచి 2 గంటల సమయం పట్టిందన్నారు. గతంలో ఇలాంటి ఆపరేషన్ల కోసం హైదరాబాద్ వెళ్లేవారని ప్రస్తుతం అత్యాధునిక పద్ధతిలో నగరంలో శస్త్రచికిత్సలను చేయడం జరిగిందన్నారు. ఈ ఆపరేషన్‌లో అనెస్తీషియా వైద్యులు శ్రీధర్, నాయక్ హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

చిరంజీవి యువత ఆధ్వర్యంలో రక్తదానం

పెద్దబజార్: మెగాస్టార్ చిరంజీవి సినీ రంగ ప్రవేశం చేసి 40 సంవత్సరాలు అవుతున్న సందర్భంగా సోమవారం జన్మదినాన్ని పురస్కరించుకని ఆదివారం జిల్లా కేంద్ర ప్రభుత్వ ఆసుపత్రిలో మెగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో చిరంజీవి యువత అధ్యక్షుడు కంటి విజయ్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా థియేటర్ అసోసియేషన్ అధ్యక్షుడు నాగేశ్వర్‌రావు రక్తదాన శిబిరాన్ని ప్రారంభించా రు. ఈశిభిరంలో 30 మంది మెగస్టార్ అభిమానులు రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు అల్లాడి రాజుకుమార్, సురేశ్, సంతోష్ గోపి, రాష్ట్రపాల్, డీజే రవి, నాగరాజు, సతీష్, మెగాస్టార్ మెగా అభిమానులు పాల్గొన్నారు.



రక్తదానం చేస్తున్న దృశ్యం

భగవద్గీతలో ప్రతిభ చాటుతున్న చిన్నారులు

నిజామాబాద్ కల్చరల్: భారతీయ సంస్కృతి సంప్రదాయాలను చిన్నప్పటి నుంచే నేర్చుకుంటూ భగవద్గీత పోటీల్లో తమకంటూ ప్రత్యేకత చాటుకుంటూ ప్రతిభ చూపుతున్నారు. పలు పోటీల్లో పాల్గొంటూ ఎన్నో బహుమతులు అందుకుంటున్నారు.

400కు పైగా శ్లోకాలను కంఠస్థం చేసి మన్ననలు పొందుతున్న రేవంత్



నగరంలోని వీక్లీమార్కెట్‌లో నివసిస్తున్న రేవంత్ రాజ్ గోపాల్, మానసల కుమారుడు. ఏడేళ్లుగా భగవద్గీత శ్లోకాలను కంఠస్థం చేస్తూ పోటీల్లో పాల్గొంటున్నాడు. భగవద్గీత శ్లోకాలతో పాటు రామకృష్ణ పరమహంస, స్వామి వివేకానంద, శారద మాత రచించిన భజనలు చదువుతూ అందరి మన్ననలు పొందుతున్నాడు. ప్రస్తుతం భగవద్గీతలోని 400కు పైగా శ్లోకాలను కంఠస్థం చేశాడు. భగవద్గీత కంఠస్థ పోటీల్లో పాల్గొని అనేక బహుమతులను గెలుచుకున్నాడు.

ప్రశంసలందుకుంటున్న శ్రీనిధి



భగవద్గీతను కంఠస్థం చేస్తూ భగవద్గీత పోటీల్లో పాల్గొంటూ తనదైన ముద్రను వేసుకుంటుందీ చిన్నారి కె.శ్రీనిధి. నగరంలోని రామకృష్ణ విద్యానికేతన్‌లో చదువుతున్న ఈ చిన్నారి రాజేందర్, సుష్మితలకు కుమార్తె. ఆరేళ్లుగా ఉపాధ్యాయురాలు మాధురి శిక్షణలో భగవద్గీతను కంఠస్థం చేస్తుంది. జిల్లా, నగర స్థాయిలో జరిగే భగవద్గీత పోటీల్లో పాల్గొని అందరి ప్రశంసలను అందుకుంటుంది. ప్రతీయేటా తిరుమల తిరుపతి దేవస్థానం, హిందూ ధర్మ ప్రచార పరిషత్ ని ర్వహించే భగవద్గీత కంఠస్థ పోటీల్లో పాల్గొని అనేక బహు మతులను గెలుపొందింది. ఈ సంవత్సరం భగవద్గీత శ్లోకాలతో పాటు శ్లోకాల తాత్పర్యాన్ని సైతం అనర్గలంగా చెప్పగలిగే స్థాయిని పెంపొందించుకుంది.

స్ఫూర్తి

మా తల్లిదండ్రులే స్ఫూర్తి - అశితయాదవ్



నాన్నమ్మ, తాతయ్యల వల్ల భగవద్గీత శ్లోకాలను చదవడం ప్రారంభించాను. మా తల్లిదండ్రులు దేవేందర్, లతలు చిన్నప్పటి నుంచి భజనలు, భక్తిపాటలు నేర్పించారు. అదే స్ఫూర్తితో పాఠశాలలో ఉపాధ్యాయులు నేర్పించిన భగవద్గీత శ్లోకాలు కంఠస్థం అయ్యాయి. దీంతో మాకు భగవద్గీతలోని అన్ని అధ్యాయాలు కంఠస్థమయ్యాయి. తిరుమల తిరుపతి దేవస్థానం వారు నిర్వహించిన భగవద్గీత పోటీలో పాల్గొని బహుమతులను అందుకున్నాం. భగవద్గీత శ్లోకాలను చదివేటప్పుడు మొదట్లో ఇబ్బంది పడ్డా ఉపాధ్యాయులు అందించిన సహకారంతో మాకు కంఠస్థమయ్యాయి.

ఎక్కడ పోటీలు జరిగినా పాల్గొంటున్నా: జాగృత్



మా అమ్మ పేరు రేవతి, నాన్న పేరు మధు. ప్రతీ రోజు మా అమ్మ పూజలు నిర్వహించే సమయంలో చిన్నచిన్న శ్లోకాలను చదివించేది. స్కూల్‌లో చేరినప్పటి నుంచి ఇక్కడి ఉపాధ్యాయులు నాకు భగవద్గీత శ్లోకాలను కంఠస్థం చేయించేవారు. నాకు కొద్దికొద్దిగా శ్లోకాలను నేర్చుకున్నాను. ఇప్పుడు పూర్తిగా భగవద్గీతలోని అన్ని అధ్యాయా లను కంఠస్థం చేశాను. కృష్ణాష్టమి రోజు, గీతా జయంతి రోజు నిర్వహించే భగవద్గీత కంఠస్థ పోటీలో పాల్గొనడం జరుగుతుంది. ప్రస్తుతం ఎక్కడ పోటీలు జరిగినప్పటికీ తాను పాల్గొని బహుమతి సాధించుకురావడం జరుగుతుంది.

అలరించిన అభ్యాస మహోత్సవ్

◆ భిన్నత్వంలో ఏకత్వాన్ని చాటిన చిన్నారులు

నిజామాబాద్ అర్బన్: దేశ సంస్కృతి సంప్రదాయాలను పెంపొందించే విధంగా నగరంలోని అభ్యాస స్కూల్ విద్యార్థులు నిర్వహించిన మహోత్సవ్ కార్యక్రమం అలరించింది. వినాయక నగర్‌లోని పాఠశాల ప్రాంగణంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. వివిధ మతాలు, సంస్కృతి సంప్రదాయాలకు నిలయమైన దేశంలోని విద్యార్థులంతా స్నేహభావంతో మెలగాలన్నాదే ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశమని కరస్పాండెంట్ చెన్నా శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులు దేశ సంస్కృతి సంప్రదాయాలను తెలిపేలా ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. వివిధ మతాల పండు గలపై విద్యార్థులు వివిధ నృత్యాలను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ పి.శ్రీనివాస్, అడ్మినిస్ట్రేటర్ సీహెచ్ అన్నపూర్ణ, అధ్యాపకులు సుధారాణి, మాధవి, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.



సాంస్కృతిక ప్రదర్శన నిర్వహిస్తున్న విద్యార్థులు

అంబేద్కర్ ఓపెన్‌లో సెమిస్టర్ విధానానికి శ్రీకారం

నిజామాబాద్ అర్బన్: విజ్ఞానంతో ఉపాధి అవకాశాల్ని అందిపుచ్చుకునేలా తమ విద్యార్థులకు ఉపయుక్తంగా ఉండేలా అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాయం ఈ విద్యా సంవత్సరం (2017-18) నుంచి సెమిస్టర్ విధానాన్ని అమలు చేస్తుందని గిరిరాజ్ ప్రభుత్వ కళాశాలలోని ఆ యూనివర్సిటీ ఆధ్యయన కేంద్రం అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ డి. సమ్మయ్య తెలిపారు. నూతన విధానం విద్యార్థులకు ఎంతో ఉపయుక్తంగా ఉంటుందని పేర్కొన్నారు. ఆదివారం అధ్యయన కేంద్రానికి చెందిన అకాడమిక్ కౌన్సిలర్‌లకు చాయిస్ బేస్డ్ క్రెడిట్ సిస్టమ్ గురించి వివరించేందుకు ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. ప్రభుత్వం, యూని వర్సిటీ గ్రాంట్స్ కమిషన్ జారీచేసిన ఉత్తర్వు మేరకు అంబేద్కర్ సార్వత్రిక విశ్వ విద్యాలయం సిబిసిఎస్ విధానానికి శ్రీకారం చుట్టిందని తెలిపారు. ఈ విద్యా సంవత్సరం నుంచి డిగ్రీ కోర్సుల్లో చేరే విద్యార్థులు చాయిస్ బేస్డ్ క్రెడిట్ సిస్టమ్ కిందనే సబ్జెక్టులను ఎంపిక చేసుకోవాలని తెలిపారు. గతానికి భిన్నంగా డిగ్రీ మొదటి సంవత్సరంలనే బీఏ, బీకాం, బీఎస్సీ సబ్జెక్టుల్ని ఎంచుకోవాలని ఆయన అన్నారు. విద్యార్థుల ప్రయోజనాలను కాపాడడం, గరిష్టంగా లబ్ది చేకూర్చేందుకు చాయిస్ బేస్డ్ క్రెడిట్ సిస్టమ్ సెమిస్టర్ విధానాన్ని ప్రవేశపెట్టినట్లు కో-ఆర్డినేటర్ చెప్పారు. ఈ విధానంలో సబ్జెక్టుల ఎంపికలో విద్యార్థికి స్వేచ్ఛ ఉంటుందని చెప్పారు. సెమిస్టర్ విధానం వల్ల విద్యార్థికి సిలబస్ భారం తగ్గు తుందన్నారు. ఏడాదికి బదులు ఆరు నెలలకు ఒకసారి పరీక్షలకు హాజరయ్యే అవకాశం ఉన్నందున ఎప్పటికప్పుడు సిల బస్ పూర్తిచేసుకునే వీలుటుందన్నారు. లోతుగా అధ్యయనం చేసే అవకాశం ఉందని వివరించారు. విద్యా విషయాలతో పాటు నైపుణ్యాల అభివృద్ధికి అవకాశం ఉంటుందన్నారు. అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయంలో చదువుకున్న విద్యార్థులు వరికంటే తక్కువ కాదని, ఎవరికి తీసిపోరని నిరూపిం చేలా విద్యార్థులకు బోధన సాగించాలని కౌన్సిలర్ లను కోరారు.

డిగ్రీ, పీజీ అడ్మిషన్‌ల గడువు ఈనెల 24

డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయంలో అన్ని డిగ్రీ, పీజీ కోర్సుల్లో అడ్మిషన్ల గడువు ఈ నెల 24వ తేదీ వరకు ఉందని చెప్పారు. డిగ్రీ (బీఎ,బీకాం, బీఎస్సీ) ఎంఏ, ఎంకాం, ఎంబీఏ, పలు డిప్లోమా సర్టిఫికెట్ కోర్సులకు అడ్మీషన్లు జరుగుతున్న విషయాన్ని ఆయన గుర్తుచేశారు. యూనివర్సిటీలో ఉన్న కోర్సుల గురించి అన్ని వర్గాల్లో అవగాహన కల్పించడంతోపాటు ఎక్కువ మంది విద్యార్థులు అడ్మీషన్ తీసుకునేలా చూడాల్సిన నైతిక బాధ్యత కౌన్సిలర్‌లపై కూడా ఉందని చెప్పారు. డిగ్రీ, పీజీ కోర్సుల్లో 24వ తేదీలోగా ఎలాంటి అపరాధ రుసుం లేకుండా ఫీజు చెల్లించి అడ్మిషన్ తీసుకోవచ్చని తెలిపారు.

విజయ్ హైస్కూల్‌లో మదర్స్ మీట్

నిజామాబాద్ అర్బన్: నగర శివారులోని విజయ్ హైస్కూల్‌లో ఆదివారం నిర్వహించిన పాఠశాల స్థాయి వైజ్ఞానిక ప్రదర్శన, మదర్స్‌మీట్ ఆకట్టుకున్నాయి. వైజ్ఞానిక ప్రదర్శనలో ఆహారం, వ్యవసాయం, ఆరోగ్యం-పౌష్టికాహా రం, శకి, రవాణా సౌకర్యం, డిజాస్టర్ మేనేజ్‌మెంట్, గణితశాస్త్రం ప్రాజెక్టు తదితర సంబంధిత 250 ప్రాజెక్టులను ప్రదర్శించారు. మధ్యాహ్నం నిర్వహించిన మదర్స్ మీట్‌లో విద్యార్థుల తల్లులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్‌పర్సన్ అమృతలత, కరస్పాండెంట్ ప్రభాదేవి, ప్రిన్సిపాల్ వసంత, తదితరులు పాల్గొన్నారు.



మదర్స్ మీట్‌లో పాల్గొన్న మహిళలు